ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT


గురువారము, నవంబరు 15, 2007

వ శా. ప. III స. వాల్యూం -- IV నంబరు -- 6

శక సంవత్సరము - 1929, కార్తీకం - 24

THURSDAY, THE 15th NOVEMBER, 2007

L.C. III S. VOL-- IV No. - 6

24 - Karthik, 1929 - S.E.


#


శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటి ఛైర్మన్ | : | శ్రీ మహమ్మద్ జానీ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి వరద రామారావు |
| | | శ్రీ బి.కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా.(శ్రీమతి)మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి. రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె.బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగోరామ్ |
| | | శ్రీమతి పి.సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి.వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి.సుశీల |

------

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
## అధికార నివేదిక

**(శాసన పరిషత్తు )**

**(మూడవ సమావేశము : ఆరవ రోజు )**

**గురువారము, నవంబరు 15, 2007**

**సభ ఉ. గం. 10.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )**

&&&&&&&&&&

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల గురించి
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. లఘుచర్చ
   స్థానిక సంస్థల పనితీరు గురించి చర్చ మరియు మంత్రిగారి జవాబు
5. ప్రకటనలు
   ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పాస్ కాబడిన బిల్లుల గురించి
   కౌన్సిల్‌లో 16-11-2007 నాడు చర్చకు చేపట్టబడు బిల్లులను గురించి
6. లఘుచర్చ(కొనసాగింపు)
   స్థానిక సంస్థల పనితీరు గురించి చర్చ మరియు మంత్రిగారి జవాబు

------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR.CHAIRMAN: I have received an adjournment motion given notice of by Sri Dadi Veerabhadra Rao Garu regarding alleged poor conditions in social welfare hostels. It is disallowed.

శ్రీ దాడి వీరభద్ర రావు(విశాఖపట్నం) : షార్టు డిస్కషన్ గా దీనిని ఇచ్చేలా చూడండి సార్.

MR.CHAIRMAN: You can take time. I will allow that.

There is another adjournment motion given notice of by Sri Cherupally Seetha Ramulu regarding inadequate number of doctors in Government hospitals. It is also disallowed.

శ్రీ సిహెచ్. సీతారాములు : ఇది చాలా ముఖ్యమైన సమస్య సార్.

MR.CHAIRMAN: There is another adjournment motion given notice of by Sri Dachuri Rami Reddy regarding non-completion of Vijayawada-Hyderabad N.H.9 four lane express road.

శ్రీ దాచూరి రామిరెడిరి(ప్రకాశం, నెల్లూరు, *త్తూరు): అడ్జర్నుమెంటు మోషన్ కొరకు ఇంది చాలా తీవ్ర మైన సమస్య. సమయం కేటాయిస్తే నాకు అభ్యంతరం లేదు. విజయవాడ, హైదరాబాదు మధ్య వేలాది వాహనాలు రోజూ నడుస్తున్నాయి. పిఎసి కమిటీలో చర్చకు వుంది. శాంక్షను అయినది 14 నెలలకు గాని గ్రౌండు కాదట. దానితో సంతృప్తి పడటానికి లేదు. అసలు విషయం, పరిమితికి మిం లోడ్సుతో* లారీలు పెడుతూ వుంటే వాటికి పెనాల్టీలు విధిస్తున్నారు తప్ప, బరువులు దించడం లేదు. రోడ్లు గాళ్లు పడితే రిపేరు చేయడం లేదు.

MR.CHAIRMAN: Everybody has seen that. Now Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## త్వరగా నశించే వస్తువుల కొరకు శీతల గిడ్డంగులు

ప్రశ్న నెం.51(443)

శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి (చిత్తూరు)– గౌరవనీయులైన మార్కెటింగ్, గిడ్డంగులు శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. త్వరగా పాడయ్యే కాయగూరలు, టమాటాలు, ఉల్లిపాయల వంటి వాటిని పండించే ప్రాంతాలలో కోల్డుస్టోరేజిలను నెలకొల్పే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ. అయితే, వాటి కోసం గుర్తించిన ప్రాంతాలు ఏమిటి;

ఇ. ఎప్పటిలోగా అట్టి యూనిట్లను నెలకొల్పడం జరుగుతుంది?

**మార్కెటింగు, గిడ్డంగుల శాఖ మంత్రి (శ్రీ ఎం. మారెప్ప ):**

అ. లేదండి.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ రెడ్డి వారి రెడ్డప్ప రెడ్డి : సార్, మదనపల్లి, పుంగనూరు ఏరియాలలో టొమాటో పంటని భారీ ఎత్తున పండిస్తారు. అక్కడ కోల్డు స్టోరేజి ఫెసిలిటీస్, ప్రాసెసింగ్ యూనిట్స్ ఒక్క టొమాటోకి తప్ప, టెక్నాలజీ వచ్చినప్పటికీ ఎవరూ ఇంప్లిమెంట్ చేయడం లేదు. ఒకే ఒక్కటి ప్రైవేట్ సెక్టారులో కోల్డు స్టోరేజి వచ్చింది. టొమాటోలను 3 ఫారమ్సులో స్టోరు చేయవచ్చు. స్లైసెస్, జ్యూస్ మరియు పేస్టు . మంత్రి గారు ఈ టెక్నాలజీని ఆ ప్రాంతానికి తెస్తారా? ఎందుకంటే కేజి టొమాటో 20 పైసల నుంచి 25 రూపాయల వరకూ ఉంటుంది. ప్రస్తుతం ఉన్న యూనిట్ టైఅప్ చేసుకున్నారు గానీ, రేటు రూ.2కి చేసుకున్నారు. దాని వల్ల రైతుకి నష్టం వస్తోంది. ఈ టెక్నాలజీ ద్వారా ఆ ప్రాం తంలో కోల్డు స్టోరేజి పెడితే చాలా మంది రైతులకు ఉపయోగపడుతుంది. నా అభ్యర్థనను మీ ద్వారా మంత్రి గారి ముందు ఉంచుతున్నాను.

శ్రీ ఎం. మారెప్ప : అధ్యక్షా, మదనపల్లి, పుంగనూరు కోల్డుస్టోరేజ్ ఫెసిలిటీస్ పండ్లు, మరియు కూరగాయల నిల్వ గురించి సబ్సిడీ పథకం, హార్టీ కల్చర్ డిపార్టుమెంటు ద్వారా స్టేట్ హార్టీకల్చర్ మిషన్ ద్వారా అమలు చేస్తున్నాము.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, నల్గొండ జిల్లాలో సుమారు 3 లక్షల ఎకరాలలో బత్తాయి, నిమ్మ పంటలు పండుతున్నాయి. ఇక్కడ కూడా కోల్డు స్టోరేజి ఏర్పాటు చేస్తే న్యాయం జరుగుతుందని రైతాంగం కోరుతున్నారు. అధ్యక్షా, నల్గొండ జిల్లాలో ఇటువంటి అవకాశం కల్పిస్తారా?

శ్రీ ఎం. మారెప్ప : అధ్యక్షా, మార్కెట్ డిపార్టుమెంటు ద్వారా ఎలాంటి కోల్డు స్టోరేజెస్ నిర్మించడం లేదు. కాని ఇట్టి కోల్డు స్టోరేజెస్ హార్టీకల్చర్ డిపార్టుమెంటులో సెంట్రల్ గవర్నమెంటు ద్వారా స్పాన్సర్డ్ చేయబడిన నేషనల్ హార్టీకల్చర్ బోర్డు మరియు నేషనల్ హార్టీకల్చర్ కమిషన్ స్కీమ్సు ద్వారా కోల్డు స్టోరేజ్ డెవలప్‌మెంటు చేయబడుతున్నాయి. ఇదివరకు 1999 – 2001లో మార్కెట్ డిపార్టుమెంటు ద్వారా 12 జిల్లాలలో హార్టీకల్చర్ మార్కెటింగ్ కమిటీ క్యాపిటల్ ఇన్వెస్టుమెంటు సబ్సిడీ స్కీము ద్వారా ప్రైవేటు సెక్టారులో అతి తక్కువ సబ్సిడీ అనగా 25 శాతం ప్రతి యూనిట్ నిర్మాణానికి ఖర్చులో లేదా రూ.50 లక్షల వరకూ 2 సంవత్సరాల కొరకు ప్రతి కోల్డు స్టోరేజ్ పైన ఇవ్వడానికి నిర్ణయం జరిగింది.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : అధ్యక్షా, తీర ప్రాంతంలో మత్స్య పరిశ్రమను ఆదుకునే విధంగా కోల్డు స్టోరేజీలను కట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలం మంత్రి గారి స్వంత నియోజకవర్గంలో టమాటాలు ఎక్కువ పండుతాయి. ఉల్లి కూడ బాగా పండుతుంది. అయితే కేజి 10 పైసలకు కూడా కొనే దిక్కు లేక రోడ్ల మీద పడేస్తున్నారు. మొన్న పత్తికొండలో ఈ పరిస్థితి చూశాము.

టీవీలలో చూశాము. ఆలూరు నియోజకవర్గంలో కోల్డుస్టోరేజి ఏర్పాటు చేసే ఆలోచన ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ ఎం. మారెప్ప : గౌరవ సభ్యులు అడిగినట్లు నల్గొండ జిల్లాలో బత్తాయి ఎగుమతి, కోల్డు స్టోరేజి అనుమతి ఇవ్వడానికి మార్కెట్ కమిటీల ద్వారా నిర్ణయించడం జరిగింది. గౌరవ సభ్యురాలు అడిగినట్లు వాస్తవంగా నా జిల్లాలో 30 ఏళ్ల నుంచి అత్యధికంగా టమాటా పంటను రైతులు పండిస్తున్నారు. రోడ్ల మీద కూడా పోస్తున్నారు. న్యూస్‌పేపర్లలో వచ్చింది. ఎవరైనా స్తోమతు కలిగిన వాళ్లు కోల్డు స్టోరేజీల నిర్మాణం కొరకు దరఖాస్తు చేసుకుంటే, వాళ్ల స్వంత ప్లేస్ ఉంటే అనుమతి ఇస్తాము. 25 శాతం హార్టీకల్చర్ ద్వారా సబ్సిడీ ఇస్తాము. రూ.2 కోట్లు అంచనా వ్యయం. అయితే ప్రైవేటు వారికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. లేదా 318 మార్కెట్ యార్డుల్లో ఎక్కడైనా స్థలాన్ని ప్రభుత్వ పరంగా లీజుకి ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నాం. 25 శాతం సబ్సిడీ గవర్నమెంటు ఇస్తుంది.

ప్రభుత్వం కట్టదు. స్తోమతు కలిగిన వాళ్లు బ్యాంకుతో టైఅప్ చేసుకుని వస్తే 25 శాతం సబ్సిడీ ఇవ్వడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

## రసాయనిక ఎరువుల కొరత

ప్రశ్న నెం. 52(419)

సర్వశ్రీ తేలుకుంట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి(గుంటూరు), ఎల్లారెడ్డి గారి శివరామి రెడ్డి(అనంతపురం), రెడ్డి గారి వెంకట రామారెడ్డి (నిజామాబాద్)– గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. రాష్ట్రంలో వాడకంలో వున్న కాంప్లెక్స్, ఇతర రసాయన ఎరువుల మొత్తమెంత; ఇప్పటి వరకు సరఫరా చేయబడిన రసాయన ఎరువుల పరిమాణ మెంత?

ఆ. రాష్ట్రంలో ఎరువుల కొరత ఏమయినా వుందా;

ఇ. అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య లేమిటి?

**వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ఎన్. రఘువీరారెడ్డి ) :**

అ. 2007, ఖరీఫ్ కాలంలో రసాయన ఎరువులు, కాంప్లెక్స్ ఎరువులతో సహా మొత్తం వాడకం 27.33 లక్షల మెట్రిక్ టన్నులు. అందులో కాంప్లెక్స్ ఎరువుల వాడకం 7.64 లక్షల మెట్రిక్ టన్నులు.

ఆ. నేటి వరకు కొరత ఏమీ లేదండి.

ఇ. నిశితంగా సమన్వయం, క్రమబద్ధీకరణ, పర్యవేక్షణ నిర్వహించడ మవుతున్నది.

ఉ.10.10

శ్రీ టి. గోపాల వెంకట కృష్ణా రెడ్డి ః అధ్యక్షా, గుంటూరు జిల్లాలో ప్రజాప్రతినిధులందరూ జిల్లా కలెక్టర్ గారిని, వ్యవసాయ అధికారులనూ సమావేశ పరచి కాంప్లెక్స్ ఎరువుల సప్లయ్ గురించి డిస్కస్ చేసినా కాని, చివరకు మొన్న మొన్న కూడా కాంప్లెక్స్ ఎరువుల కొరత తీవ్రంగా కనిపించిన మాట వాస్తవం. దీనికంతటికీ మూల కారణం, కోస్తా ఏరియాలో వున్న ప్రైవేటు ఎరువుల ఫాక్టరీల వారు రవాణా ఖర్చులను తగ్గించుకోవడానికి

ఎక్కువగా ప్రైవేటు డీలర్లకు ఇచ్చి, గవర్నమెంటు వారికి ఇచ్చే కోటా ఇవ్వకుండా చేస్తున్నారు. దాని వల్ల గుంటూరులో వుండే డీలర్లందరూ కూడా వెస్ట్ గోడావరి, ఈస్ట్ గోడావరిలకు వెళ్లి కాంప్లెక్స్ ఎరువులను కొనుక్కొచ్చి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారు.

అదే కాకుండా గవర్నమెంట్ ఫెర్టిలైజర్స్ ఫాక్టరీ మద్రాసులో వుంది. అక్కడ 6 లక్షల టన్నుల ఎరువుల ఉత్పత్తి ఇప్పుడు 35000 టన్నులకు పడిపోయింది. దానిని రివైవ్ చేస్తే రవాణా ఖర్చులు తగ్గడానికి గవర్నమెంట్ ఫాక్టరీ నుంచి కాంప్లెక్స్ ఎరువులు వచ్చి రైతులకు సరియైన సమయంలో సరియైన ధరలకు దొరుకుతాయి కాబట్టి దానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అదే కాకుండా కృష్ణా, వెస్ట్ గోడావరి, ఈస్ట్ గోడావరి జిల్లాలలో కాంప్లెక్స్ ఎరువుల వాడకం తక్కువ కాబట్టి మెట్ట ప్రాంతాలలో ప్రత్తి, మిర్చి వేసిన రైతులకు అక్కడ వున్న కాంప్లెక్స్ ఎరువుల కోటాను మిగతా జిల్లాలకు మార్చే అవకాశాన్ని పరిశీలిస్తారా ?

శ్రీ ఆర్. వెంకట రామిరెడ్డి : అధ్యక్షా, గౌరవ మంత్రిగారు చెప్పినట్లుగా కాంప్లెక్స్ ఎరువుల షార్టేజ్, ఎరువులు లేవనే మాట వాస్తవం. ఫీల్డ్‌లో మాత్రం, సూపర్ ఫాస్ఫేట్‌కు అక్యూట్ షార్టేజ్ వుంది, డిఏపి కి అక్యూట్ షార్టేజ్ వుంది. దాని నివారణకు చర్యలు తీసుకుంటారా ? దీనివల్ల రామగుండంలో ఆగిపోయిన ఫెర్టిలైజర్ ఫాక్టరీని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి స్టార్ట్ చేయించే ఆలోచన వుందా ? డి ఎ పి ని అధిక ధరలకు అమ్మిన ఫెర్టిలైజర్ డీలర్ల మీద ఎక్కడైనా చర్యలు తీసుకున్నారా, రాష్ట్రంలో ఎంత మంది మీద కేసులు బుక్ చేసారు ?

శ్రీ ఎం. వెంకట శివారెడ్డి (కడప, అనంతపురం, కర్నూలు): అధ్యక్షా, రబీ పంట ఈసారి వర్షాల వల్ల బాగా పెరిగే అవకాశం చాలా వుంది. రబీ పంటకు సక్రమంగా ఎరువులు ఇవ్వడానికి చర్యలు ఏమైనా తీసుకుంటున్నారా ? మంత్రి గారు చెప్పారు, అవైలబిలిటీ కరెక్ట్‌గా వుందని. కాని రాష్ట్రంలో చాలా చోట ఫాస్ఫేట్ 14 : 35 : 14 అవైలబిలటీ లేదు. డి ఎ పి సక్రమంగా లేదు. యూరియా తప్ప మిగతావి ఏమీ ఎవరికీ అందుబాటులో లేవు. దూర ప్రాంతాల నుంచి తెచ్చుకుని ఎక్కువ రేట్లకు అమ్ముకుంటున్నారు, అందువల్ల రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల రైతులకు ఇబ్బందులు లేకుండా ఎక్కువ హెక్టార్లలో ఎరువులను రైతులకు ఇచ్చే అవకాశం వుందా ?

శ్రీ ఎం.లక్ష్మీనారాయణ(పశ్చిమగోదావరి) : ఈ వాళ రాష్ట్రంలో కాంప్లెక్స్ ఎరువులతోపాటుగా జింక్ సల్ఫేట్ టై అప్ చేసి తీసుకుంటేనే డీలర్‌కు ఎరువులు ఇస్తామని ఒక నిబంధనను పెట్టారు. అటువంటి నిబంధనను తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా అనేది చెప్పాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, పోయిన ఖరీఫ్‌లో మన దగ్గర 14.53 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్స్ వుంటే, రైతులు వాడుకున్నది 12.14 లక్షల మెట్రిక్ టన్నులు. ఇంకా యూరియా మన దగ్గర మిగిలి వుంది. డిఏపి కూడా 4 లక్షల మెట్రిక్ టన్నులు వుంటే రైతులు వాడుకున్నది 3.77 లక్షల మెట్రిక్ టన్నులు. అదే విధంగా మ్యూరేటా పొటాష్ 2.1 లక్షల మెట్రిక్ టన్నులు వుంటే, 2.16 లక్షల మెట్రిక్ టన్నులు రైతులు వాడుకున్నారు. ఎస్ఎస్‌పి కూడా 1.09 లక్షల మెట్రిక్ టన్నులు వుంటే 97000 మె.ట. వాడుకున్నారు. కాంప్లెక్స్ ఎరువులు 9.13 లక్షల మెట్రిక్ టన్నులు వుంటే, 7.64 లక్షల మెట్రిక్ టన్నులు ఖరీఫ్‌లో వాడుకోవడం జరిగింది. ఒకటి మాత్రం వాస్తవం.

ఈ రవాణా అప్పుడు భారీగా వర్షాలు వచ్చినపుడు, ట్రక్స్ మూవ్‌మెంట్ కానపుడు, 2, 3 రోజుల పాటు స్టాక్ రావడానికి ఇబ్బంది అయిందని నేను కూడా ఒప్పుకుంటాను. షార్టేజ్ లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలనూ తీసుకుంది, కేంద్ర ప్రభుత్వం మనకు సహకరిస్తోంది. ఈ రబీ సీజన్‌లో గౌరవ సభ్యులు చెప్పినట్లుగా బాగా వర్షాలు వచ్చాయి. పెద్దఎత్తున సాగు కాబోతోంది. ఈ రబీలో ఎటువంటి ఇబ్బంది రాకూడదని స్వయంగా ముఖ్యమంత్రి గారు మొన్నటి రోజున ప్రధాన మంత్రి గారిని కలిసారు. ఆంధ్ర క్యాడర్‌లో వున్న శర్మ గారు అక్కడ జాయింట్ సెక్రటరీగా వున్నారు. పర్సనల్‌గా వారిని ఎ.పి. భవన్‌కు పిలిపించి వారితో మాట్లాడడం జరిగింది.

ఒక్కటి వాస్తవం. మన ఎరువుల వాడకం బాగా పెరిగిపోతోంది. తమరు అనుమతిస్తే, 1, 2 విషయాలు చెబుతాను. 2003-04 లో ఖరీఫ్‌లో 18 లక్షల మెట్రిక్ టన్నుల రసాయినిక ఎరువులను మనం వాడితే ఈ ఖరీఫ్‌లో 27 లక్షల మెట్రిక్ టన్నులు వాడుకున్నాము. రబీలో ఒకసారి చూసినట్లయితే 2003-04లో 21 లక్షల మెట్రిక్ టన్నుల రసాయినిక ఎరువులను వాడితే ఈ రబీలో మనం 34 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అవసరం వస్తోంది. అంటే జలయజ్ఞం ద్వారా సాగు ఎక్కువ కావడం కాని వర్షాలు పెరగడం వల్ల బోర్లు, బావులలో నీళ్లు ఎక్కువ రావడం జరిగింది, దానికి అనుగుణంగా మన పంటల విస్తీర్ణం పెరిగి ఎరువులు అవసరమవుతున్నాయి, కేంద్ర ప్రభుత్వం కూడా మనకు అందుకు సహకరిస్తోంది. అయితే ఒక డిఫికల్టీ వుంది.

సభ్యులు మాట్లాడుతూ అన్నారు, కొన్ని పరిశ్రమలు మూత పడ్డాయని. మద్రాసు ఫెర్టిలైజర్స్ ఫ్యాక్టరీ వంటివి మూత పడ్డాయని అన్నారు. కాంప్లెక్స్ ఎరువులను తగ్గిస్తున్నారు, వారు ప్రొడక్షన్‌ను తగ్గించుకున్నారని అన్నారు. అది వాస్తవం. కారణం ఏమిటంటే, మనం దిగుమతి చేసుకుంటున్న సల్ఫర్ కాని, ఫాస్ఫేట్ కాని, ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ 2, 3 మాసాలలోనే పరిస్థితి చూస్తే, మే నెలలో సల్ఫర్ రేటు రు.80 వుంటే, ఈ రోజు అది రు.280 అయింది. ఫాస్ఫరిక్ యాసిడ్ మే నెలలో రు.461 వుంటే ఇప్పుడు రు.566 అయింది. రాక్ సల్ఫేట్ కూడా మే నెలలో రు.80 వుంటే ఇప్పుడు రు.140 అయింది. విపరీతంగా రేట్లు పెరిగిపోయాయి. ఇవన్నీ కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. ఈ విధంగా మాన్యుఫాక్చర్ చేయడం ద్వారా వారికి నష్టాలు వస్తాయని వారు చెబుతున్నారు. డిఎపి ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాము. అది మే లో రు.400 వుంటే ఇప్పుడు రు. 550 అయింది. ప్రాక్టికల్ డిఫికల్టీస్ వున్నాయి.

ఏది ఏమైనా మేము కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నాము. ఇప్పుడు మూత పడిన పరిశ్రమలు ఏమైతే వున్నాయో - ప్రభుత్వ రంగానివి కాని, ప్రైవేటు రంగానివి కాని, రివైవ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. మెట్ట ప్రాంతాలలో కాంప్లెక్స్ ఎరువుల అవసరం ఎక్కువగా వుంది, కాంప్లెక్స్ ఎరువులను ఎక్కువగా వాడే రాష్ట్రం మన రాష్ట్రమే కాబట్టి మనం వారితో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నాము. ఈ రబీకి ఏ విధమైన ఇబ్బందీ లేకుండా చర్యలు తీసుకుంటున్నాము. నేను గౌరవ సభ్యులను కోరేది నిర్ణీత ధర కంటే ఎక్కువగా వసూలు చేస్తున్నట్లయితే - ఎందుకంటే 2, 3 రోజుల పాటు కొరతను చూసి ఆర్టిఫిషియల్ స్కేర్సిటీని క్రియేట్ చేస్తారు. పత్రికలలో చూసి, లేటుగా వస్తుందని అనేసరికి సహజంగానే వారు దానిని సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నిస్తారు. నేను ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. దయచేసి ప్రతి ఫెర్టిలైజర్ షాప్ ముందర కూడా ధరల పట్టికను వుంచడం జరిగింది.

ఉ. 10.20

అంతకు మించి ఎవరు చెల్లించవద్దు. ఈ రోజు కో-ఆపరేటీవ్‌ల ద్వారా, మార్క్‌ఫెడ్ ద్వారా, డి.సి.ఎమ్.ఎస్. ద్వారా ఎరువులు అమ్మించే కార్యక్రమాన్ని చేస్తున్నాము. ఎవరూ ఒక్క రూపాయి కూడా ఎక్కువ పెట్టవద్దు. అటువంటి డిమాండ్ చేసే వారి విషయం, మా దృష్టికి తీసుకువస్తే వారిపై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఈ రబీ కి పెద్దఎత్తున 34 లక్షల మెట్రిక్ టన్నుల అవసరం ఉంది. తప్పకుండా రైతులకు సకాలంలో అందిస్తామని హామీ ఇస్తున్నాను.

శ్రీ టి.వి.జీ. కృష్ణారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గార్ని అడిగేది ఏమంటే, మార్క్‌ఫెడ్ ఆగ్రోస్‌కి కానీ, ప్రాథమిక అగ్రికల్చరల్ కో-ఆపరేటీవ్ సొసైటీలకు గానీ, డ్వాక్రా సంఘాలకు గానీ అసలు ఎంత ఎరువులు కేటాయిస్తున్నారు. సొసైటీలకు అందరకు కలిపి చేస్తున్నారు. గుంటూరు లో 1400 టన్నులు యూరియా, పొటాష్‌లు ఇచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు సప్లిమెంటరీ అడగండి.

శ్రీ టి.వి.జీ. కృష్ణారెడ్డి : మార్క్‌ఫెడ్, డ్వాక్రా, ప్రాథమిక అగ్రికల్చరల్ కో-ఆపరేటీవ్ సొసైటీలకు ఎంత కోటా ఇచ్చారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. లక్ష్మీనారాయణ : అధ్యక్షా, రైతులు మార్కెట్‌కి తమకు కావాల్సిన యూరియా కొనుగోలు నిమిత్తం వెళితే, యూరియాతోబాటు జింక్ కూడా తీసుకోవాలని డీలర్ చెపుతున్నాడు . ఈ విషయంలో రైతులకు రక్షణ ప్రభుత్వం కల్పిస్తుందా, లేదా. చెప్పాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : గౌరవసభ్యులకు తెలియజేయడమేమంటే, జింక్ సల్ఫేట్ కి ట్రిమండస్ డిమాండ్ ఉంది. రైతులు అడిగినంత జింక్ సల్ఫేట్ ఇవ్వలేనంత తక్కువగా ఉంది. ఫోర్సుబుల్‌గా జింక్ సల్ఫేట్ తీసుకు వెళ్లండనేంత సీన్ లేదు. దానికి మేము 50% సబ్సిడీ కూడా ఇస్తున్నాము. అంత అవసరంకూడా లేదు. డిమాండ్‌ని మీట్ చేయలేకపోతున్నాము. మీరు రెస్పాన్సిబిలిటీ టేకప్ చేస్తే మీ దగ్గర ఉన్న జింక్ సల్ఫేట్ నంతటిని షిఫ్ట్ చేయిస్తాము.

శ్రీ ఎమ్. లక్ష్మీనారాయణ : బలవంతంగా జింక్ సల్ఫేట్ కొనండని మా దగ్గర అడుగుతున్నారు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : తప్పకుండా నేను వెరిఫై చేయిస్తాను

(అంతరాయం)

MR. CHAIRMAN : I will stop the Question Hour by 11-00 o'clock.

శ్రీ టి.వి.జీ. కృష్ణారెడ్డి :: అధ్యక్షా, ప్రత్యేకించి గుంటూరు జిల్లాలో అక్కడ ఉన్న వ్యవసాయ శాఖాధికారుల వల్ల కాంప్లెక్స్ ఎరువుల కొరత ఏర్పడిన మాట వాస్తవమా కాదా. దీనిపై మూడు సార్లు ప్రజాప్రతినిధుల సమావేశం జరిగింది. మంత్రి గారు ఈ విషయంలో స్పందించాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఇటువంటి పరిస్థితుల్లో ఎరువుల పరిస్థితి కొంత టైట్‌గా ఉందనే పరిస్థితి వచ్చినప్పుడు ప్రైవేటు డిస్ట్రిబ్యూటర్స్‌కే వదిలిపెట్టడం కరెక్టు కాదన్న విషయం గమనించి, నాలుగు వందల ఆగ్రోరైతు సేవా కేంద్రాలను ఆగ్రో కార్పోరేషన్ ద్వారా విక్ర యించే కార్యక్రమాన్ని చేస్తున్నాము. అదే విధంగా కో–ఆపరేటీవ్ సంస్థల నుండి, మార్కెటింగ్ ద్వారాగానీ, డి.సి.ఎమ్.ఎస్.ల ద్వారా గానీ, మార్క్ ఫెడ్ ద్వారా గానీ అమ్మించే ఏర్పాటు చేస్తున్నాము. ఇప్పటికే టోటల్ ఫెర్టిలైజర్స్‌లో 12% వీరి ద్వారానే విక్రయించే ఏర్పాటు చేస్తున్నాము. రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ చేయాలన్నదే మా ప్రయత్నం. గుంటూరు జిల్లాకి సంబంధించిన విషయాన్ని నాకు ఎమ్.ఎల్.ఏలు, కృష్ణారెడ్డి గారు నా దృష్టికి తెచ్చారు. తప్పకుండా ఎక్కడైనా గౌరవసభ్యులను కోరుతున్నాను. మీ, మీ ప్రాంతాల్లో డి.సి.ఎమ్.ఎస్.ల ద్వారా గానీ, మార్కెటింగ్ ద్వారా గానీ, రైతు మిత్ర గ్రూప్స్ ద్వారా, ఐ.పి.కె. గ్రూప్స్ ద్వారా ఎరువులు అమ్మించడానికి ప్రయత్నం చేయడానికి సిద్ధంగా ఉంది.

55

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
3వ సమావేశం

ప్రశ్న నెం. 373

సర్వశ్రీ
వెంకట శివారెడ్డి ముండ్ల,
దాడి వీరభద్రరావు,
బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి,
మల్లుల లక్ష్మీ నారాయణ,
ఎం.ఎల్.సిలు.,

గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) విశాఖపట్నం జిల్లాలో గాజువాక ప్రాంతంలోని ప్రభుత్వ భూములలో ఇండ్లను నిర్మించినారన్న విషయం వాస్తవమేనా ;

బి) మార్కెట్ ధరకు ఈ భూములను క్రమబద్ధీకరించాలని సభా సంఘం సిఫారసు చేసిన విషయం కూడ వాస్తవమేనా ;

సి) అయితే, సదరు భూముల క్రమబద్ధీకరణ చర్యలు ఎప్పటిలోగా తీసుకొనడమవుతుంది?

రెవెన్యూ, సహాయ పునరావాస శాఖ మంత్రి (శ్రీ ధర్మాన ప్రసాదరావు)

సమాధానం

ఎ) అవునండి.

బి) నైవాసిక / వాణిజ్య కేటగిరిలకు సంబంధించి వివిధ రేట్లలో గాజువాక ఇనాం భూముల ఆక్రమణలను క్రమబద్ధీకరించేందుకు సభా సంఘం కొన్ని సిఫారసులు చేసింది.

-2-

సి) ఈ ప్రతిపాదనలు చురుకుగా పరిశీలించడమవుతున్నది. అవసరమైన ఉత్తరువులను త్వరలో జారీ చేయడమవుతుంది.

(పై సమాధానం గౌరవనీయులైన రెవెన్యూ, సహాయ, పునరావాస శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)

రెవిన్యూ, యు. ఓ. నోటు నెం.61220/అసైన్డ్.I(2)/2007-2, తేది: 14 -11-2007.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సుమారుగా 9 వేల కుటుంబాలు 70,80 సంవత్సరాలుగా, సుమారు నాలుగు వందల ఎకరాల భూములను ఆక్రమించుకొని అక్కడ ఉన్నారు. ఆక్సువల్‌గా ప్రైవేటు ల్యాండ్‌ని వారు

కొనుగోలు చేశారు. వీటిని రెగ్యులరైజ్ చేయాలని అంటే హౌజ్ కమిటి వేశారు. అది రెగ్యులరైజ్ చేయమని సిఫార్సు చేసింది. ప్రభుత్వం జి.ఓ. ఇచ్చింది. రేటు ఎక్కువగా ఉందని కొంత మంది కోర్టులో ఛాలెంజ్ చేశారు. నిన్న క్యాబినెట్ తీర్మానం చేసిందని పేపర్‌లో వచ్చింది. అది ఎంత వరకు నిజమో మంత్రి గారు చెప్పాలి. వారందరికి తప్పనిసరిగా రెగ్యులరైజ్ చేయడానికి, క్యాబినెట్ తీసుకొన్న నిర్ణయం కరక్ట్ అయితే అది తొందరగా అమలు చేస్తారో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ దర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గతంలో సభా సంఘం చేసిన సిఫార్సులను గత ప్రభుత్వం తిరస్కరించి ఒక రేటుని ఫిక్స్ చేసి జి.ఓ. జారీ చేసింది. కాగా, ఎవరైతే ఆక్యుపై చేసుకొన్నారో వారు దాన్ని అంగీకరించక, వారు క్రమబద్ధీకరించుకోడానికి ముందుకు రాలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ ప్రాంతానికి వెళ్లినప్పుడు వారు రిప్రజంట్ చేయడం జరిగింది. వారి రిప్రజంటేషన్‌ని పరిశీలించి మంత్రిగారు వారికి అనుకూలంగా ఒక నిర్ణయం తీసుకోడానికి క్యాబినెట్ సబ్ కమిటిని ఏర్పాటు చేశారు. వారి రికమండేషన్స్‌తో క్యాబినెట్‌కి వచ్చింది. ఈ లోపు హై కోర్టులో ఒక పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ (పిల్)తో ఒక తీర్పు వెలువడింది. దాని సారాంశం ఏమంటే, రాష్ట్రంలో ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరణ చేయవద్దనే డైరెక్షన్ ఉంది. క్యాబినెట్ డెసిషన్ తీసుకొన్న మాట వాస్తవం. ముఖ్యమంత్రి గారు అస్యూరెన్స్ ఇచ్చిన మాట వాస్తవం. ఇప్పటికి కూడా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అయితే, హై కోర్టు ఇచ్చిన డైరెక్షన్‌ని డైల్యూట్ చేయించాల్సిన అవసరం ఉంది. దానికి అవసరమైన ప్రయత్నం ప్రభుత్వ సూచన మేరకు అడ్వకేట్ జనరల్ గారు చూస్తున్నారు. అది త్వరలోనే జరుగుతుంది. క్యాబినెట్ కూడా డెసిషన్ తీసుకొంది. స్థానికులు, చాలా కాలంగా నివిశిస్తున్న వారికి అనుకూలమైన నిర్ణయం తీసుకోడానికి ముఖ్యమంత్రి గారు, క్యాబినెట్ డెసిషన్ తీసుకొంది. క్యాబినెట్ తీసుకొన్న నిర్ణయాన్ని కోర్టుకి తెలియజేసి, కోర్టు ఆ డైరెక్షన్‌ని డైల్యూట్ చేసిన తరువాత అమలు చేయడం జరుగుతుంది. దీనికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : హౌజ్ కమిటి రిపోర్టుని పార్షియల్‌గా యింప్లిమెంట్ చేయడం జరిగింది. 3124 కేసులకు ఫ్రీ ఆఫ్ కాస్ట్ ఇవ్వడం కోసం గత ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడు మీరు కూడా అదే నిర్ణయించానని చెప్పారు. చాలా సంతోషం. ప్రభుత్వ భూములు, అదేవిధంగా ప్రైవేటు భూములు డిస్‌ప్యూట్‌లో ఉన్నవి కొన్ని ఉన్నాయి. ప్రభుత్వ భూములపై స్టే ఆర్డర్స్ లేవని తెలియజేస్తున్నాను.

**ఉ.10.30**

కాబట్టి అట్‌లీస్ట్ మిగిలిన ప్రైవేట్ భూములకు సంబంధించి ఏవైతే డిస్‌ప్యూట్స్ వున్నాయో వాటికి సంబంధించి కోర్టులో స్టే వుంది. కాబట్టి కోర్టులో స్టే వెకేట్ అయ్యేంతవరకు స్టేటస్‌కో మెయింటెయిన్ చేయాలి. స్టే వెకేట్ అయిన తరువాత ప్రొసీడ్ కావచ్చు. కాని మిగిలిన వాటి గురించి కోర్టు ఏమన్నదంటే subject to the finalization of court orders… అని హైకోర్టు ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. వాటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ భూములకు సంబంధించిన వాటిని కూడా కోర్టు నిర్ణయానికి బద్దులై అమలు పరుస్తారా?

శ్రీ ధర్మాన ప్రసాద రావు: అధ్యక్షా, ప్రభుత్వ భూములకు కూడా కోర్టు తాలూకు జడ్జిమెంట్ అప్లై అవుతాయని లా డిపార్ట్‌మెంటును అడిగి తెలుసుకున్నతరువాత మాత్రమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.స్థానికులకు గడచిన కొన్ని సంవత్సరాలుగా వారి కోరిక తీరకపోవడం వల్ల ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత వారికి అనుకూలంగా ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ భూములకు సంబంధించిన రెగ్యులరైజేషన్

నిర్ణయం కూడా తీసుకున్నాము. వారన్నట్లు ప్రభుత్వ భూముల విషయంలో ఆంక్షలు లేవన్నది కరెక్ట్ కాదు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూముల విషయంలో కూడా కోర్టు నుండి డైరెక్షన్ వుంది. కాని కేబినెట్ నిర్ణయాన్ని కోర్టుకు తెలియజేస్తే అది డైల్యూట్ అవుతుంది. అతి త్వరలోనే రెగ్యులరైజేషన్‌ను పూర్తి చేయడం జరుగుతుంది.

## కాకినాడ-రాజమండ్రి కెనాల్ రోడ్డును వెడల్పు చేయుట

**ప్రశ్న నెం. 53(318)**

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డి (తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి) – గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. కాకినాడ నుండి రాజమండ్రి వరకుగల కాలువ రోడ్డు కోతకు గురై రాకపోకలకు అనువుగా లేని విషయం వాస్తవమేనా,

ఆ. అయితే, సదరు రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్‌రెడ్డి)** ః

అ. లేదండి.

ఆ. అవునండి. ప్రపంచ బ్యాంకు సహాయంతో " ఏపిఆర్ఎస్‌పి " ప్రాజెక్టు క్రింద కాకినాడ నుండి సామర్లకోట (15 Kms) వరకు గల రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించేందుకు, సామర్లకోట నుండి ధవళేశ్వరం వరకు (46.1 KMs) పేవ్డ్ షోల్డర్లతో రెండు లైన్ల రోడ్డును, సామర్లకోట వద్ద ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు 2.6 కిలోమీటర్ల పొడవునా ఒక బైపాస్ రోడ్డును ప్రతిపాదించడమయింది.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డిః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో అతివేగవంతంగా అభివృద్ధి చెందుతున్న నగరాలలో విశాఖపట్నం తరువాత కాకినాడ నగరం వుంది. తూర్పుగోదావరి జిల్లాలో రెండు ప్రధాన కార్పోరేషన్లు అయిన కాకినాడ మరియు రాజమండ్రిని కలిపే ముఖ్య రహదారి పూర్తిగా గతుకులమయమైపోయింది. కాని మంత్రి గారు లేదండీ అన్నారు. ఈ రోడ్డును నాలుగులైన్ల రోడ్డుగా మార్చాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే ఈ రోడ్డు మధ్యలో రెండు ప్రధాన కార్పోరేషన్లతో పాటు కడియం, సామర్లకోట, బిక్కవోలు, అనపర్తి నాలుగు మండలాలున్నాయి. అదే విధంగా ఈ మార్గంలో జీవీకే పవర్ ప్లాంట్‌తో పాటు పేపర్ మిల్స్ ఇంకా అనేక ఇండస్ట్రీస్ కూడా వున్నాయి. అందువల్ల ఆ మార్గంలో విపరీతమైన ట్రాఫిక్ వుంటుంది. దానిని కంట్రోల్ చేయాలంటే నాలుగులైన్ల రోడ్డు వేస్తేనే సాధ్యమౌతుంది. కాబటి కాకినాడ నుండి రాజమండ్రి వరకు నాలుగులైన్ల రోడ్డు నిర్మించే విషయాన్నితప్పనిసరిగా పరిశీలించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు కోరిన విధంగా మొత్తం రోడ్డును నాలుగులైన్ల రోడ్డుగా మార్చడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. కాని వాస్తవంగా సామర్లకోట నుండి ధవళేశ్వరం రోడ్డుకు ఒకవైపు కెనాల్ మరోవైపు రైల్వే లైన్ వుండడం వల్ల ఆ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా పెంచడానికి వున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అక్కడ టు లేన్ రోడ్ విత్ పేవ్డ్ షోల్డర్లతో వేయడానికి ప్రతిపాదించడం జరిగింది. అంటే అది దాదాపు మూడు లైన్ల రోడ్డులా వుంటుంది. నిధుల సమస్య లేదు. ఆ ప్రాజెక్టును

ప్రపంచబ్యాంకు ఆర్థిక సహకారంతో దాదాపు రు. వంద కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. అట్లాగే సామర్లకోట టౌన్‌లోని 2.6 కిలోమీటర్ల మొత్తం రోడ్డును వెడల్పు చేయడానికి వున్న స్థానిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అక్కడ బై పాస్ రోడ్డును ప్రతిపాదించడం జరిగింది. అక్కడ స్థానిక ప్రజలు రోడ్డు వెడల్పు చెయ్యడానికి తగు విధంగా సహకరిస్తే దానిని నాలుగు లైన్ల రోడ్డుగా చేయడానికి ఎటువంటి అభ్యంతరం ఉండదు.

శ్రీ నలమిల్లి శేషారెడ్డి: అధ్యక్షా, స్థానిక ఎం.ఎల్.ఏలైనా రామారెడ్డి గారు, బుల్లెబ్బాయి రెడ్డి గారు సహకరించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజల నుండి కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయడానికి సిద్ధంగా ఉన్నాము. కాబట్టి ఆ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కచ్చా జార్జ్ విక్టర్(తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి): అధ్యక్షా, మంత్రి గారు కాకినాడ రాజమండ్రి కెనాల్ రోడ్డు సక్రమంగా ఉన్నట్లు మాట్లాడారు. అది వాస్తవం కాదు. సామర్లకోట నుండి కాకినాడ వరకు గల దూరం 69 కిలోమీటర్లు నడవడానికి ఆరేడు గంటలు పడుతుంది. వర్షాలు బాగా పడ్డాయని సంతోషిస్తున్నా రెండవ పక్కన వర్షాల పుణ్యమా అని ఆ రోడ్డంతా గతుకుల మయం అయ్యింది. కాబట్టి ఆ 69 కిలోమీటర్ల రోడ్డు నాలుగు లైన్ల రోడ్డుగా వేయవలసిన అవసరం ఉంది. మంత్రి గారు ఆ రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా వేయడానికి స్థలం, స్థానిక ప్రజల సహకారం అవసరం అన్నారు. స్థలానికి ఎటువంటి సమస్య లేదు. కేతవరం దగ్గర అట్లాగే బ్రహ్మదేవ్ గ్రామం దగ్గర అవసరం మైన స్థలం ఉన్నది. ఇక శాసనసభ్యుల సహకారం అలాగే శాసనమండలి సభ్యులమైన మేము మరియు శేషారెడ్డి గారు ఒకే నియోజకవర్గానికి, ఒకే గ్రామానికి చెందిన వారం కాబట్టి సహకరించడానికి సిద్ధంగా ఉన్నాము. కాబట్టి దీనిని తప్పకుండా పరిష్కరించమని మంత్రి గారిని కోరుతున్నాము.

శ్రీ కె. దిలీప్‌కుమార్(వరంగల్, ఖమ్మం, నల్గొండ): అధ్యక్షా, ఎన్.హెచ్. 9 నేషనల్ హైవేలోని రోడ్డు శాంక్షన్ అయ్యిందన్నారు. హైదరాబాద్ నుండి విజయవాడ వరకు ఆ రోడ్డు పూర్తిగా గతుకులమయం అయి పయనించడానికి వీలు లేకుండా ఉంది. ముఖ్యంగా, సూర్యాపేట నుండి హైదరాబాద్ వరకూ రోడ్డు మెయింటనెన్స్ లేకుండా పోవడం వల్ల చాలా అధ్వానంగా ఉంది. కొత్త రోడ్డు నిర్మించేవరకు దాని మెయింటనెన్స్ సక్రమంగా చేసే అవకాశం ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు: అధ్యక్షా, నేషనల్ హైవే .9 రోడ్డు శాంక్షన్ అయినందుకు సంతోషం. అది పూర్తి కావడానికి నాలుగైదేళ్లైనా పడుతుంది. అసలు సమస్య ఏమిటంటే, హైదరాబాదు, విజయవాడ మార్గంలో నల్గొండ జిల్లా నుంచి రోడ్డు చాలా అధ్వానకర పరిస్థితులో ఉంది. కాబట్టి దానికి అర్జెంటుగా మరమ్మతులు చేయిస్తేనే ప్రయాణం సాఫీగా జరుగుతుంది. దానిపై చర్యలు తీసుకోవాలని మంత్రి గారిని కోరుతున్నాము.

శ్రీ టి. జీవన్‌రెడ్డి: అధ్యక్షా, కాకినాడ సామర్లకోట రోడ్డు వర్షాల కారణంగా గతుకుల మయం అయ్యిందన్నారు. వాటికి సంబంధించి మరమ్మతులు వెంటనే చేపట్టడం జరుగుతుంది. ఈ నెలఖారు లోపల వాటిని పూర్తి స్థాయిలో రిపేర్ చేయడం జరుగుతుంది. తరువాత ఈ టోటల్ లెంగ్త్ ఆఫ్ రోడ్ 69 కిలోమీటర్లు. దానిని నాలుగు లైన్ల రోడ్డుగా చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా ఉంది. అయితే, స్థానిక ప్రజల

వ్యతిరేకత వల్ల దానిని నిలువరింప చేస్తున్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని అక్కడ టు లేన్ రోడ్ విత్ పేవ్డ్ షోల్డర్స్ ప్రతిపాదించడం జరిగింది. గౌరవ శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు చొరవ తీసుకొని నాలుగు లైన్ల రోడ్డుగా చేయడానికి సహకరిస్తే దానిని పరిశీలించడం జరుగుతుంది. అట్లాగే ఎన్‌హెచ్.9 కి సంబందించి కొన్ని వివరాలు గౌరవ సభ్యులు అడగడం జరిగింది. ఎన్‌హెచ్.9 కి సంబంధించి నవంబర్,5న పబ్లిక్, ప్రైవేట్ అప్రైజల్ కమిటీ సమావేశమై కేవలం విజయవాడ నుండి మచిలీపట్నం వరకూ గల 60 కిలోమీటర్ల రోడ్డుకు మాత్రమే క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది.

ఉ. 10.40

ఈ విజయవాడ నుండి హైదరాబాదు మద్య ఉన్న రోడ్డు పొడవు 181 కి. మీ. వెడల్పు చేయవలసి ఉంది. దానికి కొన్ని అభ్యంతరాలు, క్లారిఫికేషన్సు అడగడం జరిగింది. కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డిగారు చొరవ తీసుకొని సంబందిత అధికారులతో నవంబర్ 5న మాట్లాడి, ఆ రోడ్డును రు. 1300 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టడానికి మంజూరు ఇప్పించడం జరిగింది. రు.1300కోట్లు ప్లస్ రు.400 కోట్లు మొత్తం రు.1700 కోట్లు హైదరాబాదు నుండి మచిలీపట్నం వరకు నాలుగు లేన్‌ల రోడ్డు చేపట్టడం జరిగింది. రెండు లేన్ల నుండి నాలుగు లేన్లు రోడ్డు చేసి భవిష్యత్తులో ఆరు లేన్ల రోడ్డుగా చేయడానికి చూస్తున్నాము. రోడ్డు విస్తరణకు కావలసిన ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి భూసేకరణ ముందుగా చేపట్టడం జరుగుతుంది. రు.130 కోట్ల వరకు ల్యాండ్ అక్విజిషన్‌కు అవసరమయ్యే పరిస్థితి ఉంది. దానికి కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ముందుగా రు.2.2 కోట్లతో ప్యాచ్ వర్క్స్ మరమ్మత్తులు ప్రోగ్రెస్‌లో ఉన్నాయి. దానికి తోడు రు.5.5కోట్లతో 35 కి. మీ.ల పొడవు వరకు టెండర్సు పిలవడం జరిగింది. అది డిసెంబర్‌లోపు పూర్తి అయింది. వాటికి తోడు రు.15 కోట్లు అవసరం ఉంది. దానికి రు.6 కోట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా....... అదనంగా రు.9 కోట్లు కూడా జైపాల్‌రెడ్డిగారు మాట్లాడిన తరువాత మా సంబంధిత ఇఎన్‌సి వివరాలు పంపించడం జరిగింది. 2007 చివరి నాటికి హైదరాబాదు నుండి విజయవాడ రోడ్డుకు సంబంధించిన మరమ్మత్తులు చేసి రవాణాకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా

పనులు చేపట్టడం జరుగుతుందని గౌరవసభ్యులకు సూచిస్తున్నాము.

జలవిద్యుదుత్పత్తి

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు

3వ సమావేశం, 2007.

54

ప్రశ్న నెం. 54 (397)

శ్రీ బి. చెంగల్ రాయుడు,

~~ఎం.ఎల్.సి.,~~

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) రాష్ట్రంలోని మొత్తం ఇంధన ఉత్పత్తిలో జలవిద్యుత్ ఉత్పత్తి శాతమెంత?

(బి) 2007, జూన్ నుండి ఈ తేదీ వరకు నెలవారీ విలువ వివరాలతో పాటు జల విద్యుత్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసిన యూనిట్ల సంఖ్య ఎంత?

సమాధానం

విద్యుత్ శాఖా మంత్రి (శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్):

(ఎ) 21.33 శాతం.

(బి) 2007, జూన్ నుండి 31.10.2007 వరకు విలువ వివరాలతో పాటు, నెలవారీ జలవిద్యుత్ ద్వారా ఉత్పత్తి చేసిన విద్యుత్ క్రింది విధంగా ఉంది:

| నెల | ఏపిజెన్‌కో ఉత్పత్తిచేసిన విద్యుత్ (మిలియను యూనిట్లలో) | విలువ (రూ.లక్షలలో) | మినీ జల ప్రాజెక్టులు ఉత్పత్తిచేసినవిద్యుత్ (మిలియను యూనిట్లలో) | విలువ (రూ. లక్షలలో) |
|---|---|---|---|---|
| జూన్, 07 | 217.6 | 3916.80 | 3.4 | 85.00 |
| జూలై,07 | 1643.5 | 17421.10 | 8.6 | 215.00 |
| ఆగష్టు,07 | 1826.4 | 18264.00 | 15.2 | 380.00 |
| సెప్టెంబరు,07 | 1787.9 | 18415.40 | 16.3 | 407.50 |
| అక్టోబరు,07 | 1089.2 | (ఖరారు చేయవలసి ఉంది) | 1.6 | 40.00 |
| మొత్తం : | 6564.60 | 58017.30 | 45.1 | 1127.50 |

(పై సమాధానం గౌరవ ఇంధనం, బొగ్గు, వెనకబడిన తరగతుల సంక్షేమం, వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

ఇంధనం (విద్యుత్.I) శాఖ, యు.ఓ.నోటు నెం.7864/పి ఆర్.I(2)/2007-2,

తేది: 13.11.2007.

ఈ సంవత్సరం కంప్లీట్ కాలేదు.  ఈ పది సంవత్సరాలలో చూస్తే 21.33 శాతం రావడం ఇదే మొదటిసారి .

శ్రీ బి. చెంగల రాయుడుః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు పదవీ బాధ్యతలు చేపట్టక ముందు పాదయాత్ర చేయడం జరిగింది. అప్పటి నుండి వర్షాలు విపరీతంగా పెరిగాయి. అందువల్ల వరదలు వచ్చి జెన్కోలో మంచి ప్రొడక్షన్ వచ్చింది. కృష్ణా పుష్కరాలు జరుపుదామంటే కర్నాటక వారు మనకు నీరు ఇవ్వలేదు. ఆ రాత్రి వర్షం పడి వెంటనే పుష్కరాలు కూడా చేసుకున్నాము. ఆర్అండ్బి, పంచాయితీరాజ్ వారు మా రోడ్లన్నీ కొట్టుకు పోయాయని చెప్పారు. మా సభ్యురాలు రత్నకుమారి గారు కూడా వర్షాల వల్ల వరదల వల్ల బోట్లు కొట్టుకు పోయాయని చెప్పారు. నెలకు రు.700కోట్లు ఆదాయం వచ్చింది కాబట్టి ఆ డిపార్ట్మెంట్సు అన్నిటికి రు.3 కోట్లు ఇస్తే రోడ్లు రిపెయిర్స్ చేయించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆర్డబ్ల్యుఎస్ వారు కరెంటు ఛార్జీలు కట్టడం లేదని మంత్రిగారు మా జిల్లా ఇన్ఛార్జ్ మంత్రిగా ఉన్నప్పుడు ఆదేశాలు ఇచ్చారు. డబ్బులు కట్టలేదని కరెంటు డిస్కనెక్ట్ చేశారు. ఆర్డబ్ల్యుఎస్కు రు.100 కోట్లు ఇచ్చి అప్పులు వేవ్ చేస్తే మంచిది. ఇద్దరు మంత్రులు ఇక్కడే ఉన్నారు. ఆ రు.100కోట్లు తీసివేస్తే బాగుంటుంది. గ్రామ పంచాయితీల బిల్లులు కోసం పంచాయితీ సర్పంచ్ల జీతాలు కూడా తీసుకొని ఎలక్ట్రిసిటీ ఛార్జీలు అప్పుడు వారు కట్టారు. ఆ విధంగా రు.100 కోట్లు ఇస్తే బాగుంటుంది. ధన్యవాదాలు.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ః గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవము. ఈ మూడు సంవత్సరాల నుండి హైడ్రో జనరేషన్ బాగా పెరిగింది. దాని వల్ల మనకు అగ్రికల్చర్ డిమాండ్ కూడా పెరిగింది. 2003-4లో 12వేల మిలియన్ యూనిట్సు , 2006-7లో 15,337 మిలియన్ యూనిట్సు సప్లై చేశారు. అంటే 33 శాతం కరెంటు రైతులకు సప్లై చేశాము. గవర్నమెంట్ కంపెనీ కాబట్టి జెన్కో రు.1.1డిస్కౌంటు ధర ఉంటుంది. గతం సంవత్సరం మనకు జనరేషన్ కంటే డిమాండ్ ఎక్కువ కావడంతో అదనంగా రు.1200కోట్లతో బయటి నుండి పవర్ కొనడానికి నాఫ్తా ద్వారా హైస్పీడ్ ద్వారా తయారుచేసిన దానిని యూనిట్ రు.6లు అయినా ధర ఎక్కువైనా కొన్నాము. ప్రభుత్వం సబ్సిడీ రు.1600 కోట్లు కాక రు.1200 కోట్లు అడిషనల్గా ఇచ్చింది. ఈ సంవత్సరం కూడా రు.1600 కోట్లు సబ్సిడీ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ట్రాన్స్కోకు అదనపు కరెంటు కొనడానికి రు.2300 కోట్లతో అడిషనల్ ఫండ్సును కూడా ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. హైడ్రో జనరేషన్ అయినా డిమాండ్ పెరగడంతో ప్రభుత్వం అడిషనల్గా కరెంటుకు డబ్బులు ఇవ్వాలి. అంత గొప్పగా రైతుల మీద ప్రేమతో గౌరవ ముఖ్యమంత్రిగారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మేము ప్రాఫిట్లో ఇచ్చినందుకు సమస్య లేదు. ఎక్కడెక్కడ గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు చేశామో అవి ఐదు సంవత్సరాల వరకు అదే టాక్సు తీసుకున్నాము. రైతులకు ఉచిత కరెంటు ఇస్తున్నాము. ఒక బల్బు ఫ్రీ ఇస్తున్నాము. ఎస్సి , ఎస్టిలకు రు.183 కోట్లు వేవ్ చేసిన సంగతి మీకు తెలుసు. భారతదేశంలో ఎక్కడా కూడా ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని రాయితీలు ఇవ్వలేదు. రైతులకు 7 గంటలు, 30 లక్షల పంపుసెట్సుకు ఇచ్చిన ఘనత కేవలం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసింది.

56

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు

3వ సమావేశం

జంగములను ఎస్.సి.లుగా ధ్రువీకరించుట

56

ప్రశ్న నెం.(298) శ్రీ జూపూడి ప్రభాకరరావు,

ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) బి.సి.ల జాబితాలో చేర్చబడిన జంగం కులానికి చెందిన ప్రజలను ఎస్.సి. ధృవీకరణ పత్రాన్ని పొందడానికి అర్హత కల్పిస్తూ, ప్రభుత్వం 30.4.1997 తేదీగల మెమో.నెం. ఎస్.పి.8/జె/97-1 ని జారీ చేసిన విషయం వాస్తవమేనా;

(బి) అయితే, ఆ వివరాలేమిటి?

~~సమాధానం~~

సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్):

(ఎ) పై విషయంలో హైకోర్టు నిర్ణయాలను అనుసరించి కుల ధృవీకరణ పత్రాలకోసం అభ్యర్థనల విషయంలో అన్ని పత్రాలను, మౌఖిక సాక్ష్యాలను జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్లకు 30.4.1997 తేదీగల ప్రభుత్వ మెమో ద్వారా ఆదేశించడమయింది.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(పై సమాధానం గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

సాంఘిక సంక్షేమ (సి.వి.1) శాఖ, యు.ఓ.నోటు నెం.7368/సి.వి.1/2007-3,

తేది: 14.11.2007.

ఉ.10.50

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అధ్యక్షా గౌరవ మంత్రి గారిని మీ ద్వారా నేను అడుగుతున్నాను. చాలా ఇంపార్టెంట్ విషయం అడుగుతున్నాను. బి.సిలలో ఉన్నటువంటి జంగం అనే ఒక కమ్యూనిటీ పురోహితులుగా మల్లికార్జునస్వామి దేవాలయాలలో, అంటరానితనానికి గురికాకుండా అగ్రవర్ణాలతో బావిలో నుండి నీళ్లు తెచ్చుకుంటూ, వెజిటేరియెన్స్‌గా ...

మిస్టర్ ఛైర్మన్: ప్రశ్న అడగండి.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అంటరానితనానికి గురి కానటువంటి కొన్ని కులాలు ఎస్.సిలుగా, సర్టిఫికేట్స్ తెచ్చుకొని, బుడగ, బేడ అనే కులాలు ఎస్.సిలని రెండు పదాలు జోడించి 1932 ...

(INTERRUPTIONS)

1971 సెన్సెల్‌లో 1932 మంది ఉన్నటువంటి ఒక కులం, 2001 సెన్సెస్ వచ్చేసరికి ఎనభై వేలు అయి, ఎస్.సిలకు రావలసిన సర్టిఫికేట్స్ వాళ్లు అనుభవించి, బి.సిలుగా ఉండవలసిన వాళ్లు ఎస్.సిలమని చెప్పి ఉద్యోగాలు పొందుతున్నారు, రాజకీయాలలో కూడా ఉంటాన్నారు. దీని మీద గవర్నమెంట్ రీసర్చ్ చేసి అంతకు ముందున్నటువంటి లార్డ్ కర్జన్ టైంలో థర్స్ట్ అనే సోషల్ సైంటిస్ట్ ఇచ్చిన ఈ వాల్యూస్ ఇచ్చారు. అన్‌టచబుల్స్‌ని ఏ విధంగా గుర్తించాలనే విధానంలో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ రెండు సార్లు కమిటీలు వేసింది. ఎస్.సిలను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో ఈ క్వశ్చన్‌ని మేము అడుగుతున్నాము.

(INTERRUPTIONS)

ఈ బుడగ జంగాలకు, జంగాలకు ఉన్నటువంటి తేడాలో, ఉన్నటువంటి పాపులేషన్ ఎంత? వారికి ఇష్యూ చేసిన సర్టిఫికేట్స్ ఎన్ని, ఇష్యూ చేసిన యం.ఆర్.ఒలు, ఆర్.ఐలు, ఆర్.డి.ఒలు నిజంగా గ్రామాలకు వెళ్లి విధానం చూసి సర్టిఫికేట్స్ ఇష్యూ చేశారా లేక ఏ.సి రూమ్స్‌లో కూర్చొని సర్టిఫికేట్స్ ఇష్యూ చేశారా? వీటన్నిటికీ ఉందని లేదని సమాధానం చెబితే కాదు. ఖచ్చితంగా స్టాటిస్‌టిక్స్‌తో సమాధానం రావాలి. జాతికి సంబంధించిన అంశం. బయట సినారియో మారిపోతుంది.

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్: అధ్యక్షా, ఎస్.సి కుల ధృవీకరణ పత్రాలను భారతప్రభుత్వం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఇచ్చిన లిస్ట్ ప్రకారం తప్ప మరొకటి కాదు. ఈ మెమో ఇష్యూ చేసే ముందు కొన్ని విషయాలు మీ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది. 1950 సంవత్సరంలో, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాలలో ఉన్నటువంటి ఈ బేడ, బుడగ జంగాలను ఎస్.సిలుగా గుర్తిస్తూ భారతప్రభుత్వం ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ఇచ్చింది. 1977వ సంవత్సరలో the operation of division of issuing SC certificates to the Budag Jangam community were extended to the rest of the state. తరువాత చాలా మంది సేమ్ నామన్‌క్లేచర్ ఉందని, సర్టిఫికేట్స్ మిస్‌యూజ్‌అవుతున్నాయని అన్నారు. అది ప్రభుత్వం దృష్టికి వచ్చినప్పుడు 1984వ సంవత్సరంలో ప్రభుత్వ అధికారులకు ఆదేశాలిచ్చింది. ఎవరికైనా సర్టిఫికేట్స్ ఇష్యూ చెసినప్పుడు, చాలా సైంటిఫిక్‌గా స్టడీ చేసి వారందరికీ సర్టిఫికేట్స్ ఇష్యూ చెయ్యాలి. ఏమాత్రం కూడా సర్టిఫికేట్స్ ఇష్యూలో అలక్ష్యం చెయ్యకూడదని 84, 89లో ఆదేశాలివ్వడం ఇరిగింది. ఆదేశాలిస్తూ జిల్లా కలెక్టర్ గారిని, అటువంటి సర్టిఫికేట్స్ ఎవరికైనా ఇస్తే వాటిని క్యాన్సిల్ చెయ్యమని, వారిపై క్రిమినల్ కేసులు పెట్టమని, రిజర్వేషన్ కోటాలో ఉద్యోగాలు పొందితే వారిని తీసెయ్యమని, స్కాలర్‌షిప్స్ కూడా ఆపివెయ్యమని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. దాని మీద హైకోర్ట్ రెండు మెమోలను స్ట్రక్ డౌన్ చేస్తూ, బుడగ జంగం, బేడ జంగం రెండింటికి అవసరమైన క్యారక్టరిస్టిక్స్ ఫైనలైజ్ చేసింది. వారి ట్రెడిషన్స్, హ్యాబిట్స్, కస్టమ్స్ పూర్తిగా పరిశీలించిన తరువాత బుడగ, బేడ జంగాలకు మాత్రమే సర్టిఫికేట్స్ ఇవ్వాలి తప్ప జంగం అనే కులానికి సర్టిఫికేట్స్ ఇవ్వడానికి వీలు లేదని హైకోర్టు చెప్పింది. అతి జాగ్రత్తగా పరిశీలించమని, అందులో ఏమాత్రం అలక్ష్యం చూపరాదని not below the rank of RDOs

certificates ఇవ్వాలి తప్ప, యం.ఆర్.ఒ స్థాయిలో ఇవ్వకూడదని, ఖచ్చితమైన ఆదేశాలిచ్చింది తప్ప, జంగం కులం వారికి సర్టిఫికేట్స్ ఇవ్వమని ఎక్కడా ఆదేశాలివ్వలేదని అటువంటిది ఏమైనా వస్తే Government will examine the issue and cancel all those certificates అనే విషయం తమరి ద్వారా మనవిచేస్తూ, సభ్యుల వద్ద స్పెసిఫిక్ ఎలిగేషన్స్ ఉంటే క్యాన్సిల్ చేస్తామని మనవిచేస్తున్నాను.

## ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో పింఛనులు

ప్రశ్న నెం. 57(480)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి(అనంతపూర్), శ్రీ పొగాకు యాధగిరి – గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్ స్వయం సహాయక గ్రూపుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. రాష్ట్రం మొత్తం మీద ఉన్న ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో పింఛన్ల పంపిణీ విషయంలో పెద్ద మొత్తంలో అక్రమాలు జరిగిన విషయం వాస్తవమేనా,

ఆ. అయితే ఈ విషయంలో విచారణ జరిపేందుకు ఒక విచారణ కమిటీని నియమించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా

**గ్రామీణాభివృద్ధి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శాఖ మంత్రి (డా.జి. చిన్నారెడ్డి) :**

అ. లేదండి.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్ననం కాదు.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: అధ్యక్షా, పెరుగుతున్న రేట్ల దృష్ట్యా వృద్ధాప్య, వికలాంగ పింఛన్లను రెండం వందల రూపాయల కంటే ఎక్కువగా పెంచే ఆలోచన ప్రభుత్వం చేస్తుందా, చేస్తే ఎప్పటిలోగా చేస్తారు, ఎంత చేస్తారు? రెండవది, రేషన్ కార్డ్స్ ఉంటేనే పెన్షన్ ఇవ్వాలని కలెక్టర్లకు ఈ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందా? తత్ఫలితంగా పది లక్షల మంది లబ్ధి చేకూరిన మాట వాస్తవమేనా? దీని మీద ప్రభుత్వం ఏ విధమైన చర్య తీసుకుంటుంది? ఇందిరమ్మ గ్రామాలలో నిబంధనలకు విరుద్ధంగా అర్హత ఉన్న చాలా మందికి ఇవ్వకుండా అర్హత లేని వారికి ఇస్తున్న మాట వాస్తవమా కాదా? ఇందిరమ్మ గ్రామ కమిటీలను పక్కన పెట్టి ఎం.ఎల్.ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంట్లో కూర్చొని ఈ పెన్షన్స్ మంజూరు చేసిన మాట వాస్తవమా? కొన్ని చోట్ల రెండు వేల రూపాయలు, మూడు వేల రూపాయలు డబ్బు తీసుకొని పెన్షన్ ఇచ్చిన మాట వాస్తవమా?

ఉ.11.00

అధ్యక్షా, గత నెల అక్టోబర్, 3వ తేదీన నల్లమడ నియోజక వర్గంలోని ఎనిమిది పంచాయితీలలో మూడు వేల మంది అర్హులను తీసుకువచ్చి. ఎవిడెన్స్ ఇస్తూ కలెక్టరు గారు పంచాయితీ నిర్వహించారు. దీని మీద ప్రభుత్వం ఏవిధంగా చర్య తీసుకుంటుంది. కొన్ని విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. మంచి కార్యక్రమాలు చేయమనే మేం చెపుతున్నాం. మేము అబ్జెక్షన్ పెట్టడం లేదు. కాకపోతే దానిలోని లోపాలను చెపుతాము. దానిని సవరించమని చెపుతున్నాం. పెన్షన్ల నియమనిబంధనల ప్రకారం భార్యాభర్తలకు ఇద్దరకు ఇవ్వకూడదు. ఒక పంచాయితీలో ఒక పల్లెలో ఇద్దరకు ఇచ్చారు. సాక్ష్యాధారాలతో రుజువుచేయడానికి

నేను సిద్ధంగా ఉన్నాను. సీరియల్ నెం.1 భార్యాభర్తలకు ఇద్దరకు ఇచ్చినవి, మీ దృష్టికి పంపిస్తున్నాను. అదేవిధంగా ఉద్యోగం చేస్తున్న వ్యక్తి యొక్క భార్యకు ఇచ్చారు, మీ దృష్టికి పంపిస్తున్నాను. వయస్సు 65 సంవత్సరాల లోపు వాళ్లకు ఇచ్చారు, మీ దృష్టికి పంపిస్తున్నాను. చనిపోయిన వాళ్లకు కూడా పెన్షన్ ఇస్తున్నారు అది కూడా ఒకే పంచాయితీలో ఒకే గ్రామానికి చెందిన వారున్నారు. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేల, లక్షల మంది వున్నారని నిరూపిస్తాం. బినామీపేర్లతో, ఊర్లో లేనివారికి పెన్షన్ ఇస్తున్నారు. నిజంగా ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే, అంకిత భావం వుంటే పేద ప్రజలకు సేవచేయాలనే ఆలోచన, తపన, ఉద్దేశం ,లక్ష్యం, అభిప్రాయం వుంటే తప్పకుండా విచారణ జరిపిస్తారా? స్వయం ప్రతిపత్తిగల సంస్థ చేత గాని, వేరే కంపెనీ వారి చేత కాని విచారణ చేయించే ఆలోచన వుందా? విచారణ చేపించాలని డిమాండ్ చేస్తున్నాం. విచారణ జరిపించడానికి ప్రభుత్వం సిద్ధమేనా? లేదా అనేది కచ్చితంగా చెప్పాలి.

శ్రీ పి.యాదగిరి: అధ్యక్షా, ఆదర్శ గ్రామాలలో పెన్షన్ మంజూరు చేయడం అనేది ముఖ్యంగా వాస్తవంగా ఆలోచిస్తే ఆదర్శ గ్రామాల ఎంపికలోనే కాస్త రాజకీయాలు చోటు చేసుకున్నాయి.

మిస్టర్ ఛైర్మన్: మీ ఒపీనియన్ తరువాత, సప్లిమెంటరీ ముందు.

శ్రీ పి.యాదగిరి: అధ్యక్షా, ఆదర్శ గ్రామాలలో రేషన్ కార్డుకు పెన్షన్‌కు లింకు పెట్టారు. దీని వల్ల చాలా మంది అర్హులకు పెన్షన్ పొందకుండా నష్టం జరిగింది. దాదాపు పది లక్షల మంది అర్హులకు పెన్షన్ రాకుండా పోయింది అది వాస్తవమా కాదా? దాని మీద ఏమైనా ఎంక్వైరీ చేయించారా?

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు పల్లె రఘునాధ రెడ్డి గారు, యాదగిరి గారు కొన్ని అనుబంధ ప్రశ్నలు వేయడం జరిగింది. వాళ్లకు అన్ని విషయాలు తెలుసు. తెలిసికూడా ఏదో అడగాలని అడుగుతున్నారు. ఈ కార్యక్రమం చాలా పారదర్శకంగా జరుగుతూవుంది. ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఈ కార్యక్రమం జరుగుతూ వుంది. గౌరవ సభ్యులు అడుగుతున్నట్లుగా రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత గతములో రు.50, రు.75 ఇస్తున్న పెన్షన్‌ను మొదటి సంవత్సరం రు.100 లకు పెంచాము, రెండవ సంవత్సరం దానిని రు.200 పెంచాము. ఇప్పుడేమైనా ఇంకా పెంచే ఆలోచన వుందా అన్న మాట వాళ్లు అడుగుతున్నారు. అది వాస్తవంగా ఒప్పుకున్నారు కూడా, మేము రు.50, రు.75 ఇచ్చాము దానిని రు.200 చేసారు. మీకు పెంచే అలవాటైయింది గనుక ఇంకా ఏమైనా పెంచుతారా? అని ఆశతో అడుగుతున్నారు. తప్పకుండా, మా పరిశీలనలో వుంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం కూడా నాలుగు వందల రూపాయల పెన్షన్ ఇవ్వాలనే ఆలోచనతో వుంది. అది కూడా నవంబర్ 19వ తేది, శ్రీమతి ఇందిరాగాంధీ గారి జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం అమలు చేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. కాని ఇక్కడ ఒకటే ఇబ్బంది, ఏమిటంటే కేంద్ర ప్రభుత్వం దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వాళ్ల సంఖ్య మన రాష్ట్రంలో కేవలం 4 లక్షల 66 వేలు మాత్రమే ఉన్నారని నిర్ధారణ చేయడం జరిగినది. కాని ఆ ప్రకారం మన రాష్ట్రంలో ఈ రోజుకు ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు రెండవ విడత పూర్తి అయింది. 47 లక్షలకు పై బడి మనం ఈ రోజు పెన్షన్‌లు ఇస్తున్నాం. అటువంటి సందర్భాలలో కేంద్రం ఇచ్చే ఈ రు.400 కేవలం వారు నిర్ధారణ చేసిన 4 లక్షల 66 వేల మందికి మాత్రమే ఇస్తారు. కాబట్టి మనము ఇస్తే అందరికీ ఇవ్వాలి, లేకపోతే ఈ 4 లక్షల 66 వేల మందికి ఇచ్చి, మిగతా వాళ్లకు లేదని చెపితే ఇబ్బంది అవుతుంది. కాబట్టి ఈ రోజు ఒక క్రొత్త ఆలోచన చేస్తున్నాం.

కుటుంబాలలో ఎవరైతే ఒక్కటే వ్యక్తి బ్రతికుండి. వెనుకా ముందు ఎవరూ లేకపోతే అలాంటి వాళ్ల సంఖ్య 4 లక్షల 66 వేల మంది ఉంటుందేమేనని ఒక సర్వే చేస్తున్నాం. ఆ మాదిరిగా అవకాశం వుంటే కేంద్రం ఇచ్చే ఈ రు.400 వారికి ఇవ్వాలనే ప్రయత్నం జరుగుతూ వుంది. ఆ ప్రకారం నవంబర్ 19వ తేదీన డిల్లీలో జరిగే ఈ లాంచింగ్ కార్యక్రమానికి మన రాష్ట్రం నుండి కూడా కొంతమంది వృద్దులను అక్కడకు తీసుకువెళ్లడం జరుగుతుందనే మాట సవినయంగా మనవిచేస్తున్నాను. అదే ప్రకారంగా ఈ రోజు ఇది ఒక సామాజిక బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం భావించి, ఎంత పెద్దఎత్తున పెన్షన్‌లు పంచుతున్నారంటే. మనకు గతంలో ఉండేటువంటి తెలుగుదేశం ప్రభుత్వం దిగి పోయేనాటికి, ఈ రాష్ట్రంలో కేవలం 18,97,016 మాత్రమే ఉన్నాయి. వీటిలో వృద్ధాప్య పెన్షన్‌లు వున్నాయి, వికలాంగుల పెన్షన్‌లు ఉన్నాయి, వితంతువు పెన్షన్‌లు వున్నాయి, చేనేత కార్మికుల పెన్షన్‌లు అన్నీ కలిపి కేవలం **14,97,016 మాత్రమే ఉన్నాయి.** అలాంటిది ఈ మూడు సంవత్సరాలలో మనము మొదటి సంవత్సరం ఇందిరమ్మ మొదటి దశ, ఇందిరమ్మ రెండవ దశ పూర్తి చేసుకొన్న సందర్భంలో, ఈ రోజు రాష్ట్రంలో 47,89,934 పెన్షన్‌లు ఇస్తున్నాం.

SRI PALLE RAGHUNATH REDDY: Chairman Sir, I am on a Point of Order.

(INTERRUPTIONS)

MR.CHAIRMAN: Please take your seat. You are only disturbing here. What is your Point of Order? It is a question hour. Mr.Raghunath Reddy, you know there is no Point of Order in the question hour. You were a Member of that House also. Please take your seat.

ఉ. 11.10

డా. జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, సంఖ్యలో గనుక వృద్ధి రేటు చూసుకుంటే ఇపుడు 153 శాతం వృద్ధి రేటు చూస్తున్నాం. అదేవిధంగా అమౌంట్ ప్రకారం వృద్ధి రేటు చూసుకుంటే గతములో ఈ వృద్ధి రేటు 18,97,16 పెన్షన్‌లకు రు.170.73 కోట్లు మాత్రమే ఆ రోజు పంపిణీ జరిగింది. కానీ ఇపుడు 47,89,934 పెన్షన్‌లకు రు.1149.58 కోట్ల రూపాయలు పంపిణీ చేయడం జరుగుతోంది. అమౌంట్‌లో గనుక వృద్ధి రేటు చూసుకుంటే 573 శాతం పెరిగిందని మీకు సవనయంగా మనవిచేస్తున్నాను. అదే ప్రకారంగా గౌరవ సభ్యులు ఒక మాట అన్నారు. మీరు తెల్ల రేషన్ కార్డు వుంటేనే పెన్షన్ ఇవ్వండి, లేకపోతే తీసేయండి అనేటువంటి ఆదేశాలు ప్రభుత్వం ఇచ్చిందనేటువంటి మాట వారు చెప్పడం జరిగింది. అది వాస్తవం కాదు, తెల్ల కార్డు వుండేటువంటి వాళ్లతో, వాళ్ల వివరాలు తీసుకోండనే ఆదేశాలు ఇవ్వడం జరిగింది. రేషన్ కార్డు ద్వారా వయస్సు చూడమని, ఆ రేషన్ కార్డు నంబర్ ఏమి ఉందో, ఈ రెండు మాత్రమే స్వీకరించుమని చెప్పాము. ఎక్కడ కూడా జిల్లాలలో తెల్ల రేషన్ కార్డు లేకపోతే పెన్షన్ ఆపమని ఆదేశాలు ఇవ్వలేదనే మాట సవినయంగా మనవిచేస్తున్నాను. అదే ప్రకారంగా కుటుంబంలో ఇద్దరికి పెన్షన్ ఇచ్చినారు. ఇది తప్పు అనే మాట వాళ్లు చెపుతున్నారు. అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటి దశ ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో. కుటుంబంలో ఇద్దరు ముసలి వాళ్లు వుండి, వారికి కొడుకులు కుమార్తెలు లేని, ఎలాంటి ఆదాయం లేనటివాళ్లు కూడా ఉంటారు. మొదట తీసుకున్న నిర్ణయం ఏమిటంటే కుటుంబంలో ఒక్కళ్లకు ఇవ్వాలని. కాని కుటుంబంలో ఇద్దరు వృద్దులు ఉన్నప్పుడు రెండువంద రూపాయలు ఇస్తే, ఇద్దరూ బ్రతకలేరనే ఆలోచనతో, రెండవ విడత నుండి కుటుంబంలో ఇద్దరు వృద్దులు ఉన్నా కూడా, ఇద్దరికి పెన్షన్ ఇవ్వాలనే నిర్ణయం ముఖ్యమంత్రిగారు తీసుకోవడం జరిగింది. ఈ నిర్ణయం గౌరవ సభ్యులు తప్పు పడుతున్నారా అని అడుగుతున్నాను.

MR.CHAIRMAN: Ours is a welfare State.

డా. జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, ours is a welfare state వారు బ్రతకాలనే ఉద్దేశంతోనే వారిద్దరికీ పెన్షన్ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు చెప్పినారు. ఒక వేళ ఆ కుటుంబంలో కొడుకు చనిపోయి, కోడలు వితంతువుగా వుంటే ఆమెకు కూడా మూడవ పెన్షన్ ఇవ్వాలని. ఒక వేళ ఆ కుటుంబంలో చిన్న పిల్లవాడు వికలాంగుడుగా ఉన్నట్లయితే నాలుగవ పెన్షన్ కూడా ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగినది. అందుకనే వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని, ఈ నిర్ణయాలు తీసుకున్నాము తప్ప. వేరే ఉద్దేశం లేదనేమాట కూడా మీ ద్వారా సవినయంగా మనవిచేస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి: అధ్యక్షా, ఊరులో లేని వాళ్లకు, చనిపోయిన వారికి ఇచ్చారు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

MR.CHAIRMAN: Raghunath Reddy Garu, you collect the list and forward the same either to the Government or to me.

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, అవకతవకలకు తావేలేదు, ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం శాట్యూరేషన్ పద్ధతిలో ఈ కార్యక్రమం జరుగుతుంది. ఇందులో పార్టీలు గాని, మతాలు గాని, కులాలు గాని ఎక్కడ కూడా పాటించడంలేదు. అర్హత వున్న వాళ్లను ఎంపిక చేసి ఇవ్వడం జరుగుతోంది. అందుకనే ఇక్కడ తప్పులు జరిగే అవకాశం లేదనే మాట కూడా మనివిచేస్తున్నాను. ఒక వేళ గౌరవ సభ్యులు ఎక్కడైనా ఎంపిక విషయంలో తప్పు జరిగిందనే విషయం మా దృష్టికి తీసుకొనివస్తే, తప్పకుండా ఎంక్వైరీ చేపిస్తామనే విషయం కూడా గౌరవ సభ్యులతో సవినయంగా వనవిచేస్తున్నాను. గౌరవ సభ్యులకు నా మనవి ఏమిటంటే ఇవి అన్నీ కూడా వెబ్-సైట్‌లో ఉన్నాయి. నేను వెబ్ సైట్ అడ్రస్ చెపుతాను www.ssv.ap.gov.in ఇది ఒకసారి దయచేసి మీరు చూడండని మనవి చేస్తున్నాను. ఇందులో జిల్లా, మండలం, విలేజి తరువాత హాబిటేషన్ ప్రతి పేరు కూడా అందులో వుందని మనవి చేస్తున్నాను. ఈ రోజు పంపిణీ కూడా చాలా సిస్టమేటిక్‌గా జరుగుతోంది. నలభై శాతం గ్రామాలలో, గ్రామ మహి ళా సమాఖ్య ద్వారా పంపిణీ చేయడం జరుగుతోంది. మిగతా అరవై శాతం గ్రామాలలో గవర్నమెంట్ ఆర్గనైజేషన్ అయినటువంటి విలేజ్ సెక్రటరీ గాని, సంబంధిత ప్రభుత్వ అధికారుల ద్వారా పంపిణీ చేయడం జరుగుతా వుంది. ఎంత బాగా పంపిణీ జరుగుతూ వుందంటే. ప్రతి నెల మొదటి తేదీనాడే ప్రభుత్వ ఉద్యోగస్తులకు మాదిరిగా మొదటి తేది నాడు పెన్షన్ అందించబడుతుంది. ఒక వేళ మొదటి తేదీ నాడు, పెన్షన్ పొందే లబ్దిదారుడు గ్రామంలో లేకపోతే తిరిగి మూడు, నాలుగు తేదీలలో కాకుండా అయిదవ తేదీనాడు ఆ గ్రామానికి వెళ్లి పెన్షన్ సొమ్ము అందించడం జరుగుతుంది. దాని తరువాత డబ్బులు ఏమైనా మిగిలితే యం.డి.ఒ ద్వారా పి.డికి మరియు పి.డి ద్వారా రాష్ట్రానికి తిరిగి వస్తున్నాయి. మేము ఈ పంపిణీ పద్ధతి మొదలు పెట్టిన తరువాత ప్రతి నెల రు.15 లక్షలు మిగులుతూ ఉన్నాయి. పారదర్శకంగా ఎంతో చక్కగా పంపిణీ జరుగుతూ వుంది. కావున, మీరు అప్రిషియేట్ చేయాలని మనవిచేస్తున్నాను. ఈ రోజు మనము ఫాలో అవుతున్న పద్ధతి మిగతా రాష్ట్రాల వాళ్లు వచ్చి చూసి. మేము కూడా ఇదే పద్ధతిలో పోవాలని, వారు చెప్పడం జరుగుతోందనే విషయం తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ నేతి విద్యాసాగర్: అధ్యక్షా, ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల మొదటి విడతలో కొంతమంది అర్హులుగా ఉన్నవారు పొందలేక పోయారు. ఆవిధంగా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల మొదటి విడత పొందలేక పోయిన వారికి తప్పకుండా ఇవ్వాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, మంత్రిగారు పారదర్శకతతో చేస్తున్నాం అన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా చాలా స్పష్టంగా చెపుతున్నారు. ఎక్కడా అవకతవకలు జరగడానికి వీలులేదు. అర్హులైన వారి కందరికీ ఇవ్వండని చాలా స్పష్టంగా చెపుతున్నారు. కాని, ప్రాక్టికల్‌గా ఫీల్డ్‌లోకి వచ్చేసరికి మాత్రం అనర్హులైన కొందరికి ఇస్తున్న మాట వాస్తవమేనా? అర్హులైన వాళ్లు చాలా మంది మిగిలిపోతున్నారు. ఎక్కడ గ్రామాలకు వెళ్లినా కూడా చాలా మంది వృద్ధులు వచ్చి బాబు మాకు ఇవ్వలేదనేటువంటిది అన్నీ చోట్ల వస్తుంది. ప్రాక్టికల్‌గా వాళ్లందరికీ కూడా ఇచ్చినట్లయితే మీరు న్యాయం చేసిన వాళ్లు అవుతారు. అదేవిధంగా రెండేసీ, మూడేసి పెన్షన్‌లు ఇచ్చినవి కూడా ఉన్నాయి. ఉదాహరణకు, అనకాపల్లిలో డోర్ నంబర్ 16/3/130/13లో బుద్ధలక్ష్మి అనే మహిళ పేరున రెండు పెన్షన్‌లు, డోర్ నంబర్ 16/3/142లో బుద్ధ పార్వతమ్మ అనే మహిళ పేరున రెండు పెన్షన్‌లు, డోర్ నంబర్ 16/3/179లో చేపల కొండమ్మ అనే మహిళ పేరుతో మూడు పెన్షన్‌లు, డోర్ నంబర్ 16/4/112లో కాండోయిల అప్పల నర్సమ్మ అనే మహిళ పేరున రెండు పెన్షన్‌లు ఇచ్చారు. ఒకే పేరు, భర్త పేరు ఒకటే అంతా ఒకటే. ఈ విధంగా కొన్ని మిస్ యూజ్ అవుతున్నాయి. వీటినన్నింటి మీద కలెక్టర్‌కు కూడా తెలియజేశాము. ఆదర్శ గ్రామాలలో, ఆదర్శ వార్డులో యస్.సి వార్డులున్నాయి. కాని, యస్.సిలకు కూడా ఇంతవరకు ఇవ్వలేదు. దాని మీదకూడా ఆందోళనలు చేస్తున్నారు. విశాఖపట్నంలో జిల్లాలోని ఎదురుపర్తి గ్రామంలో ఆందోళన చేశారు. అనకాపల్లిలో మునిసిపాలిటీలో యస్.సి వార్డులలో కూడా ఆందోళన చేసారు. ఏది ఏదేమైనప్పటికి న్యూస్ పేపర్‌లో కూడా ఇందిరమ్మ పథకం గురించి అనేక వార్తలు వస్తున్నాయి. మీకు నిజంగా పారదర్శకత కావాలి, నిజంగా ఇది చక్కగా జరిగితే మీకు చాలా మేలు అవుతుంది. ఇందులో అవకతవకలు ఉన్నాయి కాబట్టి అది మాకు మంచిది అవుతుంది. ఏది ఏమైనప్పటికి ట్రాన్స్‌పరెన్సీ కావాలి, కరెక్ట్‌గా జరగాలి, మమ్మల్ని కన్‌విన్స్ చేయదలచుకుంటే. మేము కూడా మీరు ఎంత బాగా చేశారో చూడాలనే తపన మాకు కూడా వుంది. మీరు ఒక హౌస్ కమిటి వేస్తారా? హౌస్ కమిటీ నియమిస్తే మేము మీరు బాగా చేసిన గ్రామాలను చూపెట్టండి. అర్హులైన వాళ్లను మీరు చూపించండి. అనర్హులైన వాళ్లను మేము చూపిస్తాం. ఎంతబాగా జరిపారో చూస్తాం. బాగా జరిపారనుకోండి మేము కన్‌విన్స్ అయి మీరు బాగా జరిపారంటాం. చేయలేదనుకోండి, మీకు సూచన చేస్తాం. హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వం ముందుకు వస్తుందా?

(అంతరాయం)

MR.CHAIRMAN: I am not allowing. Please take your seat. I have given enough time not only to the Members but to your group. I have allowed two Members from your group. Then, the Leader of the Opposition was given an opportunity. Now, I will not allow you any more. I will go to the next question. You cannot disturb like this. Please take your seat.

(INTERRUPTIONS CONTINUED)

Put your question. There is a stipulated procedure. What is this? You are all educated persons. Yes, Minister Garu, please answer to the point.

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు నేతి విద్యా సాగర్ గారు అడినటువంటి ప్రశ్నకు, ఇంకా కొంత మంది అర్హులైన వాళ్లు మిగిలిపోయారని వారు అడిగారు. మనము మొదటి విడత ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో మొదటగా మంజూరు చేసిన పెన్షన్‌లు 9 లక్షల 26 వేలు. రెండవ విడతగా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో సర్వే చేస్తున్నప్పుడు, ఆ మొదటి విడతలో ఇంకా కొంతమంది మిగిలి పోయారని మా దృష్టికి రావడం వల్ల మళ్లీ సర్వే జరిపించి. అప్పుడు అదనముగా 2 లక్షల 87 వేల పెన్షన్‌లు ఈ సంవత్సరం నవంబర్ 1వ తేది నాడు మంజూరు చేయడం జరిగింది. ఆ విధంగా మొదటి విడత 12 లక్షలు 13 వేల పెన్షన్‌లు మంజూరు చేయడం జరిగింది. రెండవ విడత ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో 13 లక్షల 80 వేల పెన్షన్‌లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. తరువాత గౌరవ ప్రతిపక్షనాయకులు దాడి వీరభద్రరావు గారు చెప్పినట్లు ఏవైతే కొన్ని డోర్ నంబర్స్, వ్యక్తుల పేర్లు డబల్ ఎంట్రీ అయినాయని చెపుతున్నారు. ఒక్క విషయం గమనించాలని నేను కోరుతున్నాను. ఇక్కడ పార్టీ కార్యకర్తలుగాని, ఎవరి ప్రమేయమూ లేకుండా ప్రభుత్వ అధికారులు ఇల్లిల్లూ తిరిగి అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది. ఒక వేళ డబల్ ఎంట్రీ జరిగి ఉన్నా, డబ్బు మాత్రం వాళ్ల చేతికి చేరడంలేదు. మొదటి నెలలో ఇలాంటి డబల్ ఎంట్రీ ఏమైనా వుంటే కూడా సరిచేయడం జరుగుతుందని చెపుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా పెన్సన్‌లు అన్నీ పంచిన తరువాత కొన్ని లక్షల రూపాయలు తిరిగి వెనక్కి వస్తూవున్నాయి. డబల్ ఎంట్రీ అయిందనో, లబ్దిదారుడు ఊరిలో లేడనో తిరిగి వెనక్కి వస్తున్నాయి. డబ్బు మాత్రం దుర్వినియోగం జరగడం లేదు. అలాంటి డబల్ ఎంట్రీ వుంటే, తప్పకుండా సరి చేస్తాం, ఆ స్థానంలో ఇంకా ఆ గ్రామలో అర్హత వుండే వారి పేర్లు భర్తీ చేయడానికి ప్రయత్నిస్తాం. ఎందుకంటే వితంతు పెన్షన్‌ల ఎంపిక పూర్తి అయిన తరువాత, భర్త చనిపోయిన వితంతువులకు కూడా మంజూరు చేసే అవశాశం వుంది. అలాంటి అర్హత ఉన్నవారు ఉంటే తప్పకుండా వారి పేర్లు నమోదు చేయడం జరుగుతుంది. గనుక మీరు దయచేసి వెబ్ సైట్ సందర్శించండి ఇంత పారదర్శకంగా ఇంతకు ముందు ఎప్పుడూ జరగలేదు.

(సభా సంఘం గురించి చెప్పాలని, ప్రతిపక్షనాయకులచే అంతరాయం)

మిష్టర్ ఛైర్మెన్: సభా సంఘం గురించి చెప్పండి.

డా.జి.చిన్నారెడ్డి: అధ్యక్షా, సభా సంఘం కావాలని వీరభధ్రారావు గారు కూడా మనస్ఫూర్తిగా అడగడంలేదు. ఏదో నేను ప్రతిపక్షనాయకుడిని గనుక సభా సంఘం అడగకపోతే బాగుడదని అడుగుతున్నారు. సభా సంఘం అవసరం లేదు, చాలా పారదర్శకంగా వుంది. నేను వెబ్ సైట్ అడ్రస్ చెప్పాను దయచేసి చూడమనండి. ఏవైనా తప్పులు ఉన్నట్లయితే, ఎప్పుడైనా మీరు మా దృష్టికి తీసుకు వస్తే దాని మీద చర్య తీసుకోవడానికి సిద్దంగా వున్నాం.

ఉ.11.20

మాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

MR.CHAIRMAN: Government will make sincere efforts to rectify. Otherwise they will come back.

శ్రీ దాడి వీరభద్రరావు : ప్రొటెస్టు చేస్తాము సార్.

మిస్టర్ ఛైర్మన్ : ప్రొటెస్టు ఎందుకండి? He has conceded your point. ప్రొటెస్టు క్వశ్చన్ అవర్ తరువాత చేద్దురు. Now Minister for R & B.

(టిడిపి సభ్యులచే సభకు అంతరాయం)

శ్రీ జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, ఈ అంశం మీద ప్రొటెస్టు అంటే నేను కూడా ఒప్పుకోను. ఇంత మంచి కార్యక్రమాన్ని వారు ఆ విధంగా మాట్లాడితే ఎలా? ప్రతీదీ రాజకీయం అంటే అది మంచిది కాదు సార్.

(టిడిపి సభ్యులచే సభకు మళ్లీ అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అద్యక్షా, మంత్రిగారు పారదర్శకత తో చేస్తున్నాం అని చాలా స్పష్టంగా చెప్పారు. దాన్ని చూసే బాగ్యం మాకు కల్గించండి.

శ్రీ జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, వారిని వెబ్‌సైటు చూడమనండి, ప్రతి పేరు అందులో ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మీరు నిజంగా చిత్తశుద్ధితో ఉంటే ఒక House Committee ని వేయండి. House Committee ని వేయడానికి మీరు సిద్ధముగా లేరు కాబట్టి దానికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(టిడిపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేసారు)

శ్రీ జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, ఈనాడు ప్రతిపక్షాల తీరు చాలా అన్యాయంగా ఉంది. ఇంత బాగా జరుగుతున్నటువంటి ఈ కార్యక్రమాన్ని కూడా విమర్శించే స్థాయికి దిగజారారంటే రాష్ట్ర ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వానికి మంచీ పేరు వస్తుంది అనే దురుద్దేశంతో వారు ఉన్నారు.

(శ్రీ బి.మోహన్ రెడ్డి చే సభకు అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మిస్టర్ మోహన్ రెడ్డి ఏ విషయం మీద మీరు మీరు మాట్లాడతారు? మినిస్టర్ గారు సమాధానం చెబుతున్నారు కదా. ఇప్పుడెందుకు మీరు కల్పించుకుంటున్నారు? Again you want time. You are not in the Government. Government is there to give reply, not you. Why are you wasting time? మోహన్ రెడ్డి గారు ప్రతి సారి మీరు ఇట్లా కల్పించుకుంటే కష్టం కదా. వారు సమాధానం ఇస్తున్నారు. I have given time to the Government. మీ బాధ ఏమిటి? మీరు కూర్చోండి. Please take your seat. He is there to represent the Government, but not you and me.

శ్రీ జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, ఇది చాలా దురదృష్టకరం. ఈ రోజు ప్రధాన ప్రతిపక్షమైనటు వంటి తెలుగు దేశం పార్టీ సభ్యులు ప్రొటెస్టు చేసి వాకౌట్ చేయడం జరిగింది. చాలా పారదర్శకంగా ఈ పెన్షన్ల కార్యక్రమం రాష్ట్రంలో జరుగుతూ ఉన్నది. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దాదాపుగా 47,89,934 పెన్షన్లు ప్రతి నెల మొదటి తేదీ నాడే అందించడం జరుగుతూ ఉన్నది. 'ఇందిరమ్మ' మూడో దశ గ్రామాలు కూడా పూర్తయితే ఇంకొక 15 లక్షల పెన్షన్లు దీనికి అదనంగా చేరతాయని అనుకొంటున్నాం. ఆ ప్రకారంగా 62 లక్షల పెన్షన్లు ఈ రాష్ట్రంలో మొదటి తారీఖు నాడే పంపిణీ చేసే కార్యక్రమం చేపడుతున్నది. గత ప్రభుత్వ కాలంలో ఎవరైనా పెన్షన్లు కావాలని అడిగితే ఆరు నెలలకొక సారి జరిగే జన్మభూమి కార్యక్రమం లో పంచే వారు. ఎందుకంటే జన్మభూమి

కార్యక్రమానికి జనం కూడా హాజరు కావాలనే ఉద్దేశంతో కనీసం ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమ పెట్టుకుంటే పెన్షన్లు మంజూరు కావలసిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేనేత కార్మికులు వస్తారనే ఉద్దేశంతో వారు ఆ కార్యక్రమంలో పంపిణీ చేపట్టేవారు. అలాంటి సందర్భంలో పెన్షను మంజూరు కాని ఒక ముసలమ్మ వచ్చి నాకు వెనకా, ముందు ఎవరు చూసేవారు లేరు, నాకు పెన్షను కావాలని అడిగితే మీ ఊరుకి ఇన్నే పెన్షన్లు మంజూరు అయినాయి ఇంత కంటే ఎక్కువ మంజూరు చేసే అధికారం నాకు లేదు మీ ఊరిలో పెన్షను వచ్చే ముసలమ్మ ఎవరైనా చనిపోతే నీ పేరు అందులో నమోదు చేస్తామనే మాట సంబంధిత అధికార చేప్పేవాడు. అలాంటి పరిస్థితి ఉన్న సందర్భంలో ఈనాడు అడగక పోయినా ఇల్లు, ఇల్లు తిరిగి అర్హత ప్రకారంగా అధికారులే ఎంపిక చేయడం జరుగుతున్నది. చాలా న్యాయమైన ఎంపిక. ఇంకా ఎవరైనా మిగిలి పోయింటే కూడా గౌరవ ముఖ్యమంత్రిగారు మొదట 'ఇందిరమ్మ' ఆదర్శ గ్రామాలు అయిపోయినాయి ఏ ఒక్క పేరు కూడా చేర్చే వీలు లేదు అనే మాట వారు చెప్పలేదు. అర్హత ఉన్నవారికి ఎవరికైనా పెన్షను మంజూరు కాకుంటే మీరు తప్పకుండా దరఖాస్తు పెట్టుకోండి మీ అర్హతను బట్టి మళ్లీ మిమ్మల్ని ఎంపిక చేసి ఆ లిస్టులో మీ పేరు నమెదు చేయడం జరుగుతుందనే మాట కూడా చెప్పడం జరుగుతున్నది. అదే ప్రకారంగా ఎక్కడైనా తప్పులు జరిగి ఉంటే మీరు తప్పకుండా అఫిర్యాదు మాకు ఇవ్వండి. మీరు కలెక్టర్లకు ఇచ్చామని చెబుతున్నారు, ఇవేమీ జరగడం లేదని చెబుతున్నారు. తప్పుగా నమోదైన పేర్లు ఏవైనా చెబితే మాకు ఇవ్వండి మేము తప్పని సరిగా చర్యతీసుకొంటాము. వైబ్‌సైటు లో కూడా ప్రతి హ్యాబిటేషన్, ప్రతి మండలం, ప్రతి విలేజ్ చూడండి తప్పు జరిగినట్లు గా నిర్ధారణకు వచ్చిన వారి లిస్టును మాకు ఇస్తే అవన్నీ తప్పకుండా రివ్యూ చేయించి తిరిగి సమాచారం కూడా పంపే విధంగా మేము చర్య తీసుకొంటామని తమ ద్వారా నేను సభ దృష్టికి తీసుకు వస్తున్నాను.

## పటాన్‌చెరువులో అతిథి గృహం

ప్రశ్న నెం.58(268 )

శ్రీ వి.భూపాల్ రెడ్డి (మెదక్)– గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) జాతీయ రహదారుల పక్కనే వున్న అతిథి గృహాల నిర్వహణ బాధ్యతను కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు అప్పగించిందనే విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, పటాన్ చెరులో శిథిలావస్థలో వున్న అతిథి గృహం స్థానే ఒక కొత్త భవనాన్ని నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా వుందా;

(ఇ) పనులు ఎప్పటిలోగా ప్రారంభమవుతాయి?

**రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి.జీవన్‌రెడ్డి) :**

(అ) లేదండి.

(ఆ&ఇ) ప్రస్తుతం మంత్రిత్వశాఖలో అలాంటి ప్రతిపాదన ఏదీ పెండింగులో లేదు. జాతీయ రహదారుల విభాగం నుండి సదరు అతిథి గృహాలను స్వాధీనం చేసుకునే విషయంలో ఒక నిర్ణయం తీసుకున్న మీదట, సదరు పటాన్ చెరువు అతిథి గృహం నిర్మాణం, నిర్వహణ పరిశీలించగలం.

(శ్రీ ఆర్.సత్యనారాయణనుంచి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీకు ఇప్పుడే గుర్తుకు వచ్చిందా? Please take your seat. You are not following rules. మెదక్ జిల్లా పెన్షన్ల గురించి మీకు ఇప్పుడు గుర్తుకు వచ్చింది. ఇందాక మీరు ప్రశ్న అడగలేదు. అందరూ మాట్లాడారు కదా. Please take your seat. అంతా అయిపోయిన తరువాత టైము కావాలంటే ఎలా? సత్యనారాయణ, you are an educated man representing the Graduates' Constituency. Is it the way? The whole question was devoted 45 minutes. Please take your seat. Nothing will go on record. You have not given name.

శ్రీ వి.భూపాల్‌రెడ్డి : అధ్యక్షా, అక్కడ ఉన్న అతిథి గృహం 1889 లో నిర్మాణం చేసారు. అధి శిథిలావస్థలో ఉండడం వలన 10 సంవత్సరాల నుంచి అది వాడకం లో లేదు. ముఖ్యంగా రెండు మునిసిపాలిటీల మధ్యన ఈ అతిథి గృహం ఉంది కనుక చాలా మంది అతిధులు అక్కడకు వస్తుంటారు. అంతే కాకుండా గవర్నమెంటు స్కీమ్స్ ను ఇన్స్‌పెక్టు చేయడానికి ప్రభుత్వం కూడా చాలా మందిని అక్కడకు తీసుకు వచ్చి చూపించడం జరుగుతుంది. దానిలో ఎక్కడ కూడా కూర్చునే స్థలం లేదు. ప్రభుత్వ బిల్డింగ్‌లు రెండు మాత్రమే ఉన్నాయి. ఒకటి ఈ అతిథి గృహం, రెండవది ఆసుపత్రి. ఈ రెండు బిల్డింగ్‌లు శిథిలావస్థలో ఉన్నందున నేను రెండింటిని గురించి రిప్రజెంట్ చేయడం జరిగింది. నేను మంత్రి గారిని కోరేదేమంటే, 45 బిల్డింగ్‌లను టేకప్ చేయాలని ఇంతకు ముందు జీ.ఓ. కూడా ఇవ్వడం జరిగింది. దాని ఆధారంగా ఈ బిల్డింగుల నిర్మాణం చేస్తే ఆ ప్రాంతం లో ఉన్నప్రజలు చాలా సంతోషపడతారు. అక్కడి ప్రజలు చాలా ఆవేదన చెందుతున్నారు. పటాన్ చేరువు నుంచి ముగ్గురు MLA లు ఎన్నికైనారు. ఇప్పుడు మీరు MLC గా ఎన్నికైనారు. కొత్తది కట్టడం లేదు దాన్ని సరి చేయలేక పోతున్నారని వారు ఆవేదన చెందుతున్నారు. ప్రజలేమంటున్నారంటే కొంత పబ్లిక్ కంట్రిబ్యూషన్ చేస్తాము కానీ మీరు మాత్రం దాన్ని కట్టించాలని ప్రెజర్ చేస్తున్నారు. దయచేసి మంత్రిగారు దీని మీద చెప్పవలసిందిగా కోరుచున్నాను.
ఉ.11.30

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, నేషనల్ హైవేస్ అథారిటీ ఆధ్వర్యంలో ప్రస్తుతం నిర్వహించబడుతున్న అతిథిగృహాల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని వాళ్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. అయితే ఈ నిర్వహణ బదలాయింపు విషయంలో గ్యాప్ రావడంతో కొంత జాప్యం జరుగుతోంది. అతిథి గృహాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే విషయంలో సమస్య లేదు, కాని తీసుకున్న తర్వాత వాటిని సక్రమంగా నిర్వహించవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉంటుంది. ఇప్పుడు మనం ఫైనాన్షియల్ ఇయర్ మధ్యలో ఉన్నాము, కాబట్టి వెంటనే దానిపై నిర్ణయం తీసుకోలేము. ఈ విషయంలో నిర్ణయం తీసుకున్న తర్వాత, మొట్టమొదట గౌ.సభ్యులు చెప్పిన పటాన్‌చెర్వు అతిథి గృహానికే ప్రాధాన్యం ఇచ్చి మన ఆధీనంలోకి తీసుకుని, వాటికి గౌ.సభ్యులు చెప్పినట్లుగా మరమ్మతులు గాని, పునర్నిర్మాణం చేయడం గాని జరుగుతుంది.

శ్రీ జి. వెంకట రమణ రెడ్డి (వరంగల్): అధ్యక్షా, వరంగల్‌లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ ఎప్పుడో నైజాం కాలంలో కట్టింది. ఇప్పుడు అది శిథిలావస్థకు చేరుకున్నందు వల్ల మీ వంటి వి.ఐ.పి.లు ఎవరైనా వస్తే ఉండటానికి సరైన వసతి లేదు. కాబట్టి వరంగల్‌లోని హన్మకొండ దగ్గర ఉన్న గెస్ట్ హౌజ్‌ను ఎప్పటిలోగా పున : నిర్మిస్తారు? అలాగే వరంగల్ జిల్లాలోని పరకాలలో నిజాం కాలంలో కట్టిన గెస్ట్ హౌజ్ కూడా శిథిలావస్థకు చేరుకున్నది. దానికి కూడా మరమ్మతులు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఆలోచన చేస్తుందా? ఆ దిశగా, చర్యలు చేపట్టి, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆ గెస్ట్ హౌజ్‌ల్లో ఉండటానికి సౌకర్యం కల్పించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నేతి విద్యాసాగర్ : అధ్యక్షా, నల్గొండ జిల్లాలో గుండ్రాంపల్లి, నార్కెట్‌పల్లి మరియు నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్లు వద్ద నేషనల్ హైవే మీద ఉన్న గెస్ట్ హౌజ్‌లు దాదాపు పది సంవత్సరాల నుండి మరమ్మతులకు నోచుకోక, శిథిలావస్థకు చేరుకున్నాయి. నకిరేకల్లు గెస్ట్ హౌజ్‌కు చెందిన స్థలాన్ని ఆ చుట్టు ప్రక్కల ఊరు వాళ్లు ఆక్రమించుకుంటున్నారు. దాని స్థలం మీద ప్రభుత్వ కంట్రోలు లేకుండా పోతున్నది. ఆ స్థలాన్ని మీ కంట్రోలు పెట్టుకుని, సదరు గెస్ట్ హౌజ్‌లకు మరమ్మతులు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్): అధ్యక్షా, జిల్లాల్లోని గెస్ట్ హౌజ్‌ల నిర్వహణ బాధ్యతలను రోడ్స్ అండ్ బిల్డింగ్స్ శాఖ చూస్తోంది. నేను ఎమ్.ఎల్.సి. అయిన తరువాత నుండి రెండు మూడు సార్లు గెస్ట్ హౌజ్‌ల్లో ఉండటం జరిగింది. కాని వాటి నిర్వహణ చాలా అధ్వాన్నంగా ఉంటోంది. దోమలు విపరీతంగా ఉంటున్నాయి. లేని గెస్ట్ హౌజ్‌లు ఎలాగూ లేవు. కనీసం ఉన్న గెస్ట్ హౌజ్‌ల్ని అయిన సక్రమంగా నిర్వహిస్తే బాగుంటుంది. ఇందాక సభ్యులు చెప్పినట్లు, నల్గొండ జిల్లా గుండ్రాంపల్లి దగ్గర ఉన్న గెస్ట్ హౌజ్ పూర్తిగా కూలిపోయింది. నేను స్వయంగా లోపలికి పోయి కూడా చూసి వచ్చాను. అదే విధంగా నిజామాబాద్‌లో కొత్తగా గెస్ట్ హౌజ్ కట్టారు. అక్కడ ఉన్న బాత్‌రూమ్‌లో కాలు పెడితే జారిపోతున్నది. నేను స్వయంగా అనుభవించాను. మినిస్టర్స్, స్పీకర్ కూడా అక్కడ బస చేస్తుంటారు. నిర్వహణ బాగాలేదు. కాబట్టి కొంత డబ్బు కేటాయించి, రూముల్లో టవల్స్, సబ్బు, వంటి ఏర్పాటు చేసి, రెగ్యులర్‌గా నిర్వహిస్తే బాగుంటుంది. ఆ విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రశ్న నేషనల్ హైవేస్ మీద ఉండే గెస్ట్ హౌజ్‌లకు సంబంధించినది. అయితే ఈ గెస్ట్‌హౌజ్‌లను ఇప్పటి వరకు పర్యవేక్షిస్తున్న నేషనల్ హైవేస్ వారు వాటిని పర్యవేక్షించలేక, రాష్ట్ర ప్రభుత్వానికి వాటిని బదిలీ చేయాలనే ప్రతిపాదన తీసుకుని రావడం జరిగింది. వాటిని స్వీకరించడానికి అభ్యంతరం లేదు. కాని వాటిని తీసుకున్న తర్వాత గతంలో ఉన్న మాదిరిగా గెస్ట్ హౌజ్‌ల నిర్వహణ ఉండకూడదు, వాటికి కావలసిన మరమ్మతులు చేపట్టేందుకు, సక్రమంగా నిర్వహించేందుకు మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి కాబట్టి, వాటికి తగినన్ని నిధులు సమకూర్చవలసి ఉంటుంది. అయితే ప్రస్తుతం మనం ఆర్థిక సంవత్సరం మధ్యలో ఉన్నాము కాబట్టి, ప్రస్తుతం అది సాధ్యం కాదు. నిర్ణయం తీసుకునే వరకు మనం వేచి ఉందాం. Shortly, we will take a decision. నిర్ణయం తీసుకున్న తర్వాత తప్పకుండా ఎన్.హెచ్. అతిథి గృహాల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా కొంత మంది గౌరవ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని అతిథి గృహాల గురించి కొన్ని సూచనలు చేశారు. నిజామాబాద్‌లోని గెస్ట్ హౌజ్ గురించి గౌ.సభ్యులు మనవిచేశారు. నేను రెండు రోజుల క్రితమే నిజామాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా ఆ గెస్ట్ హౌజ్‌లో ఉన్నాను. అది బాగా ఉంది. మిగతా గెస్ట్ హౌజ్‌లకు మరమ్మతులు కావాలన్నారు. వాటి మీద దృష్టి పెడతాం.

శ్రీ బి. మోహన్ రెడ్డి : మినిస్టర్ కాబట్టి మీకు సూట్ నంబరు 1 ఇచ్చి ఉండి ఉంటారు. అది బాగానే ఉంటుంది. కాని నేను వేరే రూమ్‌లో ఉన్నాను. అక్కడ దోమలు ఎక్కువుగా ఉన్నాయి.

శ్రీ టి. జీవన్ రెడ్డి : నేను రెండు రోజుల క్రితమే నిజామాబాద్ జిల్లా పర్యటించి వచ్చాను. నేను ఉన్న సూట్ బాగానే ఉంది. మిగిలిన రూముల విషయమై తప్పకుండా దృష్టి పెడతాము. అదే విధంగా నకిరేకల్లు, హన్మకొండ, పరకాల గెస్ట్ హౌజ్‌ల విషయమై తప్పకుండా దృష్టి పెడతాం.

## ప్రకాశం జిల్లా, పాకాల గ్రామానికి ప్రజా రవాణా సౌకర్యం

ప్రశ్న నెం.59(339)

సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి(ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు), బాల సుబ్రమణ్యం విటపు – గౌ.రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

(అ) సింగరాయికొండ బస్సు స్టేషన్ నుండి ప్రకాశం జిల్లా పాకాల గ్రామానికి ఆర్.టి.సి. బస్సులు నడుస్తున్నాయా?

(ఆ) పాకాల గ్రామ జనాభా 10 వేలకు మించి వున్న విషయం, సుమారు 30 ఆటో రిక్షాలను ఓవర్-లోడ్ ప్రయాణికులతో నడుపుతున్న విషయం వాస్తవమేనా?

(ఇ) లాభదాయ రూటయిన పాకాలకు బస్సులను నడిపే ప్రతిపాదన ఏదైనా ఉందా?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ) :**

(అ) లేదండీ

(ఆ) పాకాల గ్రామం జనాభా సుమారు 10 వేలు వుంటుందని సమాచారం. 30 ఆటోలు, 3 ప్రయివేటు బస్సులు పాకాలకు నడుస్తున్నాయి.

(ఇ) సింగరాయకొండ --పాకాల ఒక జాతీయం చేసిన రూటు కాదు. ఈ రూటులో ఒక పథకాన్ని ప్రకటించడానికి చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, పరకాల మా ఊరు. పది సంవత్సరాలనాడు ఆర్టీసి ఆ గ్రామానికి ఆర్టీసి బస్సు వేసింది. సింగరాయకొండ డిపో నుండి అయిదు గ్రామాలకు ఆ రకంగా బస్సులు వేశారు. అయితే ప్రయివేట్ బస్సు ఆపరేటర్స్‌తో కుమ్మక్కై, మరల వాటిని విత్‌డ్రా చేసుకున్నారు. అయితే ప్రయవేట్ బస్సు ఆపరేటర్లు తమ ఇష్టం వచ్చినట్లు నడుపుతున్నారు. వారికి కోపం వస్తే బస్సుల్ని మధ్యలోనే ఆపేసి, ప్రయాణికుల్ని చాలా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కాబట్టి దయచేసి వెంటనే ఒంగోలు-సింగరాయ కొండ, కందుకూరు మధ్యలో కట్ సర్వీసు కింద పాకాల గ్రామానికి కనీసం నాలుగు ట్రిప్పులైనా వేయండి. ప్రయివేట్ బస్సు ఆపరేటర్ల లీజు పీరియడ్ ఒక నెలలో అయిపోవస్తోంది. అది బాగా లాభం వచ్చే రూట్. రోడ్డు బాగా ఉంది. ఆ రూట్‌లో ప్రతి రోజు నాలుగు వేల మంది ప్రయాణం చేస్తుంటారు. ఎక్కువ దూరం కూడా లేదు. కేవలం ఆరు కిలో మీటర్లే. Sea shore. అటువంటి గ్రామానికి ఆర్టీసి బస్సు వేయకపోవడం సిగ్గుచేటు. దయచేసి మంత్రిగారు వెంటనే పాకాల గ్రామానికి ఆర్టీసి బస్సులు వేయించవలసిందిగా కోరుతున్నాను.

ఉ.11.40

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, జనరల్‌గా ఈ రాష్ట్రంలో బస్సు రూట్లను నేషనలైజ్ చేసినప్పటి నుంచీ బిలో 8 కి.మీ. రూట్లన్నీ కూడా సాధ్యమైనంత వరకూ అక్కడ ప్రైవేటు రూట్లకు ఇవ్వడం జరుగుతోంది. 8 కి.మీ. కంటే తక్కువ దూరం వున్నపుడు అక్కడ ఆర్.టి.సి. బస్సులను తిప్పరు. అంత కంటే ఎక్కువ దూరం వుంటేనే ఆర్‌టిసి బస్సులను తిప్పుతారు. అందువల్ల ఆర్ టి సి వారు ప్రైవేటు వారితో కుమ్మక్కయి చేస్తున్నారనే పరిస్థితి లేదు. సింగరాయకొండ – పాకాల మధ్య 7.5 కి.మీ. దూరం వుంది. 8 కి.మీ. లేదు కాబట్టి ఆర్ టి సి తీసుకోలేదు. గౌరవ సభ్యులు తమ గ్రామానికి బస్సు కావాలని అడిగితే ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుంది. ఇది రాష్ట్రం మొత్తం మీద వున్న పాలసీ.

శ్రీ డి. రామిరెడ్డి : మా ఊరికి ఆర్.టి.సి. బస్సు కావాలి, ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : తప్పకుండా పరిశీలిస్తాము.

## విశాఖపట్టణం జిల్లాలోని మత్స్యకారులకు రక్షిత త్రాగునీరు

ప్రశ్న నెం.60(279)

శ్రీమతి రేపు రత్నకుమారి – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) విశాఖపట్నం జిల్లాలోని గంగవరం, దిబ్బలపాలెం, పల్లెపాలెం వంటి మత్స్యకారుల గ్రామాలలో తీవ్ర త్రాగునీటి సమస్య వుందనే విషయం వాస్తవమేనా ?

(ఆ) సదరు గ్రామాలకు రక్షిత త్రాగునీటిని సరఫరా చేయాలనే ప్రతిపాదన ఏదైనా వుందా ?

(ఇ) అయితే ఎప్పటిలోగా పనులు ప్రారంభించి పూర్తి చేస్తారు ?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ( శ్రీ కోనేరు రంగారావు)**

(అ) లేదండి

(ఆ) సదరు మూడు గ్రామాలకు రక్షిత త్రాగునీటిని సరఫరా చేయడం కోసం బిఎస్‌యుటి ప్రాజక్టు క్రింద ప్రతిపాదనలను ప్రారంభించడం జరిగింది.

(ఇ) గంగవరం, పల్లెపాలెం గ్రామాల పనులు ఆరు నెలలలో పూర్తవుతాయని ఆశించడమయింది. శ్రీనగర్, ఎతపాలెం ప్రాంతాలలో ఇది వరకే పనులు ప్రారంభమయ్యాయి. దిబ్బపాలెం ప్రజలను వేరే ప్రాంతానికి తరలించవలసి వుంది. 80 శాతం పనులు పూర్తి అయ్యాయి.

శ్రీమతి రేపు రత్నకుమారి : అధ్యక్షా, మత్స్యకారు గ్రామాలకు సంబంధించి, ఈ 3, 4 గ్రామాలే కాకుండా కోస్టల్ ఏరియా అంతా కూడా శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకూ వున్న మత్స్యకారు గ్రామాలలో మంచినీటి కొరత తీవ్రంగా వుంది. వేసవి కాలంలో ఈ సమస్య ఇంకా ఎక్కువగా వుంటుంది. అదే కాకుండా కాకినాడ నుంచి విశాఖపట్నం వరకూ పరిశ్రమలను స్థాపించడం వల్ల భూగర్భ జలాలు అన్నీ కలుషితమవయ్యే అవకాశం వుంది. మత్స్యకార గ్రామాలు అన్నిటికీ మంచినీటి సౌకర్యాలను కల్పించి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే కాకుండా ఈ మత్సకార గ్రామాలలో

శానిటేషన్ వంటి మౌలిక సదుపాయాలు లేవు కాబట్టి అటువంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, ఈ 3 గ్రామాలలో మంచినీటి సమస్య లేదు. వారికి అనేక రకాలుగా పైప్‌లైన్స్ ద్వారా కాని, బోర్‌వెల్స్ ద్వారా కాని, ఓపెన్ వెల్స్ ద్వారా కాని, మంచినీటిని ఇస్తున్నాము. ఈ సమస్య పరిష్కారం కోసం ఎ.పి.ఎస్.పి., జె.ఎన్.ఎన్.ఆర్.యు.ఎం. స్కీమ్స్ క్రింద మంచినీటి సరఫరాకు ప్రతిపాదనలు మంజూరయ్యాయి, పనులు జరుగుతున్నాయి. ఇంకా మిగిలిన చోట్ల పనులు పూర్తి చేయడానికి ఆలోచిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అట్లాగే సముద్ర తీరం పొడవునా వున్న మత్స్యకార గ్రామాల విషయంలో, ఏ ప్రాంతంలో వుంటే, ఆ ప్రాంతంలో వుండే గ్రామ పంచాయతీలు కాని, మునిసిపాలిటీలు కాని అనేకమైన స్కీముల క్రింద వారికి మంచినీటిని ఇచ్చి సమస్యను పరిష్కారం చేయడానికి కావలసిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపుతున్నారు, వాటిని మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. మంచి నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేకమైన ప్రాధాన్యతను ప్రభుత్వం ఇచ్చింది. దానికి కావలసిన వనరులు వున్నాయని కూడా గౌరవ సభ్యురాలికి మనవి చేస్తున్నాను.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

### జాతీయ మరియు సహకార బ్యాంకుల ద్వారా రైతులకు రుణాల మంజూరు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.60-ఎ(5-డి)

డా.రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు)- గౌరవనీయులైన వ్యవసాయ శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

(అ) వ్యవసాయ భూములు వున్న రైతులతో సమానంగా కౌలు రైతులకు జాతీయ బ్యాంకులు, సహకార బ్యాంకుల ద్వారా రుణాలను మంజూరు చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

(ఆ) 2007-08 సంవత్సరానికి, కౌలు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేయడమవుతుందా ?

**వ్యవసాయ శాఖా మంత్రి ( శ్రీ ఎస్.రఘువీరా రెడ్డి )**

(అ) గత మూడు సంవత్సరాలుగా, రైతు మిత్ర గ్రూపుల ద్వారా కౌలు రైతులకు బ్యాంకులు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయి.

(ఆ) అవునండీ

డా. రాయపాటి శ్రీనివాస్ ః అధ్యక్షా, గ్రామాలలో వ్యవసాయం చేసుకుంటున్న కౌలు రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల నుంచి హెచ్చు వడ్డీలకు అప్పులు తెచ్చుకుని వ్యవసాయం చేసుకుంటున్న సందర్భంలో ఆర్థిక పరమైన ఇబ్బందులు కలిగి ఆత్మహత్యలు చేసుకుంటున్న సందర్భంగా బ్యాంకుల ద్వారా కౌలు రైతులకు రుణాలను ఇప్పించే సౌకర్యాన్ని ఈ ప్రభుత్వం కల్పించింది. మంత్రి గారు చెప్పినట్లుగా 3 సంవత్సరాల నుంచి అయితే అంత పెద్ద మొత్తంలో రుణాలను ఇచ్చిన సందర్భం లేదని నా అభిప్రాయం.

ఈ సంవత్సరమైతే, 2007-08 సంవత్సరంలో బ్యాంకులు కొంత మేరకు ముందుకు వచ్చాయని తెలిసింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తూ వుంటాయి. అటువంటప్పుడు పొలం ఎవరి పేరు మీద వుందో, ఆ ఓనర్‌కు పరిహారాన్ని ఇస్తారు. కౌలు రైతు అటువంటి సందర్భాలలో ఇబ్బంది పడే పరిస్థితి వుంది. గుంటూరు జిల్లాలో ఓగ్ని ఎఫెక్ట్ అయినపుడు రు.18 కోట్లు ఇన్సూరెన్స్ అమౌంట్ రావడం జరిగింది. వ్యవసాయం వాస్తవంగా చేస్తున్న వ్యవసాయ దారులకు నష్టపరిహారాన్ని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని, మరింతగా జాతీయ బాంకులు కాని కోపరేటివ్ బ్యాంకులు కాని, కౌలు రైతులను ఆదుకొనే విధంగా కావలసిన ఋణ సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఇది ఒక ప్రధానమైన అంశం. ఆంధ్ర రాష్ట్రంలో 1.15 కోట్ల నుంచి 1.20 కోట్ల వరకూ రైతు కుటుంబాలు వున్నాయి. అందులో దాదాపుగా 22 నుంచి 23 లక్షల వరకూ కౌలు రైతులు వున్నారు. గౌరవ సభ్యులు శ్రీనివాస్ గారు చెప్పినట్లుగా వారికి బ్యాంకుల ద్వారా ఋణ సౌకర్యం పొందే అవకాశం లేకపోయినందువల్ల బయట నుంచి అధిక వడ్డీలకు అప్పులను పొందే పరిస్థితి వుంది. దానిని గమనించి ఈ కౌలు రైతులకు అప్పులు ఇప్పించాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఎస్ ఎల్ బి సి లో బ్యాంకు అధికారులతో మాట్లాడారు.

రిజర్వ్ బ్యాంకు అధికారులతో కూడా మాట్లాడారు. కాని వారికి నేరుగా ఋణాలు ఇచ్చేందుకు మనకు వున్న చట్టాలు సరిపోవు. కారణం, ఏ కౌలు రైతుకూ రిటెన్ అగ్రిమెంట్ లేదు. ఏ రికార్డులలోనూ ఇతను టెనెంట్ అని చెప్పడానికి అవకాశం లేదు. భూమి గల ఆసామికి ఆ విధంగా వ్రాయాలంటే భూమి భద్రత కొరవడుతుందని భయం. అందుకోసం మధ్యే మార్గంగా గల అవకాశాలను గురించి ఆలోచించి మన రాష్ట్రంలో వున్న 2 లక్షల రైతు మిత్ర గ్రూపులలో టెనెంట్ ఫార్మర్స్ ఎవరైతే వున్నారో, వారి ద్వారా ఇప్పించే ప్రయత్నం ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 2004-05 లో చేసాము. రైతు మిత్ర గ్రూపులలో ఎవరైతే టెనెంట్ ఫార్మర్స్ వున్నారో, వారిలో 7,200 మందికి మేము వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఇప్పించ గలిగాము. మాకు వచ్చిన ఫీడ్ బ్యాక్, చాలా మంది ఎవరైతే భూమి పొంది వున్నారో, వారూ, టెనెంట్ ఫార్మర్లూ కలసి వున్న గ్రూప్‌లలో ఈ భూమి వున్న వారు ష్యూరిటీ ఇవ్వడానికి ఒప్పుకోవడం లేదు.

ఈ గ్రూప్‌లలో భూమి వున్న వారు, భూమి లేని వారు, అప్పు తీసుకున్న వారు, అప్పు తీసుకోని వారు – ఇట్లా అనేక రకాలుగా వున్నారు. బ్యాంకులు ఏమి రిక్వెస్ట్ చేసాయంటే, హోమోజినస్ గ్రూప్‌లను తయారు చేయండి ఈ టెనెంట్స్‌తో, తద్వారా ఈ టెనెంట్ ఫార్మర్స్‌కు సహాయం చేస్తామని చెప్పారు. గుంటూరు, కృష్ణా, ఈస్ట్, వెస్ట్ గోదావరిలలో టెనెంట్ ఫార్మర్స్ మరీ ఎక్కువగా వున్నారు. కొన్ని చోట్ల 60, 70 శాతం టెనెంట్ ఫార్మర్స్ వున్నారు. అక్కడ ప్రత్యేకమైన గ్రూప్స్‌ను ఏర్పాటు చేయమని చెప్పాము. ఇప్పటికి 10000 గ్రూప్స్ ఆ 3 జిల్లాలలో ఏర్పాటయ్యాయి.

దాని ఫలితంగానే 2005-06లో 49000 మంది టెనెంట్ ఫార్మర్స్‌కు అప్పులు ఇప్పించగలిగాము. ఆ విధంగా ప్రతి సంవత్సరమూ ఇప్పిస్తూ, ఇంతవరకూ 1.10 లక్షల మంది టెనెంట్ ఫార్మర్స్‌కు అప్పులు ఇప్పించగలిగాము. వారి సంఖ్య అయితే 23, 25 లక్షల మంది వున్నారు. వారికి అప్పులను ఇప్పించవలసిన అవసరం వుంది. టెనెంట్ ఫార్మర్స్‌కు బ్యాంకుల ద్వారా అప్పులు ఇప్పించిన ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమేనని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను.

ఉ. 11.50

అందరికి ఇప్పించగల్గుతామా అంటే అది లేదు. 1994-95 సంవత్సరంలో దాదాపు 56 లక్షల మంది ఆనాటికి అప్పులు పొంది ఉన్న రైతులు ఉన్నారు. Forget about tenant farmers. ఆ పది సంవత్సరాల తరువాత 2003-04వ సంవత్సరం తీసుకొంటే ఆ సంఖ్య 59 లక్షలు పెరిగింది. కేవలం మూడు లక్షల మంది కొత్త రైతులకు మాత్రమే ఇప్పించగల్గితే, ఇప్పుడు ఈ మూడు సంవత్సరాల్లో ఆ సంఖ్య 89 లక్షలకు పెంచగలిగాము. 30 లక్షల మంది కొత్త రైతులకు బ్యాంకుల నుండి అప్పులు ఇప్పించగలిగాము. కేవలం 2003-04 సంవత్సరంలో 9వేల కోట్ల రూపాయలు మాత్రమే అప్పులు బ్యాంకు నుండి ఇప్పిస్తే ఈనాడు 22 వేలకోట్ల రూపాయలు బ్యాంకుల నుండి అప్పు ఇప్పించగల్గుతున్నాము. 14% నుండి 7 శాతానికి, కో ఆపరేటీవ్ బ్యాంకులో 11 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం జరిగింది. రాబోయే రోజుల్లో కౌలు రైతుదారులందరికి ఇప్పించగల్గుతాము. శ్రీనివాస్ గారుచెప్పినట్లు ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వ సహాయాలు వస్తాయి.. ఇన్స్యూరెన్స్ లాగా ఇన్‌పుట్ సబ్సిడీ రెగ్యులర్ సబ్సిడితో విత్తనాలు వచ్చినప్పుడు కౌలు రైతులకు నేరుగా ఇవ్వడానికి చట్టపరంగా ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. జయతీఘోష్ గారు కూడా రికమండేషన్స్ చేశారు. వివిధ రాష్ట్రాల్లో ఏమి జరుగుతోందో కూడా పరిశీలిస్తున్నాము.

## వర్షాలకు పాడైన రోడ్ల మరమ్మత్తు గురించి

ప్రశ్న నెం.60-బి(4-సి).

60-B

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
3వ సమావేశం

స్వల్పవ్యవధి ప్రశ్న నెం. 4-సి                                    శ్రీ బి.మోహన్ రెడ్డి,
ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

ఎ) ఇటీవల కురిసిన వర్షాలవల్ల రాష్ట్రంలోని రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్న విషయం వాస్తవమేనా ;

బి) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ టి. జీవన్ రెడ్డి)

సమాధానం

ఎ) అవునండి.

బి) మొదట, వాహనాలు రాకపోకలు సాగించడానికి వీలుగా యుద్ధప్రాతిపదికపై అవసరమైన పునరుద్ధరణ పనులను చేపట్టడమయింది. గుంతలను పూడ్చడం, వంతెనలు, కల్వర్టులకు మరమ్మతులు, దెబ్బతిన్న రోడ్డు పైభాగాలకు మరమ్మతులు వంటి ఇతర తుఫాను/వరద నష్ట మరమ్మతు పనులను చేపట్టడమయింది. ఈ పనులు జరుగుతున్నాయి. కేంద్రప్రభుత్వం నుండి గ్రాంటు అందడం పెండింగులో ఉండగా, రాష్ట్ర బడ్జెటు క్రింద వరద నష్ట మరమ్మతు పనులన్నింటినీ చేపట్టడానికి ఇప్పటికే ఆదేశాలు జారీచేయడమయింది.

(పై సమాధానం గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ టి. జీవన్ రెడ్డి గారి ఆమోదం పొందింది)

టి ఆర్ & బి శాఖ, యు. ఓ. నోటు నెం.16675/ఆర్.1 (2)/2007-2,
తేది: 14 -11-2007.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, నారాయణఖేడ్-కర్నూలు జిల్లాల రహదారులు పాడైపోయాయి. రవాణా చేసే పరిస్థితుల్లో లేవు. పెద్ద పెద్ద బొందలు పడ్డాయి. ఈ ఒక్క ప్రాంతమే కాకుండా చాలా చోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. రోడ్లు మంచిగా ఉంటేనే అభివృద్ధి కనిపిస్తుంది. రోడ్ల మరమ్మత్తులు త్వరగా చేయాలని కోరుతున్నాను.

MR. CHAIRMAN: The House is adjourned for ten minutes for Tea Break.

(The House adjourned for Tea Break at 11.55 a.m.)

తేనీటి విరామానంతరం సభ మధ్యాహ్నం 12. 16 గంటలకు తిరిగి సమావేశమయింది.
(గౌరవ ఛైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

## లఘుచర్చ

## స్థానిక సంస్థల పనితీరు గురించి చర్చ మరియు మంత్రిగారి జవాబు

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్: సార్, 1835లో సర్ చార్లెస్ మెట్‌కాఫ్ అని ప్రొవిజనల్ గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా వుండే వారు. ఆయన మన ఇండియన్ విలేజెస్‌లో వున్న కమ్యూనిటీ సిస్టం చూసి వాటిని లిటిల్ రిపబ్లిక్‌గా అభివర్ణించారు. అటువంటి సిస్టం రానురాను, కాలక్రమేణా వీక్ అయిపోయి వాటికి అమెండ్ మెంట్స్ తీసుకొచ్చే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా మన లోకల్ బాడీలకు రాజ్యాంగంలోని 73, 74 సవరణల ద్వారా తిరిగి వాటికి సత్తువ చేకూర్చాలని అనుకున్నాము. కాని దురదృష్టవశాత్తూ అది ఎందుకో జరగలేదు. అది మీకు తెలుసు. ఆ తరువాత గవర్నమెంట్స్ ఎన్ని వచ్చినా త్రీ ఎఫ్స్ అంటే ఫంక్షన్స్, ఫండ్స్ అండ్ ఫంక్షనరీస్‌ను స్థానిక సంస్థలకు బదలాయించాలన్న స్పిరిట్ ఏదైతే వుందో ఈ 73, 74 రాజ్యాంగ సవరణల విషయం అట్లాగే వుడిపోయింది తప్ప ట్రూ స్పిరిట్‌లో ఇంప్లిమెంట్ కాలేదు. అలాగే ఏవైతే 17 జీవోలు ప్రీవియస్ గవర్నమెంట్ ఇచ్చిందో వాటి ద్వారా కేవలం స్థానిక సంస్థలకు రెవ్యూ పవర్స్ ఇచ్చిందే తప్ప నిజమైన పవర్స్ వాటికి ఎప్పుడూ ఇవ్వలేదు. ఈ కారణాల వల్ల మనం చూస్తున్నాము. స్థానిక సంస్థల తరఫున ఎన్నికైన సర్పంచులు కాని, ఎంపీటీసీలు కాని రోడ్లమీదికెక్కి మాకు అధికారాలు కావాలని ఎప్పుడూ ఆందోళనలు, ఉద్యమాలు చేస్తున్న సందర్భాలున్నాయి. ఇది చాలా శోచనీయం. దాదాపుగా చాలా రాష్ట్రాలు అంటే దాదాపు 60, 70 శాతం రాష్ట్రాలు చాలా వరకు అధికారాలు ట్రాన్స్‌ఫర్ చేశాయి కాని మన దగ్గర జరగలేదు. అంటే I am not finding fault with the previous government or present government. దురదృష్టవశాత్తూ లోకల్ బాడీస్ రెప్రజెంటేటివ్స్‌ను మనమే ఎన్నుకొని, స్థానిక సంస్థలను రాజ్యాంగ సవరణల ద్వారా బలోపేతం చేద్దామని మనమే అనుకొని మనం చేసుకున్న రాజ్యాంగ సవరణలను మనమే గౌరవించని పరిస్థితి మన రాష్ట్రంలోనూ, మన దేశంలోనూ ఏర్పడడం శోచనీయం. రీసెంట్‌గా మణిశంకర్ అయ్యర్ గారు సాక్షాత్తూ చీఫ్ మినిస్టర్ గారితో ఒక ఎం ఒ యు చేసుకున్నారు. ఆ సందర్భంలో everybody held a historical moment. అట్లాగే అప్పుడు ఆ ఎంఓయును కారల్ మార్క్స్, ఎంజిల్స్‌కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టోతో సమానంగా పోల్చారు. అది జరిగి కూడా దాదాపు వనియర్ అయ్యింది. రీసెంట్‌గా మణిశంకర్ అయ్యర్ గారు మరల ఇక్కడికి వచ్చినప్పుడు ఒక కాన్ఫరెన్స్‌లో తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పది అంశాలు ఏవైతే మీరు ఇన్ ప్రిన్సిపుల్ అగ్రీ అయ్యారో అవి కూడా ఇంతవరకు ట్రాన్స్‌ఫర్ చెయ్యలేదు. ఏదైతే అధికారాలు బదలాయించాలన్న థీమ్ వుందో అది అమలు కాకపోవడం చాలా బాధాకరమైన విషయం అని మణిశంకర్ అయ్యర్ గారు అన్నట్లుగా మేము వార్తాపత్రికలలో చూశాము. అయితే ఆ పర్టికులర్ కాన్ఫరెన్స్‌కు మేము అటెండ్ కాలేదు కాని పేపర్లలో చూశాము.

మ.12.20

రాజ్యాంగంలో పదకొండవ షెడ్యూల్‌లో పొందుపరచిన 29 అంశాలు స్థానిక సంస్థలకు బదిలీ చేయాలని ఉంది. లేదంటే గాంధీగారు కన్న కలలు, రాజీవ్‌గాంధీ కన్న కలలు కల్లలుగా అయిపోతాయనే ప్రమాదం ఉంది. ఇప్పటికి మూడున్నర సంవత్సరాలు గడచిపోయింది. కమిట్‌మెంట్ ఉంది. చెప్పిన దానికి కట్టుబడ్డామన్నారు. తక్షణం అగ్రీ అయిన పది అంశాలు అయినా వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయవలసిన అవసరం

ఉంది. పంచాయితీరాజ్‌లో ఒక ఫైనాన్సు కమీషన్‌ను తీసుకున్నారు. సెంట్రల్‌లో 12వ ఫైనాన్సు కమీషనర్ రికమండ్ చేసిన వాటిని యధాతధంగా చేస్తున్నారు. మన ఫైనాన్సు కమీషన్ వారు రు.1150 కోట్లు స్థానిక సంస్థల అవసరాలకనుగుణంగా అధ్యయనం చేసి రికమండేషన్ చేస్తే లోకల్ బాడీస్ కు రు.200 కోట్లు, మున్సిపాలిటీలకు రు.100 కోట్లు ఇచ్చారు. రికమండేషన్సు యధాతధంగా ఇంప్లిమెంట్ చేయడం లేదు. ఇది స్టాచ్యుటరీ బాడీ. పంచాయితీరాజ్‌లో ఉన్న ఫైనాన్సు కమీషన్‌ను యాజ్‌టీజ్‌గా ఇంప్లిమెంట్ చేయకుండా గ్రూప్ ఆఫ్ సెక్రటరీస్‌కు రిఫర్ చేస్తున్నారు. వారి రికమండేషన్సు ఇచ్చినా , వాటి ఆధారంగా మీరు అలకేషన్ చేయకుండా , ఫైనాన్సు కమీషన్ ఎందుకు పెట్టినట్లో మంత్రిగారు జవాబివ్వాలి. సెంట్రల్ ఫైనాన్సు కమీషన్ రికమండేషన్సు ఎలా ఇంప్లిమెంట్ చేస్తున్నారో , వాటిని యాజ్‌టీజ్‌గా ఇంప్లిమెంట్ చేయాలని కోరుతున్నాను. నిన్న, మొన్న సభలో మైన్స్ మినిస్టరుగారు రు.600 కోట్లు సీనరేజ్ ఫండ్ కలెక్ట్ అయిందని అది గవర్నమెంట్ కన్‌సాలిడేట్ ఫండ్‌కు పంపించామని, ఎంత ఇచ్చారో తెలియదని అన్నారు. మంత్రిగారు రు.85 కోట్లు మాకు వచ్చాయని, మిగిలిన వాటి గురించి తెలియదన్నారు. సిఎజి అబ్జక్షన్ వల్ల డైరెక్ట్‌గా స్థానిక సంస్థలకు ఈ నిధులు కేటాయించడం లేదని అన్నారు. మైన్స్ అండ్ మినరల్ యాక్ట్ ద్వారా కలెక్ట్ చేసే సెస్ రాయల్టీ కన్‌సాలిడేట్ ఫండ్‌కు పోవాలి తప్ప స్థానిక సంస్థలకు పోదనేది వారి అబ్జక్షన్. సేల్స్‌టాక్స్, కమర్షియల్ టాక్స్‌లు కలెక్ట్ చేసి ఎవరికి పంపిస్తున్నారు? ఈ డబ్బు స్థానిక సంస్థలకు పంపుతామని క్లారిఫికేషన్ ఇస్తే సిఎజి అబ్జక్షన్ ఉండదు. గత పది సంవత్సరాలుగా పరిశీలిస్తే ఈ గ్రామాలకు చెందవలసిన టాక్సు ఎప్పుడూ వంద శాతం చేరలేదు. స్థానిక సంస్థలకు డబ్బు ఇవ్వకపోతే అవి ఎలా అభివృద్ధి చెందుతాయి? దానికి చర్యలు తీసుకోవాలి. సిఎజికి గవర్నమెంట్ క్లారిఫై చేస్తే బాగుంటుంది. Government, if they clarify to C.A.G., definitely he will accept. కాబట్టి అది చాలా అవసరం . షెడ్యూల్డ్ ఏరియాలలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నార్మ్స్ ఉన్నాయి. పంచాయితీ రాజ్ యాక్ట్ కాకుండా పెసా యాక్ట్ ద్వారా అడిషనల్ పవర్స్ ఇవ్వాలని కేంద్రం చెబుతుంది. అయినా ఇవ్వలేదు. గిరిజన తండాలలో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఖమ్మం జిల్లాలో మూలగూడెం నేను వెళ్లాను. అక్కడ ఇప్పటికీ రోడ్సు, డ్రింకింగ్ వాటర్ లేవు. పేరుకు 2,3 పోల్సున్నాయి . కాని బల్బు లేదు. కాబట్టి గిరిజన తండాలను గ్రామపంచాయితీలుగా గుర్తించాలి. ఇప్పుడున్న 22 లక్షలు గ్రామ పంచాయితీలు ఉంటే, తండాలను కలిపితే ఇంకొక 26 వేల గ్రామ పంచాయితీలు పెరుగుతాయి. మిగిలిన వాటితో సమానంగా డెవలప్ కావడానికి అవకాశం ఉంటుంది. శాండ్ యొక్క పర్యవేక్షణ మైన్స్‌కు అప్పగించారు. సరైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, స్టాఫ్ లేరు కాబట్టి మైన్సు శాఖ నుండి డైరెక్ట్‌గా పంచాయితీరాజ్‌కు రెవిన్యూ వచ్చే పద్ధతిలో గతంలో జిఒ ఇచ్చారు. I don't know what has happened in between. ఏమి జరిగిందో తెలియదు కాని శాండ్‌ను తీసుకు వచ్చి మైన్సుకు అప్పచెప్పారు. అందువల్ల స్థానిక సంస్థలకు డైరెక్ట్‌గా వచ్చే డబ్బు కన్‌సాలిడేట్ ఫండ్‌కు చేరుతుంది. నేను మైనింగ్ మినిస్టరుగారిని వద్ద సెక్రటరీగా పని చేశాను. మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లో సరైన సిబ్బంది లేరు. క్యాబినెట్ డెసెషన్‌లో ప్రత్యేకంగా 158 మందిని రిక్రూట్ చేసుకున్నారు. జిల్లాలో ఒక ఎడి, నలుగురు లేక ఐదుగురు సిబ్బంది ఉంటారు. ఎవరైనా వస్తే పర్మిషన్సు ఇచ్చే పద్ధతి ఉంటుంది తప్ప ఊరు ఊరు తిరిగి రెగ్యులేట్ చేసే పద్ధతి ఆ శాఖ వారికి లేదు. మీరిచ్చిన 158 మంది సరిపోరు. పంచాయితీరాజ్ సంస్థలకు అప్పచెబితే స్థానిక సంస్థలకు ఆ కెపాసిటీ ఉంటుంది. దీనిని రీఎగ్జామిన్ చేయాలని కోరుతున్నాను. పారలల్ బాడీస్ స్థానిక సంస్థలు ప్లాన్స్‌గా ఉన్నాయనుకున్న రోజులలో డిఆర్‌డిఎ, ఐటిడిఎ, డిస్ట్రిక్ట్ వాటర్ మేనేజ్‌మెంట్ మొదలైన పారలల్ సంస్థలను పెట్టుకున్నారు. ఈరోజు సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే నిధులు ప్రతి స్కీమ్ ఈ సంస్థల నుండి ఇంప్లిమెంట్ అవుతుంది. కాని స్థానిక సంస్థలకు పోవడం లేదు. అది కరెక్ట్ కాదు. It is our responsibility. We have to strengthen these small local bodies. ఈ సంస్థలు పారలల్‌గా నడవడం లేదు. వీటికి

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. సపోర్టింగ్ స్టాఫ్ లేరు. వివిధ శాఖల నుండి ఆఫీసర్లను తీసుకొని డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. ఖర్చు పెడుతున్నారు. కొహెసివ్ స్ట్రక్చర్ కాదు. పంచాయితీలు, జెడ్‌పిలు ఉన్నప్పుడు వీటిని వెంటనే రద్దు చేయాలి. సంస్థలు సరైన పద్ధతిలో లేవు కాబట్టి అవినీతి పెరిగిపోయింది. కాబట్టి రిఫార్మ్స్ చేస్తామన్నారు. కాబట్టి వాటిని తీసివేసి డైరెక్ట్‌గా స్థానిక సంస్థలకు ఈ స్కీమ్స్ అన్నీ డైరెక్టుగా పోయే పద్ధతి ఉంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఫండ్సు ట్రాన్స్‌ఫర్ విషయంలో కర్నాటకలోని ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్ చాలా ఎఫెక్టివ్‌గా ఉంటుందని అందరికీ తెలుసు. రకరకాల ఫండ్సు ద్వారా 12వ ఫైనాన్సు కమీషన్ ద్వారా డైరెక్టుగా బ్యాంక్సు ద్వారా ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. పంచాయితీలకు, స్థానిక సంస్థలకు రెండు నుండి పద్నాలుగు రోజులలో ట్రాన్స్‌ఫర్ అయ్యే పద్ధతి ఉంది. హిమాచల్ ప్రదేశ్, హర్యానాలో లాగా ఇద్దరు పిల్లల నార్మ్‌ను తీసి వేశాయి. దాని వల్ల జండర్ డిస్క్రిమినేషన్ జరుగుతుంది.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డిః ఈ జనాభా చాలదన్న అభిప్రాయం వ్యక్తం పరుస్తున్నారు. మేము హైస్కూలులో చదివేటప్పుడు 3 కోట్ల ఆంధ్రులు, 30 కోట్ల భారతీయులని అన్నాము. ఈ రోజు 110 కోట్లు వచ్చింది. ఇన్ని లక్షల ఇళ్లు కడుతున్నా కూడా ఇంకా కంప్లైంట్సు వస్తున్నాయి. ఇంకా ఇళ్లు రాలేదనే పరిస్థితి ఉంది. అంటే దీనికి కారణం ఏమిటి? ప్రభుత్వం ఎన్నో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతుంది. అయినా కావలసిన సౌకర్యాలు కలుగచేయలేకపోతున్నాము. ఎందుకు? జనాభా పెరుగుదల వల్ల చాలా ఇబ్బందులున్నాయి. ఇప్పుడు చైనాను చూసి అప్రిషియేట్ చేస్తున్నారు. ఇది జనాభా సమస్య.

శ్రీ కె. దిలీప్ కుమార్ః చైనా మోడల్ అడాప్ట్ చేయండి. దీని గురించి డిబేట్ చేద్దాము. I have quoted examples of Himachal Pradesh and Haryana.
మ. 12.30

దానిని చూసి, అట్లాగే Government of India కూడా It has expressed its views. కన్సిడర్ చెయ్యమని చెప్పాము. It is up to you. ఇది డిబేటబుల్ అని ముందే అన్నాను. చైనా మాడల్ తీసుకోండి మీరు. స్థానిక సంస్థలకు రూరల్ బిజినెస్ కంపెనీలను చైనా క్రియేట్ చేసింది. బ్రహ్మాండమైన విధానాలతో పని చేస్తుంది చైనా. దానిని ఇక్కడ కూడా అప్లై చేయించండి. సిస్టమ్‌లో, రూరల్ ఎకానమీ నేషనల్ ఎకానమీతో ఇండికేట్ చేసిన పద్ధతిలో they called it 'Rural Business Hub.' ఆ పద్ధతిని మీరు అడాప్ట్ చేస్తే మనకు లాభం కలుగుతుందని అనుకుంటున్నాను. తరువాత, పి.యం గారు చెప్పారు. లోకల్ బాడీస్‌ను సరైన పద్ధతిలో ఎంపవర్ చెయ్యకపోతే వాళ్లకు ప్రాపర్‌గా ట్రెయిన్ చెయ్యకపోతే, ఈ మాడ్రన్ పద్ధతిలో ఎంపవర్‌మెంట్ లేకపోతే, కెపాసిటీ బిల్డింగ్ అనేది చెయ్యకపోతే, ఈ దేశాన్ని 2 డిస్టింక్ట్ జోన్స్‌గా మారుస్తామని అన్నారాయని. ఒక జోన్ ఏమో డెవలప్డ్ జోన్. మాడ్రన్ కాంపోజిట్ అండ్ ప్రాస్పరస్ సైడ్ అవుతుంది, ఇంకొక పక్క వెనుకబడిన ప్రాంతంగా మిగిలిపోయి దేశం రెండు ప్రాంతాలుగా విడిపోయే ప్రమాదం ఉందని అన్నారు. అందుకని ఈ పద్ధతిలో మీరు కెపాసిటీ బిల్డింగ్ చెయ్యాలి. ఈ గవర్నెన్స్ విలేజెస్‌కి వెళ్లే పద్ధతిని కూడా చూడాలి. కేబుల్ టాక్స్ అన్నారు. అది తీసుకెళ్లి కమర్షియల్ ట్యాక్స్‌కి అప్పజెప్పారు. దాని ద్వారా పంచాయతీలకు కాస్తో, కూస్తో ఆదాయం వచ్చేది. అది వాళ్లకే ఇస్తే ఫరవాలేదు. స్టాంప్ డ్యూటి ఉంది. గతంలో 1:3 ఉండేది. గ్రామ పంచాయతీలకు మూడు శాతం అన్నారు. అది కాస్త ఇప్పుడు 1:1 అన్నారు. గ్రామ పంచాయతీకి వన్ పర్సెంట్ వస్తుంది. తిరిగి 3 పర్సెంట్ చెయ్యండి. చేస్తే ఆ రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చే ఆదాయం వారికి వస్తుంది. ఇటువంటి అంశాలను చేసి ఏ రకంగా ఎంపవర్ చేస్తారో ఆలోచించాలి. లేకపోతే పంచాయతీల పరిస్థితి బాగుండదు.

మనల్ని ఎవరైతే ఎన్నుకున్నారో వారి పై విశ్వాసం ఉంచాలి. ప్రజాప్రతినిధులకు ట్రైనింగ్ ఇవ్వాలి. వాళ్లు మనతోపాటు సమానంగా లేరనుకుంటే అవసరమైన, ఎంపవర్‌మెంట్ కెపాసిటీ బిల్డింగ్ అనే రకరకాల ట్రైనింగ్ క్లాసులిప్పించండి. గవర్నమెంట్ ఫండ్స్ అన్నీ గ్రామాలలో వేరే ఏజెన్సీల ద్వారా ఖర్చు పెట్టే పద్ధతి కొనసాగించవద్దు. ఈ పాయింట్స్ మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు(తూర్పుగోదావరి): అధ్యక్షా, స్థానిక సంస్థలను బలోపేతం చెయ్యడం కోసం ఆనాడు బల్వంత్‌రాయి మెహతా కమిటీ కాని, అశోక్ మెహతా కమిటీ గాని 73-74 రాజ్యాంగ సవరణ ద్వారా స్వర్గీయ రాజీవ్ గాంధి గారు గాని స్థానిక సంస్థల విధులకు, నిధులకు పరిపుష్టి తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అనే విషయం మీకు మనవిచేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో ముఖ్యంగా ఈ పార్లమెంటరీ సిస్టమ్‌లో స్థానిక సంస్థలను బలోపేతం చెయ్యవలసిన అవసరం ఏదైనా ఉంది. అమార్త్యసేన్ చెప్పినట్లు "Democracy is not only the goal of development; it is the primary means of development." అన్నారు అధ్యక్షా. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని స్థానికసంస్థలను బలోపేతం చెయ్యడం కోసం ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారి ఆధ్వర్యంలో, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. మిత్రులు నిన్న, మొన్న మాట్లాడుతూ చెప్పారు. టెంత్ ఫైనాన్స్ కమీషన్‌కి సంబంధించి గత ప్రభుత్వం ఏ విధంగా ఆ ఫండ్స్‌ని డైవర్ట్ చేసిందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. టెంత్ ఫైనాన్స్ కమీషన్‌లో సుమారు 89 కోట్ల రూపాయలు వస్తే పూర్తిగా ఆ డబ్బును డైవర్ట్ చేసిన విషయాన్ని గ్రహించాలి. అదే విధంగా పదకొండవ ఫైనాన్స్ కమీషన్‌కి సంబంధించి 2000-01 నుండి 2005 సంవత్సరం వరకూ ఉన్నటువంటి ప్లాన్‌లో సంవత్సరానికి 152 కోట్ల రూపాయలు వస్తే ఆ డబ్బును జనాభా ప్రాతిపదికన గ్రామాలకు ఇవ్వవలసిన పరిస్థితి వస్తే, గత ప్రభుత్వం 2000-01, 2001-02లో 304 కోట్ల రూపాయలు విడుదల చెయ్యవలసి వస్తే కేవలం 154 కోట్ల రూపాయలు మాత్రమే విడదల చేసిందనే విషయాన్ని అందరూ గ్రహించాలి. 2002-03 సంవత్సరంలో ఇవ్వవలసిన నిధులలో సుమారు 13 కోట్ల రూపాయలను కంప్యూటర్ల నెపంతో ఆ ఫండ్స్‌ను కట్ చేసిన విషయం వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. 152 కోట్ల రూపాయలు ఇవ్వవలసి వస్తే 13 కోట్ల రూపాయలను కంప్యూటర్ల ఎస్టాబ్లిష్‌మెంట్ కోసం తీసి 139 కోట్ల రూపాయలు ఇచ్చిన విషయం అందరికీ తెలుసు. ఆ మధ్యలో గత ప్రభుత్వం ఎన్నికలకు సంబంధించిన కోటి వరాలు అనే కార్యక్రమం తీసుకుంటే 139 కోట్ల రూపాయలు 2002-03 సంవత్సరంలో ఏదైతే ఇవ్వాలో వాటిని ఈ కోటి వరాల నిధులకు మళ్లించిన మాట వాస్తవమా కాదా అనేది మనం గుర్తుంచుకోవాలి. సుమారు 36 లక్షల యాభై వేల వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మిస్తామని 11వ ఫైనాన్స్ కమీషన్‌కు సంబంధించిన 139 కోట్ల రూపాయల నిధులను మళ్లించి, గ్రామీణ ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచింది తెలుగుదేశం ప్రభుత్వం కాదా అని అడుగుతున్నాను. 2004-05 సంవత్సరంలో రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే 152 కోట్ల రూపాయలు రావాలో ఆ నిధులకి గత తెలుగుదేశం ప్రభుత్వం 13 కోట్ల రూపాయలు కంప్యూటర్ల కోసం ఏదైతే వెచ్చించిందో ఆ మొత్తం కలిపి 164 కోట్ల రూపాయలను తక్షణం విడుదల చేసిన విషయాన్ని గౌరవసభ్యులు గమనించాలని కోరుతున్నాను. ఈ విధంగా పన్నెండవ ఫైనాన్స్ కమీషన్‌కి వచ్చేసరికి రంగరాజన్ గారి అధ్యక్షతన 9.12.2005 నాడు సెంట్రల్ గవర్నమెంట్ మూడు వందల పదిహేడు కోట్ల నలభై లక్షల నలభై వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది. ఈ పన్నెండవ ఫైనాన్స్ కమీషన్‌కి సంబంధించి స్టేట్ వాటా కాని, మండల వాటా కాని, జిల్లా వాటా కాని దామాషా పద్ధతిలో గ్రామాల వాటా తీసుకుంటే రాష్ట్రప్రభుత్వం 7 కోట్ల 67 లక్షల 40 వేల రూపాయలు, మండలానికి 13 కోట్ల 29 లక్షల 43 వేల రూపాయలు, జిల్లా పరిషత్‌కి 54 కోట్ల 48 లక్షల 18 వేల రూపాయలు, గిరిజన గ్రామాలకు రెండు వందల 41 కోట్ల 95 లక్షల 39 వేల రూపాయలను పంచిన ఘనత ఈ ప్రభుత్వానిదని

తెలియజేస్తున్నాను 1981 వ సంవత్సరం వరకూ వృత్తి పన్ను అని గ్రామాలలో వసూలు చేసేవారు. అప్పుడు అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం, ఈ వృత్తి పన్నును రద్దు చేసి స్థానికసంస్థలు లేకుండా కమర్షియల్ ట్యాక్సెస్ ద్వారా వసూలు చేసినటువంటి విషయం వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. ఈ విధంగా స్థానిక సంస్థలని బలోపేతం చెయ్యడం కోసం ఈ ప్రభుత్వం కృషి చెస్తుంటే, వాటి అధికారాలను, నిధులను నోడల్ వ్యవస్థ ద్వారా తుంగలో తొక్కిన మాట తెలుగుదేశం ప్రభుత్వానిదని దీనిని అందరూ గ్రహించాలని కోరుతున్నాను. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతరువాత అనేక కార్యక్రమాలు చేసాము. మండల వ్యవస్థ అధికారంలోకి వచ్చిన తరువాత మూడు పర్యాయాలు యం.పి.టి.సిలకు ఎన్నికలు జరిగాయి. రెండు పర్యాయాలు తెలుగుదేశం ప్రభుత్వంలో అన్నటువంటి మాట వాస్తవం. రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం గౌరవ యం.పి.టి.సి సభ్యులకు నిధులు, విధులు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో వారికి గౌరవ వేతనం 750 రూపాయలు ఇచ్చిన మాట వాస్తవమా కాదా అని అడుగతున్నాను. ఈ విధంగా వాళ్లకి ఇందిరమ్మ గ్రామాల ఎంపిక కమిటీలలో గాని హాస్పిటల్ అడ్వైజరీ కమిటీలలో గాని, ప్రొటోకాల్‌కి సంబంధించిన నిబంధనలను విడుదల చెయ్యడంలో గాని రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. DRDA కి సంబంధించి, ఏరియా హాస్పిటల్ డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్ హాస్పటిల్స్‌కి వీటన్నిటికి కలెక్టర్స్ అదీనంలో సమావేశాలు జరిగినటువంటి పరిస్థితి మనకు తెలుసు. ఇప్పటి పరిస్థితులలో జిల్లా పరిషత్ ఛైర్మన్‌ని, ఏరియా హాస్పిటల్స్‌లో, టీచింగ్ హాస్పిటల్స్‌లో కాని అదే విధంగా వాళ్లకి డి.ఆర్.డి.ఎ కి సంబంధించి ఛైర్మన్, జిల్లాపరిషత్ ఆధ్వర్యంలో రన్ చేసే విధంగా ఈ ప్రభుత్వం చేసింది. ప్రభుత్వం ఏదైనా నిధులు మళ్లిస్తే, అది ఇందిరమ్మ గ్రామాల ఎంపిక కోసం మళ్లించిన విషయం వాస్తవం అధ్యక్షా. ఈ ఇందిరమ్మ గ్రామాలలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఉన్నారు. సర్పంచులున్నారు, ఎం.పి.టిసిలున్నారు, అందరూ ఉన్నారు.

మ.12.40

ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి పేదరికాన్ని పారద్రోలాలి. బడుగు బలహీన వర్గాల వారికి ప్రజాస్వామ్యయుతంగా వారికి చేరవలసిన అభివృద్ధి కార్యక్రమాలు వారికి చేరాలనే దృక్పథంతో ఈ ప్రభుత్వం 'ఇందిరమ్మ' గ్రామాల్లో ఇళ్లను నిర్మించే కార్యక్రమం, పెన్షన్లు ఇచ్చే కార్యక్రమం గానీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకి అవకాశం కల్పించిన మాట వాస్తవం. వీటిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక సంస్థలకు నిధులు, విధులు ఇవ్వడంలో గానీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి గారికి గానీ, కేంద్రంలో ఉన్న 'యుపిఏ' ప్రభుత్వానికి గానీ చిత్తశుద్ధి ఉంది అనే విషయం వాస్తవం. ఈ స్థానిక సంస్థలను మరింత బలోపేతం చేసే విధంగా మంత్రివర్యులు ఇక్కడ ఉన్నారు, గతంలో జరిగిన MPTC సమాఖ్య సందర్భంగా గౌరవ మంత్రివర్యులు గానీ, అప్పుడు ఉన్న 'పిసిసి' అధ్యక్షులు శ్రీ కేశవరావు ఆధ్వర్యంలో మేము అందరం కూడా వెళ్లాము. ఇతర మిత్రులు అందరూ వచ్చారు. ఇంకా ఇవ్వవలసిన నిధులు, విధుల్ని తప్పనిసరిగా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు అందరికీ చేరే విధంగా మంత్రివర్యులు తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఏదైనా స్థానిక సంస్థలకు బలం చేకూరాలి, స్వయం పరిపాలన రావాలి, ప్రజాస్వామ్యయుతంగా పని చేయాలంటే కేవలం అది రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలోనే సాధ్యం అన్న విషయాన్ని మనం ప్రజల అందరికీ నిరూపించాలి అనే విషయాన్ని మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.యస్.లక్ష్మణరావు(కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, నేను రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా భారత రాజ్యాంగాన్ని బోధించేటప్పుడు ఈ దేశంలో 96 రాజ్యాంగ సవరణ చట్టాలు జరిగాయి. ఈ 96 చట్టాల్లో 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు అత్యున్నతమైన చట్టాలని నేను చెబుతూ ఉంటాను. కారణమేమిటంటే విశాలమైన వైవిధ్యం గలిగిన దేశాల్లో స్థానిక సంస్థలు బలపడితేనే ఆ దేశాభివృద్ధి జరుగుతుందని అందరూ చెబుతున్న విషయం. అయితే ఇది కేవలం 73, 74 రాజ్యాంగ సవరణలు ఒక తెలుగు దేశం పార్టీకో, కాంగ్రెసు పార్టీకో సంబంధించిన అంశం కాదు. అంత కంటే విశాలంగా, విస్తృతంగా ఆలోచించాల్సిన విషయం అని నేను మనవి చేస్తున్నాను. ఇవాళ దేశంలోని 28 రాష్ట్రాల్లో 15 రకాలు పార్టీ అధికారంలో ఉన్నాయి. ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఆ రాష్ట్రంలో 73, 74 రాజ్యాంగ సవరణలు అమలు చేయక తప్పదు. ఈ నేపథ్యంలో మనం చూసినప్పుడు తమరి ద్వారా మంత్రివర్యుల దృష్టికి 5 అంశాలు తీసుకువస్తున్నాను.

మొదటి అంశం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా 11వ షెడ్యూలులో గ్రామ పంచాయతీలకు 29 అధికారాలు కల్పించిన మాట అందరికీ తెలిసిందే. 73 వ సవరణ 1993 ఏప్రిల్ 24 వ తేదీన అమలు లోకి వచ్చింది. ఇప్పటికి 14 సంవత్సరాలు గడచి పోయింది. ఈ 29 అధికారాల్లో గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఎన్ని అధికారాలు బదలాయించింది? ఇప్పుడు ఉన్న ప్రభుత్వం గత మూడున్నర సంవత్సరాల్లో ఎన్ని అధికారాలు బదలాయించింది? ఇంకా ఎన్ని అధికారాల్ని బదలాయించాలి? వాటిని బదలాయించే అవకాశం ఉందా? మునిసిపల్ శాఖా మంత్రిగారికి ఈ సందర్భంగా మనవి చేసేదేమంటే 74వ రాజ్యాంగ సవరణ మునిసిపల్ సంస్థలకు 18 అధికారాల్ని కల్పించింది. ఈ 18 అధికారాల్లో ప్రభుత్వ వ్యక్తి ఎన్ని అధికారాల్ని మునిసిపల్ కార్పోరేషనుకు, మునిసిపల్ కౌన్సిల్‌కు ఇచ్చారు? ఇంకా ఎన్ని ఇవ్వాలి? వాటిని ఇచ్చే అవకాశం ఉందా? ఇది మొదటి అంశం.

రెండవది పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రం మన అందరికీ తెలిసిందే. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం యొక్క ప్రధాన సూత్రం ఏమిటంటే రాజకీయ వ్యవస్థ అధీనంలో పరిపాలన వ్యవస్థ పని చేయాలి. ముఖ్యమంత్రిగారి అధీనంలో ప్రధాన కార్యదర్శి పని చేయాలి, ఇది ప్రాథమిక సూత్రం. ప్రధాన మంత్రిగారి ఆధ్వర్యంలో క్యాబినెట్ సెక్రటరీ పని చేయాలి. ఇదే స్థానిక సంస్థల దగ్గరకు వస్తే మునిసిపల్ కార్పోరేషనులో మేయర్ల మీద కమీషనర్లు అధికారాలు చెలాయిస్తున్నారు. మండల పరిషత్తు ఛైర్ పర్సన్ల మీద MPDOలు అధికారాలు చెలాయిస్తున్నారు. ఇది న్యాయమా? కనుక పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రంలో ఏది ఉందో అది అమలు జరగాలంటే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను బలోపేతం చేయవలసిన అవసరం ఉంది. ఉదాహరణకు నేడు మన రాష్ట్రంలో మునిసిపల్ కార్పోరేషన్ మేయర్లుగా ఎన్నికైనారు. కార్పోరేషన్‌ల సంఖ్య పెంచాం గానీ ఉపయోగం లేదు. మేయర్లుగా ఎన్నికైన వారు ఉత్సవ విగ్రహాలుగా మిగిలి పోయారు. కార్పోరేషను కమీషనర్లు అధికారాలను చెలాయిస్తున్నారు. గత రెండు నెలల్లో నేను మునిసిపల్ కార్పోరేషనులో ఆరు పనుల నిమిత్తం వెళ్లినపుడు మేయరును కలవలేదు, కమీషనర్‌నే కలిసాను. అంటే మేయర్లకు ఎటువంటి అధికారాలు లేని పరిస్థితి. అదే కలకత్తా మొదలైన ప్రాంతాలను పరిశీలిస్తే అక్కడ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్‌ను చాలా బలోపేతం చేయడం జరిగింది. కనుక పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాన్ని స్థానిక సంస్థల్లో కూడా అమలు చేయాలని నేను రెండవ అంశంగా చెబుతున్నాను.

మూడవది రాజ్యాంగం 73వ రాజ్యాంగ సవరణలో 243.i నిబంధన ప్రకారం రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పడాలి. ఇవాళ కేంద్ర ఆర్థిక సంఘం గురించి మాట్లాడుతున్నాం, 12th Finance Commision

అంటున్నాం. ఇప్పుడు 13వ ఆర్థిక సంఘం వేసారు. సాధారణంగా కేంద్ర స్థాయిలో ఆర్థిక సంఘం ఇచ్చే సిఫారసులను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా వంద శాతం ఆమోదిస్తుంటుంది. కానీ మన రాష్ట్రంలో 3వ ఆర్థిక సంఘం పని చేస్తున్నది. 1, 2 ఆర్థిక సంఘాలు ఇచ్చిన సిఫారసులను ఆనాడు ఉన్న ప్రభుత్వాలు గానీ, తరువాత ప్రభుత్వం గానీ ఎంతవరకు అమలు చేసింది? ఖచ్చితంగా 30 శాతం కంటే ఎక్కువగా అమలు చేయలేదు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ శాఖా మంత్రి గారికి నా అభ్యర్థన ఏమిటంటే 3వ ఆర్థిక సంఘం అన్ని జిల్లాలు తిరిగి తయారు చేస్తున్న రికమెండేషన్లను మీరు వంద శాతం అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారా? అని నేను వారిని కోరుతున్నాను.

నాలుగవ అంశం పంచాయతీ రాజ్ సంస్థల యొక్క ముఖ్య లక్ష్యం బలవంతరాయ్ కమిటీ ఆనాడు ఒక్క మాట చెప్పింది. ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అంటే కేవలం పోస్టులు కాదు. గత ప్రజాస్వామ్య వికేంద్రీకరణలో రాజకీయ వికేంద్రీకరణతో పాటు ఆర్థిక వికేంద్రీకరణను కూడా కూడి ఉంటుందని మనకు తెలిసిన విషయమే. కానీ మన రాష్ట్రంలో పొలిటికల్ డీసెంట్రలైజేషన్ జరిగినట్లు ఫైనాన్షియల్ డీసెంట్రలైజేషన్ జరగడం లేదు. ఇప్పుడు కేరళ రాష్ట్రం అనుభవాన్ని మనం తీసుకుంటే 73వ రాజ్యాంగ సవరణ అమలు లోకి వచ్చాక కేరళ బడ్జెటులో నలభై శాతం ప్రణాళిక నిధుల్ని స్థానిక సంస్థల ద్వారానే ఖర్చు పెట్టాలని వారు నిర్దేశించుకున్నారు. అదే విధంగా అమలు చేస్తున్నారు. కనుక మన రాష్ట్ర బడ్జెటులో కూడా కనీసం నలభైశాతం నిధుల్ని ఈ స్థానిక సంస్థల ద్వారా ఖర్చు పెట్టాలని నేను కోరుకుంటున్నాను.

ఇక చివరి అంశం గ్రామ పంచాయతీలు. గుంటూరు జిల్లాకు ఒక యూనిసెఫ్ కమిటీ వచ్చింది. ఆ కమిటీ వాళ్ళు గ్రామ పంచాయతీలకు నిధులు ఎలా ఉంటాయి అని అడిగితే వాళ్ళ ఆదాయం మొత్తం ఇరవై వేలో, ముప్ఫైవేలో ఉంటుందని చెబితే వాళ్ళు ఆశ్చర్యపోయారు. గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలి. దీనికి 73వ రాజ్యాంగ సవరణ వచ్చిన తరువాత కర్నాటక ప్రభుత్వం ఏమి చేసింది అంటే ప్రతి గ్రామ పంచాయతీకి బ్లాకు గ్రాంటుగా 50 లక్షల రూపాయలు ఇస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా దయచేసి పంచాయతీ రాజ్ శాఖా మంత్రి గారు గ్రామ పంచాయతీకి ఆ విధంగా ఒక పెద్ద గ్రాంటు ఇచ్చి, దాని ద్వారా ఖర్చు పెట్టే విధంగా కృషి చేయాలని నేను కోరుతున్నాను. ఫైనాన్షియల్ డీసెంట్రలైజేషన్ లేకుండా కేవలం మనం జీఓలు ఇచ్చినంత మాత్రాన ఒరిగేది ఏమీ లేదు. నిజం చెప్పాలంటే నా వరకు చెబుతున్నాను, ఈ యంపి ల్యాడ్స్‌కి, యం.యల్.ఏ. ల్యాడ్స్‌కి అభివృద్ధి నిధులు ఇవ్వడానికి, యం.యల్.సి. లకు అభివృద్ధి నిధులు ఇవ్వడానికి వ్యక్తిగతంగా నేను వ్యతిరేకిని. అందరికీ ఇస్తే నేను కూడా తీసుకుంటాను. అది వేరే విషయం. కానీ ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే ఈ రకమైన నిధుల కేటాయింపు సమాంతర వ్యవస్థని దెబ్బ తీస్తుంది. ఈ నిధుల్ని మనం స్థానిక సంస్థల ద్వారా ఖర్చు పెట్టినట్లయితే ఆ సంస్థలు మరింత బలోపేతం అవుతాయని చెప్పి విన్నవించుకుంటూ ఈ 5 అంశాల్ని పరిగణనలోకి తీసుకోవాలని నేను పంచాయతీ రాజ్ శాఖా మంత్రిగారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్.వెంకట్రామిరెడ్డి ( నిజామాబాద్) ః అధ్యక్షా, గ్రామ పంచాయతీ వ్యవస్థ మన రాష్ట్రంలో 1959 సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది. గుజరాత్ తరువాత మనది రెండవ రాష్ట్రం. 1959కి పూర్వం కూడా యాక్టు ద్వారా కాకుండా ఈ రాష్ట్రంలో ఆప్టెడ్ పంచాయతీలు ఉండేవి. 1959 కి ముందర కూడా జిల్లాకు ఒకటి మోడల్ బ్లాకుగా తీసుకొని ప్రయోగం చేసింది. పంచాయతీ రాజ్ సంస్థలను డీసెంట్రలైజేషన్ చేయాలి, గ్రామ రాజ్యం రామ రాజ్యం కావాలి అన్న మహాత్మాగాంధీ కలలను నెరవేర్చడానికి అప్పటి కాంగ్రెసు

పార్టీ ప్రభుత్వం ప్రయత్నం చేసింది. 1959 సంవత్సరంలో గ్రామ పంచాయతీ కొత్తగా ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీ సర్పంచుల అధికారం, సమితి అధ్యక్షుల అధికారం అన్ని రంగాల్లో పెత్తనం సాగుతూ ఉండేది. సర్పంచులు గానీ, ప్రజాప్రతినిధులు గానీ అప్పుడు ఏవన్నా విన్నవించుకుంటే కార్యక్రమాలు జరిగి పోతుండేవి. కానీ ఈనాడు మధ్యన కొన్ని అవాంతరాల వల్ల అలా జరగడం లేదు. మహాత్మా గాంధీ చెప్పినట్లు ఈ రాష్ట్రంలో అంజయ్య గారు 1981 లో పంచాయతీ సమితుల అధ్యక్షులకు, గ్రామ సర్పంచులకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అప్పుడు పంచాయతీ సర్పంచులకు గానీ, సమితి అధ్యక్షులకు గానీ ఎంతో పవర్ ఉండేది. ఆ విషయం దివాకరరెడ్డి గారికి, రాజలింగం గారికి తెలుసు. చనిపోయిన మాధవరెడ్డి గారు మంత్రిగా ఉన్నప్పుడు చెబుతూ ఉండేవారు, ''వెంకట్రామ్ ఇది చాలా మంచిది. పంచాయతీ సమితీలకు మనం డైరెక్టు ఎన్నికలకు వెళ్లినప్పుడు ఆ అధికారం అమెరికా అధ్యక్షుడి కంటే ఎక్కువగా ఉంటుంది'' అని చెప్పేవారు. అప్పటి ప్రభుత్వం కాంగ్రెసు పార్టీది కాబట్టి డీసెంట్రలైజేషన్ చేసి ఎలా అధికారాలు ఇచ్చిందో మనకు తెలుసు. దురదృష్టవశాత్తు అయితేనేమి, అదృష్టవశాత్తు అయితేనేమి 1987 లో ప్రభుత్వం మార్పిడి జరిగింది. అనుకోకుండా శాసన సభలో తెలుగు దేశం పార్టీ గెలిచింది. ఆ పార్టీ గెలిచిన తరువాత ఈ పంచాయతీ సమితుల నిధులను గానీ, విధులను గానీ ఏ విధంగా క్షీణ పరిచిందో మీకు చెబుతాను. నేను పంచాయతీ సమితి అధ్యక్షుడిగా నేను బాధపడ్డాను. ఇంతకు ముందు అన్ని కమిటీల పంచాయతీల వ్యవస్థను నిర్వీర్యం చేయడం ప్రారంభం అయింది. మహాత్మాగాంధీ did you start anything easy to build it request great scale and care అనేవారు. ఆ విధంగా పంచాయతీ రాజ్ సంస్థలను నిర్వీర్యం చేసిన తరువాత దాన్ని బాగుచేయాలంటే కొన్ని ఏళ్లు పడుతుంది. అదే విధంగా కాంగ్రెసుపార్టీ its trying its best to develop the panchayat institutions and give the powers to local bodies but in the same time ఏ విధంగానైనా నిధులు, విధుల కంటే కూడా పంచాయతీరాజ్ వ్యవస్థకు మనం నమ్మకం కల్పించాల్సిన అవసరం ఉంది.

మ. **12.50**

శ్రీ ఆర్. వెంకట్రాం రెడ్డి : ఏ విధంగానైనా నిధులు, విధుల కంటే కూడా పంచాయతీరాజ్ వ్యవస్థకు మనం కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయవలసిన అవసరం ఉంది. దీనికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ వ్యవస్థ నిర్వీర్యమైందని భావించి అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ గారు 73,74 రాజ్యాంగ సవరణలు తీసుకువచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ గురించి మాట్లాడుతూ, కేంద్రం ఇచ్చే రూపాయిలో 16 పైసలు కూడా గ్రామ పంచాయతీలకు చేరడం లేదన్నారు. దీనికి కారణం ఏమిటో తెలుసుకోవచ్చునని నేను కోరుతున్నాను. దీనికి కారణం ఏమిటో పరిశీలించుకోవాలి. కాకపోతే ఇప్పుడు మరల రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత పంచాయతీరాజ్ వ్యవస్థను బాగుపరచాలనీ, పటిష్ఠపరచాలనీ ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇంతకు ముందు మాట్లాడిన పెద్దలు చెప్పినట్లు నేను మనవి చేసేదేమిటంటే లోకల్ బాడీస్ వ్యవస్థలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అందరికన్నా పెద్ద. జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌ను జిల్లా ప్లానింగ్ కమీషన్ చైర్మన్‌గా నియమించి రాష్ట్రంలో ఒక కొత్త ఒరవడిని తీసుకొచ్చారు. ఇది ఎప్పుడో 9 సంవత్సరాల క్రితమే రాజ్యాంగ సవరణ ద్వారా చేయవలసి ఉంది.

//సభ్యుల హర్షధ్వానాలు//

అదే విధంగా, జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏజెన్సీని ఏర్పాటు చేసి, గత 9 సంవత్సరాలలో నోడల్ పంచాయతీ వ్యవస్థను హీనపరచింది. మండల పరిషత్

అధ్యక్షులకూ, గ్రామ పంచాయితీ సర్పంచ్‌లకూ ఏ విధమైన అధికారాలు ఇవ్వకుండా వారిని ఒక చప్రాసీ లాగా, ఉత్సవ విగ్రహాంల్లాగా తయారుచేశారు. అప్పటి ప్రభుత్వం ఒక అధికారి క్రింద ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది.

అధ్యక్షా, నాకు పంచాయతీ అధ్యక్షునిగా, సమితి అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం ఉంది. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం చేసినది హిస్టరీలో లేనిది. కాబట్టి డా. రాజశేఖర్ రెడ్డి గారు ఎం.పి.టి.సి లకు కొన్ని సూచనలు ఇస్తున్నారు.

ఇప్పుడు రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత స్థానిక సంస్థలకు కొన్ని అధికారాలను బదిలీ చేయడం జరిగింది. ఇంకా చేయడానికి తప్పనిసరిగా చర్యలు తీసుకొంటారని, తీసుకోవాలని నేను మీ ద్వారా మనవి చేస్తున్నాను. మిత్రులు రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం నీటి తీరువాను పంచాయతీలకు ఇవ్వడం లేదన్నారు. రాజేంద్రప్రసాద్ గారు యువకుడు, చాలా అనుభవజ్ఞుడు. వారికి చాలా క్షుణ్ణంగా పంచాయతీ రాజ్ వ్యవస్థ గురించి బాగా తెలుసుననుకొంటున్నాను. లోకల్ ఫండ్ మాత్రమే పంచాయతీలకు ఇస్తారు. వాటర్ సెస్ ఇవ్వరు. వాటర్ సెస్ తెలుగుదేశం ప్రభుత్వం గాని, కాంగ్రెస్ ప్రభుత్వం గాని ఇవ్వడం లేదు. తెలంగాణాలో అయితే ఇవ్వరు. ఆంధ్రాలో అయితే నాకు తెలియదు? ప్రభుత్వం మండలాధ్యక్షులకు కూడా కొన్ని సూచనలు ఇవ్వవలసి ఉంది. మిగతా అధికారాల బదలాయింపుతోపాటు, నిధులు, విధులు ఇవ్వడమే కాకుండా, కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఈ ప్రభుత్వంలో వారికి కూడా భాగస్వామ్యం ఉందనే విధంగా ప్రభుత్వం చేస్తుంది. కాబట్టి ఇప్పుడున్న అన్ని కమిటీలలోనూ, అన్ని కార్యక్రమాలలోనూ, ఇంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఏ విధంగా అయితే భాగస్వాములను చేసిందో ఆ విధంగా చేసి, కాన్ఫిడెన్స్ క్రియేట్ చేస్తారని ఆశిస్తున్నాను. మరొక విషయం. ఏదైతే గ్రామ పంచాయతీ సర్పంచులకు అధికారాలిస్తున్నారో, గ్రామ పంచాయతీ విలేజ్ ఆఫీసర్స్ ను కూడా ఎక్స్ అఫీషియో సభ్యునిగా పెట్టినట్లయితే వారికి కూడా రెవిన్యూ వ్యవస్థ గురించి తెలుస్తుందని నేను సూచిస్తున్నాను. ఎం.పి.టి.సి లకు అలవెన్సు క్రింద రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.750 లు ఇస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు చాలా ధైర్యవంతమైన నిర్ణయం తీసుకున్నారు. అలాగే మండల పరిషత్ అధ్యక్షులకు కూడా ఒక వేయి రూపాయలు మాత్రమే అలవెన్స్‌గా ఇస్తున్నారు. పంచాయితీ వ్యవస్థలో జిల్లా పరిషత్ ఛైర్మన్, మండల పరిషత్ ఛైర్మన్ ఇద్దరూ సమానమే. ఇద్దరి దగ్గరకు చాలా మంది కలవడానికి వస్తుంటారు, కాబట్టి మండల పరిషత్ ఛైర్మన్ స్థాయి పెరగాలి, దాని కోసం అతనికి ఇచ్చే అలవెన్స్‌ను కూడా కనీసం రెండు వేల రూపాయలకైనా పెంచాలని నేను కోరుతున్నాను. చివరిగా, కాంగ్రెస్ పార్టీ సగర్వంగా, మంచిగా నూటికి నూరు శాతంగా పని చేస్తుందని అనడం లేదు కాని, తెలుగుదేశం పార్టీ కన్నా నూరు శాతం బెటర్.

(అధికార కాంగ్రెస్ పార్టీసభ్యుల హర్షధ్వానాలు)

ఇంకా చేస్తే బాగుంటుంది. రాజశేఖర్ రెడ్డి గారు ఎలక్షన్స్ టైంలో లోకల్ బాడీస్ వ్యవస్థలో గ్రామ పంచాయతీ స్థాయిని పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా, మీ ద్వారా మంత్రి గారిని కోరదేమిటంటే వారికి కాన్ఫిడెన్స్ క్రియేట్ చేయాలనీ, ఈ సూచనలు పాటించాలనీ, త్వరలో అధికారాలు బదిలీ కావడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

శ్రీమతి సి.హెచ్. గంగా భవాని (పశ్చిమ గోదావరి): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. రాష్ట్రంలోని లోకల్‌బాడీస్ నుండి ఎన్నుకోబడిన ఏకైక మహిళను కాబట్టి, ఛైర్మన్

గారు రెండే నిమిషాలన్నారు, కావునా, తరువాత ఏమైనా ఎక్స్టెన్షన్ ఇస్తే మాట్లాడుతాను, లేకపోతే డిసిప్లిన్ సోల్జర్‌లాగా ఉండిపోతాను. మీ ఆజ్ఞను తు.చ. తప్పకుండా పాటిస్తాను. నిన్న, ఈ రోజు లోకల్ బాడీస్ చర్చలలో రాజ్యాంగం 73,74 సవరణల క్రింద జరిగిందని అక్కడున్న ఒక పొలిటికల్ సైన్సు సోదరుడు చెప్పినట్లు, ఇది చాలా చక్కటి సవరణ. కాని నేను కూడా పొలిటికల్ సైన్సు లో మాస్టర్ డిగ్రీ తీసుకొన్నదానినే. ఎందుకంటే ఇది విప్లవాత్మకమైన సవరణ అని అంటున్నారు. రెండు రోజుల నుండి సభ్యులు మాట్లాడుతున్నది చాలా కీన్‌గా అబ్సర్వ్ చేస్తున్నాను. ఎవరైనా దీనిలో ఉన్న ప్రధాన అంశాన్ని ప్రస్తుటంగా చెబుతారాని, చెవ్వులు రిక్కించి వింటున్నాను, కాని దానిని ఎవ్వరూ టచ్ చేయలేదు. అది ఏమిటంటే మన ప్రియతమ నాయకుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ గారు రాజ్యాంగ సవరణ ద్వారా మహిళలకు 33% రాజ్యాంగ బద్ధంగా హక్కు కల్పించడం. ఈ 33% రిజర్వేషన్ మహిళలకు లేకపోతే పార్లమెంట్ ఎం.పి కావడం ,అసెంబ్లీకి ఎం.ఎల్.ఏ కావడం తేలికేమో గాని, గ్రామ పంచాయతీ మెంబర్‌గా, ఎం.పి.టి.సి గా , జడ్.పి.టి.సి గా మహిళలు ఎన్నిక కావడం చాలా అసాధ్యం. కొన్ని జిల్లాలలో మరీ కష్టం. అంతేకాదు ఈ రోజు మహిళలు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా, మేయర్స్‌గా ఉన్నారంటే ఈ 33% కోటా వల్లనే ఎన్నికైనారు. ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ గురించి గొప్పలు చెప్పుకోవడమేనా అని చాలా మంది సభ్యులు అంటున్నారు. వారందరికి నేను మనవి చేసేదేమిటంటే ఖచ్చితంగా మేము కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటాం. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైనా మహిళాభివృద్ధి గురించి ఏ పార్టీకీ స్పురించలేదు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా పురోభివృద్ధి సాధించడమే కాకుండా, రాజకీయంగా మహిళలు ముందుకు వచ్చినప్పుడే, దేశం లో అభివృద్ధి వుంటుందని, మరీ ముఖ్యంగా గ్రామ స్థాయిలోని మహిళలకు రాజకీయ చైతన్యం వచ్చినప్పుడే, రాజకీయ అధికారం దక్కినప్పుడే స్వర్గీయ పూజ్య బాపూజీ కన్న కలలు గ్రామ స్వరాజ్యం, దేశ స్వరాజ్యం అన్న నానుడి బలపడుతుందని నా ఉవాచ. దానికి పునాది వేసిన స్వర్గీయ రాజీవ్ గాంధీ గారికి మా మహిళలంతా రుణపడి వుంటాం. నేను పశ్చిమ గోదావరి జిల్లా నుండి ఎన్నుకోబడిన దానిని. మా జిల్లాలో 6 మున్సిపాలిటీలుంటే వుంటే ఒకే ఒక మున్సిపాలిటీ జనరల్ కేటగిరి క్రింద ఉన్నది. అది కూడా తణుకు మున్సిపాలిటీ. మిగతావన్ని రిజర్వేషన్ కేటగిరి క్రింద ఉన్నని. అక్కడ కూడా గతంలో ముళ్ళపూడి రేణుక గారు తెలుగుదేశం పార్టీ నుండి ఛైర్ పర్సన్‌గా ఉన్నా, వారు మహిళలకు ఇవ్వలేక పోయారు. కాని మా కాంగ్రెస్ పార్టీ, డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు పెద్ద మనస్సుతో మహిళలకు ఆ సీటు కేటాయించడం జరిగింది. ఆమె నెగ్గడం కూడా జరిగింది. కేవలం అమె మీద ప్రేమ ఉండి కాదు, ఆమె నెగ్గ కల్గుతారా? లేదా? అని తెలుసుకొని ఆమెకు ఆ సీటు ఇవ్వడం జరిగింది.

మ.1.00

కేవలం ఆమె మీద ప్రేమతో ఇవ్వలేదు. ఆమె నెగ్గుతుందని తెలుసుకొని వారికి ఇవ్వడం జరిగింది. రిజర్వేషన్‌వల్ల 33 శాతం కాదు లోకల్ బాడీస్‌లో 42 శాతం మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. మేము నెగ్గాము . అంటే మా సత్తా పెంచుకున్నాము. 33 శాతం రాజ్యాంగం కల్పిస్తే దాదాపు 9 శాతం అధికంగా మేము నెగ్గాము. ఈ అపురూపమైన వరం అవకాశం ఇచ్చిన మా కాంగ్రేస్ పార్టీకి రాజివ్‌గాంధీకి ధన్యవాదాలు తెలుపుకుంటూ దాని తూచా తప్పకుండా ఇంకా మాకు ఎక్కువ ఇవ్వాలని నడుంకట్టున్న మా ప్రియతమ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ గతంలో తెలుగుదేశం, మా సోదరుడు లోకల్‌బాడి మాటిమాటికి మమ్ములను అంటుంటారు. అసలు స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసింది ఎవరండీ? నోడల్ వ్యవస్థను పెట్టింది ఎవరండీ? చెబితే అంటే అన్నామంటారు. మీరే కదండి నిర్వీర్యం చేసి ప్రజాప్రతిప్రతినిధుల హక్కులు కాలరాసి ఆ రోజు నోడల్ వ్యవస్థ పెట్టి ఉత్సవ విగ్రహాలు చేసి గుంటూరులో ఒక మహిళా ఎంపిపిని కూడా చంద్రబాబునాయుడుగారు, ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆమెను రానీవ్వకపోతే క్రింద అవమానం

చేస్తే ఆమె రోదించడం కూడా మేము పేపరు ద్వారా తెలుసుకొని చింతించామండి ఈ రోజు ఎంపిటిసిలకు ఓటు హక్కు కల్పించింది మా కాంగ్రేస్ ప్రభుత్వం . ఎంపిటిసిలకు వేతనాలు కల్గించింది మా కాంగ్రేస్ ప్రభుత్వం అని మేము సగర్వంగా చెప్పుకుంటున్నామండీ. ఏమైనా, ఏదైనా సంక్షేమ కార్యక్రమాలు చేసేది ప్రజాభివృద్ధికి లాంగ్‌రన్‌లో ఈ దేశ ప్రతిష్టత కోసము రాజ్యాంగ సవరణలు తెచ్చాము. రాజేంద్రప్రసాదుగారు, కాంగ్రేస్ పార్టీలో ఉన్న ఒక అపురూపమైన గుణము ఏదైనా సిద్దాంతాలు చేస్తే మేమే చేస్తాము అవి లాంగ్ రన్ కోసం చూస్తాము, మేము ఓట్ల కోసం చూసుకోము. ఓట్ల కోసం పాట్లు పడము మేము, పడరానిపాట్లు పడము లాంగ్ రన్ ఈ దేశ సుస్థిరతకు కొన్ని వేల సంవత్సు రాలు, వందల సంవ త్సరాలు సుస్థిరంగా ఉండాలి, సామాజిక న్యాయం, రిజర్వేషన్‌లో సామాజిక న్యాయం, ఎస్.సి.లేడి, బి.సి.లేడి , ఎస్.టి. లేడికి రిజర్వేషన్ కల్పించిన ఘనత దక్కింది సర్, దీని వలనే ఒక ఎస్‌టి లేడీకి కూడా రిజర్వేషన్ కల్పించిన ఘనత దక్కింది దీని వలనే ఒక విశాఖపట్టణంకు ఎస్.టి. మహిళ జిల్లా పరిషత్తు చైర్మన్ అయినది, చిత్తూరు జిల్లా పరిషత్తుకు ఒక మహిళ బిసి (చాకలి) జిల్లా పరిషత్తు కావడానికి ఘనకార్యం కాంగ్రేస్ ప్రభుత్వం అని చెబుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ బి.చెంగల్‌రాయుడు(తూర్పు గోదావరి): అధ్యక్షా, అధికార వికేంద్రీకరణ గురించి వస్తూనే వుంటాయి. మాకు ప్రాక్టికల్ ప్రాబ్లమ్స్ గురించి మేము ఫేస్ చేస్తున్న జనరల్ ఆల్ పొల్టికల్ లీడర్సు , నిన్న పువ్వాడ నాగేశ్వరరావుగారు కూడా రాజకీయ అవినీతి గురించి మాట్లాడుతూ సేమ్ థింగ్ గ్రామ పంచాయితీలలో కూడా ఇది సమస్య అయితా వుండది. నేను మంత్రిగారిని రిక్వెస్టు చేసేది ఏమంటే ఒక అంబుడ్సుమన్ వ్యవస్థ క్రియేట్ చేస్తే సర్పంచులకు పవర్సు ఇస్తూ చెక్‌కు కూడా ఇప్పుడు ఏమి అవుతుంది చెక్ పవర్సు ఉండేది సర్పంచికే సి.ఎం .కూడా లేదు అనుకుంటా. వాళ్లకి ఫండ్సు వస్తే కొందరు ఇప్పుడు అవినీతి పెరిగిపోవడంవల్ల అవినీతికి యాక్సెప్టెన్సీ రావడంవల్ల ఏమంటే ఎలక్షన్సులో ఖర్చు పెడుతున్నాము కాబట్టి ఇది ఒక యాక్సెప్టెన్సీ వస్తావుంది సర్పంచులు వీళ్ల అంతా కూడా డబ్బు డ్రా చేసుకుంటున్నారు తినివేస్తున్నారు. దానిని మళ్లీ అడిగే వారు లేరు, ఎంక్వైరీ అది10 సంవత్సరాలు అయినా రాదు. మొన్న ఒక అతను 10 సంవత్సరాల ముందు సర్పంచిగా వుండి, మళ్లీ కంటెస్టు చేయాలంటే ఆ ఎరియర్సు అన్ని మళ్లీ కట్టి నో డ్యూ సర్టిఫికెటు తీసుకున్నారు. అంటే 10 సంవత్సరాల ముందు మిస్‌అప్రొప్రియేషన్ చేసి ఫండ్సుని, యాక్షన్ తీసుకొనేందుకు వ్యవస్థలేదు. అదే విధంగా సర్పంచులతో ఇంకా ప్రాబ్లమ్ వస్తావున్నది. ఇప్పుడు ఆర్‌డబ్ల్యుఎస్‌కి బాగా నిధులు వస్తున్నాయి. పైప్సు అన్ని రిప్లేస్ చేస్తారు అమ్ముకుంటున్నారు అవినీతి దానికి ఒక అంబుడ్సుమన్ పెడితే, simultaneously, సర్పంచ్‌లకు ఎక్కువ పవర్సు ఇస్తూ, పనిష్‌మెంటు ఇమీడియట్‌గా వుండాలి. గ్రామ సర్పంచులు మీటింగ్ కూడా పెట్టడం లేదు. So, steps should be taken to see that they hold meetings frequently. That is my submission.

శ్రీ ఎన్. చిన్నరాజప్ప: అధ్యక్షా, ఈ రోజు స్థానిక సంస్థల్ని ఏ ప్రభుత్వాలు బలంగా ఉంటాయో ఆ ప్రభుత్వాలు బలపడతాయి. అలాగే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఆ రోజు ఎన్.టి.రామారావుగారు అన్ని వర్గాల ప్రజలకు ఈ గ్రామ సర్పంచులకు మండలిలో అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో 9 శాతం లేడీస్‌కు 20 శాతం బిసి వర్గాలకు కల్పించడం జరిగింది. మొదటగా ప్రభుత్వం, లేడీస్‌కు కాని బిసిలకు కాని మొదలు కల్పించిన వ్యక్తి ఎన్.టి.రామారావు అని చెప్పి ఈ సభాముఖంగా తెలియచేస్తున్నాను.

మ.1.10

ఈ రోజు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని అధికారాలూ ఇస్తానని చెప్పడం జరిగింది. వచ్చి మూడున్నర సంవత్సరాలు అయింది. ఉన్న అధికారాలను కట్ చేయడం జరిగింది. గ్రామాల్లో గ్రామ సభలు జరగడం లేదు. అన్నీ గ్రామ సభలలో సెలక్టు చేసే పరిస్థితి గతంలో ఉండేది. ఈ రోజు అది జరగడం లేదు. ఈ రోజు ఎమ్మెల్యేలు, కాంగ్రెసు కార్యకర్తలు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు. గ్రామాలలో సర్పంచ్‌లకు జెఆర్‌పై గ్రాంట్ వస్తే వర్క్స్ చేసుకునే పరిస్థితి ఉండేది. రాజీవ్ గాంధి గ్రాంట్ అని మీరు చెప్పారు. ఏ ప్రభుత్వం దాని జోలికి వెళ్లలేదు. కాని మీరే దానిని డైవర్ట్ చేశారు. దానివల్ల పంచాయితీలకు నామినల్ గ్రాంట్ కూడా లేని పరిస్థితి ఈ రోజు ఉంది. అలాగే కరెంట్ బిల్లు మైనర్ గ్రామ పంచాయితీలు కట్టలేని పరిస్థితి. ప్రభుత్వం రద్దు చేశారు. ముఖ్యమంత్రి గారు చెప్పినా అది ఇంప్లిమెంట్ కాలేదు. ఇప్పుడు కూడా గ్రామాలలో కరెంటు కట్ చేసే పరిస్థితి ఉంది.

అలాగే ఇసుక వేలం పాటలలో కూడా డైవర్ట్ చేయడం వల్ల పంచాయితీలకు వచ్చే డబ్బు లేట్ అవుతోంది. మిస్‌యూజ్ అయ్యే పరిస్థితి వచ్చింది. కనీసం పింఛను విషయంలో పంచాయితీ సర్పంచి సెలక్టు చేసే పరిస్థితి లేదు. ఎమ్మెల్యేలు, కార్యకర్తలు పెత్తనం చెలాయిస్తున్నారు. ఇంట్లో కూర్చుని పింఛనులు సెలెక్టు చేస్తున్నారు. న్యాయం జరగడం లేదు.

విద్యా కమిటీలు, ఇందిరమ్మ కమిటీలలో సర్పంచి కేవలం ఉత్సవ విగ్రహంగా పెట్టారు తప్ప, సభ్యులను వాళ్లకు కావలసిన వారిని వేసుకున్నారు. సభ్యులు చెప్పినవే జరుగుతున్నాయి. సర్పంచి చెప్పినవి జరగడం లేదు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. రోడ్లు వేస్తున్నారు. ఎమ్మెల్యే చెబుతున్నాడు. కాంట్రాక్టు రూ. 5 లక్షల వరకూ కార్యకర్తలకు ఇచ్చేసి కార్యక్రమాలు చేస్తున్నారు. సర్పంచికి తెలియకుండా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనిని పట్టించుకో వలసిన అవసరం ఉంది.

స్థానిక సంస్థల గురించి పెద్దలు చెప్పడం జరిగింది. భట్టిగారు చెప్పారు. భట్టి గారు ఏం చెప్పారంటే, ఆ రోజు ఫుడ్ ఫర్ వర్కులో సర్పంచులు, ఎంపిటిసిలు తప్పు చేశారని తీసివేయడం జరిగిందని చెప్పారు. ఆయన శాసన సభకు ఎన్నికైన వ్యక్తి. ఆయన అలా మాట్లాడకూడదు. ఏదైనా తప్పు చేస్తే తీసివేయాలి తప్ప, ఈ రోజు స్థానిక సంస్థల గురించి ఎక్స్‌ట్రాగా మాట్లాడవలసిన అవసరం లేదు. ఈ రోజు రోడ్ల విషయంలో పారదర్శకత లేదు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(ఖమ్మం): అధ్యక్షా, నేనెక్కడా కూడా సర్పంచులు గాని, ఎంపిటిసిలు గాని అవినీతికి పాల్పడ్డారని నేను చెప్పలేదు. నేను చెప్పిందల్లా ఒక్కటే. రాజేంద్ర ప్రసాదు గారు అక్కడ పని చేస్తున్న కూలీలందరికీ సర్పంచులకు తెలియకుండా స్మార్ట్ కార్డుల ద్వారా పోస్టాఫీసుల్లో డబ్బిస్తున్నారు అని చెబుతున్నారు. నేనేమి చెప్పానంటే, సెలక్షను సర్పంచులే చేస్తున్నారు. కాని ట్రాన్స్‌పరెంట్‌గా ఉండటం కోసం డైరెక్టుగా కూలీల చేతులలోకి డబ్బు వెళ్లడం కోసం వారి కోసం పెట్టిన స్మార్ట్ కార్డు సిస్టం పోస్టాఫీసుల్లో పెట్టారు అధ్యక్షా. కానీ ఇదే కూలీల కోసం గతంలో పెట్టినటువంటి జన్మ భూమి, పనికి ఆహార పథకాలలో దొడ్డి దారిన దొంగతనంగా లారీలలో పంపించారు. మీలాగా మేము చేయకుండా కరెక్టుగా కూలీల కోసం చేశామని చెప్పాను.

శ్రీ పి. సుధాకర రెడ్డి : అధ్యక్షా, సుదీర్ఘంగా ఉపన్యాసం ఇవ్వదలచుకోలేదు. ఎందుకంటే మంత్రి గారు ఉన్నారు. 1956 నుంచి 1959 మధ్య కాలంలో ప్రాథమిక విద్య గానీ, సెకండరీ విద్య గానీ జిల్లా పరిషత్తులకు,

గ్రామ పంచాయితీలకు ఆ నాడు అప్పగించారు. అప్పటి నుంచి కూడా జిల్లా పరిషత్తు అజమాయిషీలోనే పాఠశాల విద్య కొనసాగుతూ వచ్చింది. 1987-89 మధ్యలో పంచాయితీ సంస్థల నుంచి పరిపాలనకు సంబంధించిన అంశాలన్నీ కూడా విద్యా శాఖకు అప్పగించారు. ఎందుకు అప్పగించారు? ఆ నాడు 3 జిల్లా పరిషత్తు ఛైర్మన్లు అవినీతిపరం కావడం వల్ల, జిల్లా పరిషత్తులో బదిలీలు ఉండటం వల్ల పరిపాలన సక్రమంగా జరగడం లేదని, వాటిని అన్నింటినీ విద్యా శాఖకు అప్పగించడం జరిగింది. మళ్లీ ఈ రోజు 73, 74 సవరణల వల్ల ప్రాథమిక విద్యను పంచాయితీ రాజ్‌కు మళ్లీ అప్పగించే ప్రతిపాదన వచ్చింది. ఒక వేళ ఆ ప్రతిపాదన వస్తే, ఏ మేరకు అధికారాలు బదలాయింపు అవుతాయి? ఆ అధికారాల వల్ల ఇప్పటికే మా ఉపాధ్యాయుల జిపిఎఫ్ అకౌంట్సు అప్పటి నుంచి ఇప్పటి వరకూ జిల్లా పరిషత్తు అజమాయిషీలోనే జరుగుతున్నాయి. ఆ అకౌంట్సు సక్రమంగా నిర్వహణ జరగాలని, కంప్యూటరీకరణ చేయాలని మేము ఎన్ని ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ జిల్లా పరిషత్తులలో ఏ చర్యా తీసుకోవడం లేదు. మీ ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎప్పటి లోగా జిల్లా పరిషత్తు జిపిఎఫ్ అకౌంట్సు అన్నీ కూడా కంప్యూటరీకరణ జరుగుతుంది? ఆన్ లైన్‌లో పెట్టే ఏర్పాటు ఏమైనా చేస్తారా? అదే విధంగా, ప్రాథమిక విద్య లక్ష్యం నెరవేరాలనే ఉద్దేశ్యంతో పంచాయితీ రాజ్ సంస్థలకు అప్పగించినట్లైతే పటిష్టవంతంగా ఉంటుందనే కారణంతో చేశారు. ఈ వేళ రాజీవ్ విద్యా కమిషన్ ఏర్పాటు చేశారు. దాని ద్వారా వివిధ కమిటీలను ఏర్పాటు చేశాం . వాటిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు అవకాశం ఉంటుందా చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పి. సుబ్బా రెడ్డి : అధ్యక్షా.

ఛైర్మన్‌:- సుబ్బా రెడ్డి గారూ, నేను అందరినీ ఎలవ్ చేస్తాను. నాకేమీ అభ్యంతరం లేదు. అది ఫోకస్ చేయాలని నేను అనుకుంటే, మీరు నేను చెప్పి పోతాను అంటున్నారు. reply will get delayed.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, 13 మంది సభ్యులు మాట్లాడారు. ఈ విషయం ఇక్కడ మొదటి సారిగా వచ్చింది కాదు. గతంలో కూడా ఒకమారు వచ్చింది. ప్రధానంగా వీరు చెప్పింది ఏమంటే, 73, 74 ఎమెండ్‌మెంట్సు ప్రకారం అధికారాలు బదలాయింపు కాలేదని. నేను ఒక మాట అడుగుతున్నాను. మిగతా తెలుగు దేశం సభ్యులు తప్ప ఎవరడిగినా there is a meaning in it . గవర్నమెంటు అనేది కంటిన్యూస్ ప్రాసెస్. గవర్నమెంటులో ఇచ్చిన జీవోలు పక్కకు నెట్టడం ఎక్కడా ఉండదు. ఆ జీవో లను మళ్లీ క్యాన్సిల్ చేసే వరకూ అవి అమలులో ఉంటాయి. ఎందుకు నేను ఈ మాట స్పష్టంగా చెబుతున్నానంటే, తెలుగు దేశం అధికారంలో ఉన్నప్పుడు 1994 లో కానిస్టిట్యూషన్ ఎమెండ్‌మెంట్ జరిగిన తర్వాత తెలుగు దేశం గవర్నమెంటు 29 లో 28 అంశాల పైన జీవోలు ఇచ్చారు. అవి ఈ నాటికి కూడా అమలులో ఉన్నాయి. మరి ఎందుకు తెలుగు దేశం వాళ్లు గగ్గోలు పెడుతున్నారో నాకు అర్థం కావడం లే దు. అధికారులు బదిలీలు కాలేదు అంటున్నారు. ఏమిటి రాజేంద్ర ప్రసాద్? ఎక్కడ కాలేదు?
మ.1.20

వారిచ్చిన ఉత్తర్వు ఈ రోజు కూడా అమలులో ఉంది. ఇక వారికి వచ్చింది ఏమిటి? వారు ఎందుకు ఈ అంశం లేవనెత్తారో. నాకు అర్థం కావడం లేదు. మిగతాపార్టీలవారు ఎవరయినా అంటే అర్థం చేసుకోగలను కానీ వారికి మాట్లాడడానికి ఎక్కడా కూడా హక్కు లేదు. మిగతా సభ్యుల ఆవేదన ఏమంటే, ఈ ఉత్తర్వులు కేవలం పేపర్లకుమాత్రం పరిమితమై, వాస్తవ రూపం దాల్చలేదు. వాస్తవ రూపం దాల్చడంలో కూడా, నిధులు లేవు. ఉత్త

పేపర్ ఇస్తే నాలుక గీసుకోవడానికి పనికి వస్తుందని నాకు అర్థమయిన ఆవేదన. దానికి అనుగుణంగా ఈ రోజు, ఈ ప్రభుత్వం రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం ఆ తెలుగుదేశం పార్టీ వారు ఇచ్చిన అధికారాలు పేపర్లకు పరిమితం కాకుండా వాస్తవ రూపం దాల్చాలి. స్వపరిపాలన గ్రామాలలొ ఉండాలనే ఉద్దేశ్యంతో నిధులు కూడా ఇవ్వడానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తోంది. హడావిడిగా హంగామా చేసి ఇస్తే లాభం లేదు. ఇది శాశ్వతంగా ఏ ప్రభుత్వం వచ్చినా ఒక పద్ధతి ప్రకారంగా జరగాలి. దీనికి ఒక చట్టబద్ధత కలగచేయాలనే ఉద్దేశ్యంతో కొంత ఆలస్యం జరిగిందితప్ప, మేమేదో, అధికారాలు బదిలీ చేయరాదు, నిధులు ఇవ్వరాదని ఎప్పుడూ కూడా రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి లేదు. నిజమే. మణిశంకర్ అయ్యర్ గారికి చెప్పిన మాట వాస్తవమే. అడ్మినిస్ట్రేషన్‌లో కొంత జాప్యం జరిగిందని నేను ఒప్పుకుంటున్నాను. అందులో సిగ్గుపడవలసిన అవసరం లేదు. ఖచ్చితంగా ఇది నిన్న మీటింగ్‌కి వచ్చి ఉండవలసినదే. 13వ తేదీ క్యాబినెట్‌లో పెట్టి ఉండవలసినదే. కొన్ని సవరణలు చేయవలసిన అవసరం ఉంది. కొంత ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ వారితో చర్చ జరగవలసిన అవసరం ఉంది కాబట్టి మళ్లీ మా చీఫ్ సెక్రటరీ, సెక్రటరిగార్లు, మిగతా సెక్రటరీలతో మాట్లాడతామన్నారు. మరొక 15, నెల రోజులు ఆలస్యం జరగవచ్చుతప్ప ఇది నిర్వీర్యం చేయాలనీ, వీరికి అధికారాలు ఇవ్వరాదని లేదు. పేపర్లకే అయితే అవే ఉత్తర్వులు ఉన్నాయి. మళ్లీ ప్రత్యేకంగా ఇవ్వవలసిన అవసరం లేదు. బేసిక్‌గా ఎంత రావాలో, ఎంత ఇవ్వాలనేది ఉంది. ఇది మూడంచల వ్యవస్థ. పంచాయితీ, ఇంటర్మీడియట్ బాడి, తరువాత జిల్లా పరిషత్. ఎవరు ఎక్కడి వరకూ ఇంటర్‌ఫేర్ కావచ్చు అనే కార్యక్రమం కూడా వివిధ రాజకీయ నాయకులతో, అధికారులతో మాట్లాడి ఆ మ్యాపింగ్ జరిగింది. ఆ కార్యక్రమం జరిగింది. అది వారు ఎప్పుడూ చేయలేదు. కళ్ల నీళ్లు తుడపడానికి, తెల్ల కాగితం నల్లగా చేసి సెక్రటరిగారి టేబుల్ మీద పడేసారుతప్ప మరొకటి కాదు...

( అంతరాయం )

కొంతా లేదు, వంకాయ లేదు. ఆ ప్రయత్నం జరగలేదు. ఆలస్యం జరిగితే జరగవచ్చు. కొంతైనా సిన్సియారిటి లేదు. వారి ప్రభుత్వానికి, వారి నాయకుడికి, ఆ సిన్సియారిటి లే ని ఫలితంగా వీరంతా కలిసి మాపైన దండయాత్రలు చేస్తున్నారు.

( అంతరాయం )

నేను మళ్లీ చెబుతున్నాను. వారు ఉత్తర్వులు ఇచ్చారు. ఇవ్వలేదని చెప్పడం లేదు. అవి పంచాయితీరాజ్ సెక్రటరి టేబుల్ వరకూ పోయాయి. ఆయన భద్రంగా తాళం వేసి పెట్టుకున్నారు. ఇచ్చారని అంటున్నారు. ఇవ్వలేదని నేను చెప్పలేదు. మిత్రులుమాట్లాడటప్పుడు చెప్పారు. మేము వచ్చిన తరువాత అధికారాలు తీసామన్నారు. నాకు అర్థం కావడం లేదు. ఆ రోజు మేము మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు గతంలో ఉన్న అధికారాలు, ఈ అధికారాలు చూస్తే, హస్తిమశకాంతరం తేడా ఉంది. ఈ దురవస్థ ఎప్పటి నుండి వచ్చిందంటే, 1985 నుండి ఈ బాడీస్ అన్నీ నిర్వీర్యమయ్యాయి. ఆరోజు నేను సమితి అధ్యక్షుడిగా ఉన్నాను. నిజంగా ఎం.ఎల్.ఏలకు ఎప్పుడూ అధికారాలు లేవు. శాసనసభలో కూర్చొని చట్టం చేసే విషయంలో సలహాలు ఇవ్వడం, చట్టాన్ని ఆమోదించేటప్పుడు చేయి ఎత్తడం, ఇష్టం లేకపోతే చేయి కింద దించడంతప్ప ఎగ్జిక్యూటివ్ పవర్ లేదు. మనకున్న రాజ్యాంగపరంగా మూడు బాడీస్ ఉన్నాయి. 1. ఎగ్జిక్యూటివ్, 2. లెజిస్లేటివ్ 3. జ్యూడీషియరి. ఈ జిల్లా పరిషత్ సభ్యులందరూ లెజిస్లేటివ్ పవర్స్ ఉన్నవారుతప్ప ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉన్నవారు కాదు. జిల్లా పరిషత్ అధ్యక్షులకు, మండలి అధ్యక్షులకు, సర్పంచులకు ఈ ముగ్గురికి మాత్రమే ఎగ్జిక్యూటివ్ పవర్స్ ఉన్నాయి. అవి మరచిపోయి మన రాజేంద్రప్రసాద్‌గారు కేవలం రాజకీయ లబ్ధి పొందాలనే దుగ్ధతో మాట్లాడుతున్నారుతప్ప ఎక్కడయినా ఎప్పుడయినా ఆలోచన చేశారా? జిల్లా పరిషత్ ఛైర్మన్లకు గతంలో

ఉన్నటువంటి పవర్స్ ఈ రోజు లేదు. ఒప్పుకుంటాను. ఆ పవర్స్ పునరుద్ధరించాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉంది. అదే కాకుండా, అభివృద్ధి కార్యక్రమాలకు చోటు ఉండాలి. డబ్బుంటే తప్ప వీలు కాదు. అందుకే ఈ ప్రభుత్వం ఈ రోజు పని చేస్తోంది. తప్పకుండా వారికి నిధులు, విధులు ఇవ్వడం జరుగుతుందని ఈ ప్రభుత్వం తరఫున హామీ ఇస్తున్నాను. వారు మాట్లాడితే ఇసుక, ఇసుక అంటున్నారు. అసలు వారుఏమి పవర్స్ ఇచ్చారు. ఇసుక వేలంపాటలో ఏమి పవర్ ఇచ్చారో చెప్పమనండి. అదేదో చెప్పుకోవచ్చు. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో గతంలొ తెలుగుదేశం ప్రభుత్వంఅధికారంలో ఉన్నప్పుడు జిల్లా పరిషత్తు మెంబర్ ఒక మెంబర్, మా డిపి నుండి ఒక మెంబర్, మైనింగ్ నుండి ఒక అధికారి కూర్చొని ఉంటారు. జాయింట్ కలెక్టర్ అధ్యక్షులుగా ఉండి ఆక్షన్ చేసేవారు. వీరందరూ స్పెక్టేటర్స్. ఛైర్మన్ కూడా ఒక మెంబర్. ఆయన కూడా ఒక సైలెంట్ స్పెక్టేటర్.

( అంతరాయం )

ఆయనకు తెలియకపోతే తెలుసుకొని రమ్మనమనండి. ఈ రోజు ఉన్న దానిలో చిన్న మార్పు జరిగింది. జిల్లా పరిషత్ ఛైర్మన్ మెంబర్‌గా లేరు. మెంబర్ లేనంతమాత్రాన ఈ పంచాయితీలకు, మండలాలకు, జిల్లాపరిషత్తులకు వచ్చిన నష్టం ఏమిటి? నాకు అర్థం కావడం లేదు. గతంలో 25, 50 శాతం వరకూ ఈ రేషియో ఉండేది. ఈ రోజు కూడా ఇసుకలో వచ్చిన దానిని అదే విధంగా పంచాయితీకి మండలానికి పంచుతున్నాముతప్ప ఆ రేషియోలో, అందులో మేము ఇంటర్‌ఫియర్ కాలేదు. అది అలాగే జరుగుతుంది. ఎందుకు గగ్గోలు పెడుతున్నారు. నాకు అర్థం కావడం లేదు. గతంలో కొంత మంది అక్కడున్న ప్రముఖులు పిల్ల చేష్టలు చేసి ప్రభుత్వానికి రావలసిన సొమ్ము సరిగ్గా రాలేని పరిస్థితులు కల్పించారనే ఉద్దేశ్యంతో జరిగిందని మనవిచేస్తున్నాను. అంతకన్నా మరొకటి జరగలేదు. వారుచెబుతున్నారు. గతంలో ఎన్నికల్లో మా సర్పంచులకు ఓటు హక్కు లేదు. దానికి ఈ ప్రభుత్వం బాధ్యతా? రాజ్యాంగంలో ఉన్న దానికి మేము చేసింది ఏమీ లేదు. కాన్స్టిటూషనల్ ఆబ్లిగేషన్‌తప్ప మరొకటి కాదు. మేము ఎన్నికలు నిర్వహించాముతప్ప మేము చేసింది కాదు. అది తెలుసుకోకుండా అక్కడ మాట్లాడుకోవలసినది ఇక్కడ మాట్లాడితే ఎలా? పంచాయితీకి ఫండ్స్ రావడం లేదు. ఎస్‌జిఆర్‌పై రాలేదు. అది కేంద్ర ప్రభుత్వం ఇచ్చేది. ఈనాడు మధ్య దళారుల చేతిలో పడి ప్రభుత్వం నష్టపోరాదనే ఉద్దేశ్యంతో ఈ నిధులు లేకుండా ఎంత కావాలంటే అంత ఇచ్చేటట్లు, అవసరం ఉండేటట్లు గ్రామీణ ఉపాధి హామీ పథకం పెట్టాము. దీని క్రింద ఆ కూలీలకు డైరెక్ట్‌గా డబ్బు పోతుంది. మధ్యలో ఉన్నవారికి మాట్లాడి చేసే అవకాశం లేకుండా మిస్‌యూజ్ చేయకుండా, కార్యక్రమం పెట్టడం జరిగింది. అక్కడ కూడా గ్రామ పంచాయితీ సర్పంచుల ఆధ్వర్యంలో జరుగుతోంది. ఏ పని చేయాలనేది గ్రామ సభ నిర్ణయం చేయాల్సినదే. ఇక్కడ డైరెక్ట్‌గా కూలీలకు డబ్బు పోయేటటువంటిది తప్ప సర్పంచ్ ద్వారానో, మరొకరి ద్వారానో పోవడం లేదు.

మ. 1.30

ఇది తప్పా మాకైతే అర్థం కావడం లేదు. కాని గ్రామంలో ఏ పని చేయాలన్నది నిర్దేశించే అవకాశం మాత్రం గ్రామ సర్పంచులకు రావాలి. గ్రామ సభకు మాత్రమే ఉందని నేను మనవి చేస్తున్నాను. వారు మాట్లాడుతున్నారు. పంచాయత్ రాజ్ డిపార్ట్‌మెంట్ బోడు అయిందని. వారు ఏదో అంటున్నారు. నాకు అయితే అర్థం కావడం లేదు. నిన్నడిగి మా ముఖ్యమంత్రి గారు ఎవరు పంచాయత్‌లో ఉండాలి? ఎవరు పి ఆర్ గా ఉండాలి. ఎవరు ఆర్‌డిఎస్‌కు ఉండాలి. ఉండాలని చెప్పవలసిన ఖర్మ మా ముఖ్యమంత్రి గారికి పట్టలేదు. పరిపాలన ఎఫెక్టివ్‌గా ఉండటానికి చేసినటువంటివి పరిపాలనా సౌలభ్యం కోసం వారి

యొక్క ఆలోచనా పరంగా నడిచే పరిస్థితే తప్ప, నువ్వూ నేనూ సలహాలు ఇస్తే చేయవలసిన అవసరం గౌ. రాజశేఖర రెడ్డి గారికి లేదని కూడా మనవి చేస్తున్నాను.

అలాగే, అధ్యక్షా, ఎక్కడా కూడా గతంలో ఇచ్చినటువంటి , ఉత్తర్వులు గాని, అధికారాలను గాని కుదింపు చేయడం గాని జరగలేదని నేను మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం నూటికి నూరు పాళ్లూ వాటికి కట్టుబడి ఉంది. మేం ఖచ్చితంగా ఉత్తర్వులు ఇచ్చేప్పుడు మళ్లా రివైజ్డ్ ఆర్డర్స్ ఇస్తాము. ఇచ్చిన 25 జీవోలను క్యాన్సిల్ చేసి మళ్లి రివైజ్డ్ జీవోలు ఇచ్చి, అవి విడుదల చేసే రోజు ఈ పంచాయతులకు విధులు నిధులు కూడా స్పష్టంగా చెప్పడం జరుగుతుంది అనే మాటను మనవి చేస్తున్నాను.

దురదృష్టవశాత్తు కొంత మంది చదువుకోని వారు కూడా సభ్యులుగా వస్తున్నారు. అన్ని వర్గాలలో కూడా మంచి వాళ్లు చెడ్డ వాళ్లు ఎలా అయితే ఉన్నారో, అలాగే ఈ పంచాయతీలలో కూడా కొంత మంది చెడ్డ వారు వస్తున్నారు. కొంత దుర్వినియోగం జరుగుతోంది. నేను మూసంలో రెండు మాట్లు అయినా క్వాసీ జ్యుడీషియల్ పవర్సును ఉపయోగించి , కోర్టును ఏర్పాటు చేసి వచ్చినటువంటి కేసులను పరిష్కారం చేయవలసి వస్తున్నది. అందువల్ల వీటిలో కుడా ఎక్కువగా నిరక్షరాస్యులు వస్తున్నారు.

ఈ విషయమై గతంలో నేను ఒక మాటు ప్రయత్నం చేశాను. ఏ రకంగా అయితే ఇద్దరు పిల్లలుంటే బాగుంటుందని. ఇద్దరు పిల్లలంటే ఎవరి పైనో కక్ష సాధించడానికి కాదు, ఇది ఫస్టు స్టెప్ కాబట్టి. పంచాయతీలలో మినిమంగా అందరూ పార్టిసిపేట్ చేసేటువంటిది. కాబట్టి దీనిలో గ్రామాలలో నుంచి ముందుగా మొదలు పెడితే గ్రామాల నుంచి పై వరకూ అది పోతుందన్న ఒక సదుద్దేశ్యంతో ఇద్దరు పిల్లలకు మాత్రమే అనే నిబంధన పెట్టాము. దీనిని ఎమ్మెల్యేలకు పెట్టాలనే మా భావన. మంచిదే, అది వస్తే మంచిదే.

అలాగే, ఈ విద్య విషయంలో కూడా మినిమం క్వాలిఫికేషన్ ఉండాలని గతంలో నేను ప్రయత్నం చేయడం జరిగింది. దురదృష్టవశాత్తూ, ఏ ఒక్క పార్టీ కూడా దానికి సహకరించ లేదు. దానితో ఫలితం ఈరోజు నిరక్షరాస్యులుగా ఉన్నటువంటి వారి దగ్గర మరింత ఎక్కువగా మిస్‌యూజ్, మిసప్రాప్రియేషన్ జరుగుతోంది. ప్రతి 15 రోజులకూ ఒకసారి 10 కేసులయినా నాకు వస్తున్నాయి. కాబట్టి మీ అందరూ అనుభవజ్ఞులు, పెద్దల సభ. వయసులో పెద్ద వారు మీరు కాకపోవచ్చు కాని, ఆలోచనలో అయినా పెద్దగా చేయగలరు అన్న విశ్వాసం, నమ్మకం నాకు ఉంది. మీరందరూ కూడా ఈ విషయంలో అభ్యుదయ భావాలతో దీనిని తీసుకు రావడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తూ, ఈ విషయంలో పవర్స్ డెలిగేట్ చేయాలి. డెలిగేషన్ పేపర్ల మీదే కాకుండా నిధులు ఇచ్చి చేయాలనే మా ఉద్దేశ్యం . అది తప్పకుండా జరుగుతుందని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఎవరు ఏం మాట్లాడారు? బిల్లు మీద ఒక్కరు మాత్రమే, లక్ష్మణ్ గారు ఒక విషయం చెప్పారు. వారు ఏం చెప్పారంటే మేం వెళితే మేయర్సుకు అధికారాలు లేవని చెప్పారు. నేను వెళ్లి కమీషనరును కలిసి వచ్చాను. మేయరు దగ్గరకు వెళ్ల లేదు అని చెప్పారు. పాపం ఆయనకు మేయరు దగ్గరకు వెళ్లడం ఇష్టం ఉండి ఉండదు. కానీ అధ్యక్షా, ఈ రోజు ఒక పాయింట్ మీద మాట్లాడారు పెద్దలు. 74 వ రాజ్యాంగ సవరణ ప్రకారం మేం దాదాపు వారికి 18 ఐటెమ్సు బదిలీ చేశాం . అంతేగాకుండా

మేయర్సుకు ఒక ప్రత్యేకమైన పరిస్థితి కల్పించాం అధ్యక్షా. వారున్నప్పుడు ఉన్నది కాకుండా స్టాండింగ్ కమిటీ అని ఒకటి ఉండేది. మేయర్సు ఏమీ పనిచేయడానికి అవకాశం లేదు. స్టాండింగ్ కమిటీ ఛైర్మనే సర్వాధికారిగా ఉండే వారు. మా రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ స్థానిక సంస్థలలోని ఈ పెద్ద హర్డిల్ని , స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ని తీసి వేసి వారికి ఉన్న అధికారాలన్నింటినీ కూడా మేయర్సుకు ఇవ్వడం జరిగింది. అయ్యా ఈ రోజు పట్టణాలలో విప్లవాత్మకమైన మార్పు వచ్చింది. ప్రగతి జరుగుతుంది. ఈ రోజు అనేకమైనటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. వేలాది కోట్లాది రూపాయలు మా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా టెంత్, లెవెంత్, ట్వెల్త్ ఫైనాన్సు కమీషన్సు ద్వారా ఇవ్వడమే కాకుండా కేంద్ర ప్రభుత్వంలో ఉన్నటువంటి అనేక సంస్థల ద్వారా వేలాది కోట్ల రూపాయలు తీసుకువచ్చి ఈ రోజు మునిసిపాలిటీలకు ఒక మార్గదర్శకాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దానికి ఉదాహరణే ఈ రోజు రాజీవ్ గృహకల్ప, రాజీవ్ స్వగృహ, ఇందిరమ్మ డివిజెన్సు , ఇందిరమ్మ క్రాంతి పథం అన్న ఒక వినూత్నమైన , ప్రత్యేక మైన పథకాలను మునిసిపాలిటీలలో ఏర్పాటు చేయడం జరిగింది. మైక్రో ఫైనాన్సు వల్ల అధిక వడ్డీల వల్ల ప్రజలు బాధలు పడుతుంటే, వేదన పడుతుంటే దానిని తగ్గించి బ్యాంకులతో మాట్లిడి , సర్వే చేసి పేద వారికి ఎన్ని కోట్లాది రూపాయలు అప్పులు ఉన్నాయో తెలుసుకుని ఆ అప్పులు బ్యాంకు నుంచి లోన్సు పావలా వడ్డీకి తీసుకుని , పావలా వడ్డీకి తీసుకోవాలని చెప్పి, ఆ వేదన పడే పేద వారికి అప్పులు ఇప్పించడం జరిగింది. బ్యాంకుల ద్వారా పరపతి సౌకర్యం కల్పించాం, గృహ వసతులను కల్పిస్తున్నాం . అందుచేత, పెద్దలు ఎందుకు మాట్లాడలేదు అంటే, మునిసిపాలిటీలు బాగా ఎదుగుతున్నాయి, వాటిలో బాగా ప్రగతి ఉందని తెలియజేస్తున్నాం . వారి టైంలో ....

(అంతరాయం )

బాబూ రాజేంద్ర ప్రసాద్ గారూ మీరూ నేనూ చెప్పలేము. ఎందుకంటే మన ఇద్దరం సర్పంచులుగా చేశాం. అందుచేత మునిసిపాలిటీలలో మీరు లేరు. మునిసిపాలిటీలో ఉన్న వీరభద్ర రావు గారు ఏమన్నా మాట్లాడతారంటే, వారూ ఏమీ మాట్లాడ లేదు. రాజేంద్ర ప్రసాదు గారూ, మన ఇద్దరం సర్పంచులుగా చేశాం . 20, 22 సంవత్సరాలు సర్పంచులుగా పని చేశాం ఆ అనుభవం ఉంది మాకు. దాని మీద మాట్లాడారు. సంతోషం . అది మంచో చెడో ఏదైనా గానీ. ఇందిరా గాంధీం గారి పేరు మీద , లేదా రాజీవ్ గాంధి గారి పేరు మీద ఈ పట్టణాలలో కూడా ఎంతో ఉన్నతమైన ప్రగతిని మేం సాధించాం. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ఈ సంస్థలన్నీ కూడా పటిష్టంగా ఉండాలని , వాటి ద్వారా ప్రజలకు మేలు జరగాలని , సత్ఫలితాలు సాధించాలన్న దృఢమైన దృక్పథంతోనే ఈ రోజు ముఖ్యమంత్రి గారు పట్టణాల అభివృద్ధిని చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు పట్టణీకరణ జరిగిపోతున్నది. మేం అధికారంలోకి రాక ముందు జనమంతా కూడా పట్టణాలకు చేరిపోతున్నారు. ఎందుకంటే అక్కడ బ్రతుకు తెరువు లేదు. ఎంప్లాయిమెంటు లేదు. అనేక మైన కష్టాలతో పట్టణాలకు వస్తే వారు ఇళ్లు కట్టే వారి వద్ద కూలీలుగానో, తాపీ పని వారి గానో బ్రతకాలన్న ఉద్దేశ్యంతో వారు బ్రతుకు తెరువు కోసం ఇక్కడకు వచ్చే వారు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం అభివృద్ధి జరిగింది. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక మైననటువంటి ప్రగతి కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వం నుంచి ఎంప్లాయిమెంటు గ్యారంటీ స్కీం తెచ్చాము. కేంద్ర ప్రభుత్వం నుంచి చెరువులు బాగు చేయడానికి ఇందిరా ట్యాంక్సు స్కీమును తీసుకు రావడం జరిగింది. ఈ రోజు గ్రామీణ ప్రాంతంలోని రైతాంగం ముఖ్యమంత్రి వారి వద్దకు వచ్చి ఒక్క నెల రోజులు ఈ పనులు మీరు ఆపండి. అయ్యా, ఈ సీజనులో మాకు కూలీలు దొరకడం లేదు అనే ఒక మహోన్నతమైన పరిస్థితి వచ్చి , ఆడ మగ అనే తేడా లేకుండా ఈ రోజు పట్టణాలకు రాకుండా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లిపోయే పరిస్థితి ఉంది. ఈ

రోజు వలసలు పోయే పరిస్థితి గణనీయంగా ఉంది. అందుచేత అనేకమైన మంచి కార్యక్రమాలు పట్టణాలలో మేం తలపెట్టాం . పని చేస్తున్నాం . మేము కూడా బాధ్యతలను 74 వ రాజ్యాంగ ప్రకారం విధులను వారికి అప్పగించాము. విధులను వారికి బదిలీ చేశాము. జీవో ఇష్యూ చేశాం. మునిసిపాలిటీల ద్వారా 18 విధు లను వారికి అప్పగించడం జరిగిందని నేను మనవి చేస్తున్నాను.

అందుచేత ఇంకా ఎన్నో కార్యక్రమాలను జెఎన్ఎమ్ఆర్‌పై , యుఐడి ఎస్ఎస్‌గానీ, ఎపిఎస్‌టి గాని మురికి వాడల నిర్మాణం చేయడానికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి , మురికి వాడలలో అనేక కార్యక్రమాలను చేస్తున్నాం . బహుశా స్పోక్స్‌మెన్ మన వీరభద్ర రావు గారు , రాజేంద్ర ప్రసాద్ గారు మునిసిపాలిటీని వదలి పెట్టారు. మరి ఏం మాట్లాడి ఏం వుంది? మునిసిపాలిటీలలో బ్రహ్మాండంగా జరుగుతోంది. మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయని వదలి పెట్టారు. సంతోషం. వారిని నేను అభినందిస్తూ నేను అందుచేత ఇవ్వాళ ఈ మూడున్నర సంవత్సరాలలో అన్ని రంగాలలో ఏ విధంగా ప్రగతిని సాధించినామో అలాగే మునిసిపాలిటీలలో కూడా అత్యున్నతమైన ప్రగతిని సాధించి, మురికి వాడల నిర్మూలనకు అనేకమైనటువంటి ఇంకా వసతులు కల్పించడానికి ఈ ప్రభుత్వం పని చేస్తుంది. ఇంతకంటే నేను ఎక్కువగా చెప్పవలసిన అవసరం లేదు. మంత్రి గారు అన్ని విషయాలూ చెప్పారు. అందుచేత , ఇవ్వాళ రాజశేఖర రెడ్డిగారు చేస్తున్న ఏ కార్యక్రమాన్ని అయినా విమర్శించే హక్కు గాని, అవకాశం గాని తెలుగు దేశానికి గానీ, మరి ఎవరికి గానీ లేదు అనే విషయాన్ని నేను స్పష్టంగా తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.40.

## ప్రకటనలు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పాస్ కాబడిన బిల్లుల గురించి

MR.CHAIRMAN: Before going to the clarifications, there are few important announcements. I received few messages from the Hon'ble Speaker.

In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy of each of the following Bill as Passed by the Andhra Pradesh Legislative Assembly on 14-11-2007 and signed by me.

1. The Andhra Pradesh Metropolitan Planning Committee Bill, 2007 (L.A.Bill No.24 of 2007)
2. The Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2007 (L.A.Bill No.25 of 2007)
3. The Andhra Pradesh Chit Funds (Amendment) Bill, 2007 (L.A.Bill No.26 of 2007)
4. The Andhra Pradesh Value Added Tax (Fifth Amendment) Bill, 2007 (L.A.Bill No.27 of 2007)
5. The Andhra Pradesh Value Added Tax (Sixth Amendment) Bill, 2007 (L.A.Bill No.28 of 2007)

The other message.

In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy of each of the following

Bill as Passed by the Andhra Pradesh Legislative Assembly on 14-11-2007 and signed by me.

1. The Andhra Pradesh Horticultural University Bill, 2007 (L.A.Bill No.23 of 2007)
2. The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2007 (L.A.Bill No.21 of 2007)
3. The Andhra Pradesh Value Added Tax (Fourth Amendment) Bill, 2007 (L.A.Bill No.22 of 2007)
4. The Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2007 (L.A.Bill No.20 of 2007)

Another announcement to be made by me.

## కౌన్సిల్‌లో 16-11-2007 నాడు చర్చకు చేపట్టబడు బిల్లులను గురించి

"I am to announce to the House that the following Bills will be taken up by the Council on tomorrow, the 16th November, 2007 and the amendments to the Bills will be received upto 4.00 p.m. today."

1. The Andhra Pradesh Chit Funds (Amendment) Bill, 2007 (L.A.Bill No.26 of 2007) (As Passed by Legislative Assembly)
2. The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2007 (L.A.Bill No.21 of 2007) (As Passed by Legislative Assembly)
3. The Andhra Pradesh Value Added Tax (Fourth Amendment) Bill, 2007 (L.A.Bill No.22 of 2007) (As Passed by Legislative Assembly)
4. The Andhra Pradesh Value Added Tax (Fifth Amendment) Bill, 2007 (L,A.Bill No.27 of 2007) (As Passed by Legislative Assembly)
5. The Andhra Pradesh Value Added Tax (Sixth Amendment) Bill, 2007 (L.A.Bill No.28 of 2007) (As Passed by Legislative Assembly)
6. The Andhra Pradesh Tax on Entry of Goods into Local Areas (Amendment) Bill, 2007) (L.A.Bill No.20 of 2007) (As Passed by Legislative Assembly)

Yes, now the Leader of the Opposition.

## లఘుచర్చ(కొనసాగింపు)

### స్థానిక సంస్థల పనితీరు గురించి చర్చ మరియు మంత్రిగారి జవాబు

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మున్సిపాలిటీల మీద మాట్లాడడానికి సమయం సరిపోవడం లేదని మున్సిపల్ మినిష్టర్‌గారు చెప్పారు. స్థానిక సంస్థలకు చెందిన సర్పంచులు, ఎంపిటిసిలు రాష్ట్ర వ్యాప్తంగా చాలా కాలంగా ఆందోళన చేస్తున్న కారణంగా పంచాయతీ శాఖ గురించి ఎక్కువ స్ట్రెస్ చేద్దామనుకున్నాం ఈ సెషన్‌లో . మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించి కూడా సమస్యలున్నాయి, లేకపోలేదు. మంత్రిగారు ఏవైనా సమస్యలుంటే పరిష్కారం చేస్తారనుకున్నాం . పంచాయతీరాజ్ మినిష్టర్‌గారు గట్టివారు, లొంగే మనిషి కాదు.

సార్, మంత్రిగారు చాలా ఆకర్షణీయంగా ఉపన్యాసం ఇచ్చారు. కానీ ఏమీ ఫలితం కనబడలేదు. ఏమైనా హామీలు ఇస్తారేమో అనుకున్నాం, 14 వ తారీఖుకల్లా అధికారాలు ఇస్తామని చెప్పినటువంటి మంత్రి గారు ఈరోజు సభలో ఖచ్చితంగా కొన్ని ఉత్తర్వులు సభ ముందు ఉంచుతారని ఆశపడ్డాం . దీని కోసం రాష్ట్ర మంతటా నిరీక్షిస్తున్నారు. మంత్రిగారు ఖచ్చితంగా రియాక్ట్ అవుతారని అనున్నాం . నిధులు ఇవ్వడానికి సిద్ధంగా వున్నాం గానీ కొంత టైము పడుతుందని చెప్పడం జరిగింది. దానికి విచారిస్తున్నాం . ఇందిరమ్మ కమిటీ లో సర్పంచులతో బాటు మరి కొంతమందిని నామినేట్ చేయడం జరిగింది. సర్పంచు రికమెండ్ చేసిన వారిని కమిటీలో వేయాలని జీఓ వుంది. దాని ప్రకారం ఎక్కడా అమలు కావడం లేదు. సర్పంచులు సిఫారసు చేసిన పేర్లను ప్రక్కన బెట్టి సెక్రటరీ చెప్పిన పేర్లను పెట్టారు. దాన్ని మీరు కూడా యాక్సెప్ట్ చేయడం జరిగింది. దీని మూలంగా పంచాయతీ కమిటీలు నిర్వీర్యమైపోయాయి. పంచాయతీ కమిటీలకు సమాంతరంగా ఇందిర మ్మ కమిటీలను ఏర్పాటు చేయడానికి జారీ చేసిన జీఓ ను రద్దు చేసి, ఇందిరమ్మ కమిటీలను రద్దు చేసి పంచా యతీలకే పూర్తి అధికారాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటారా?

యస్ఎఫ్‌సి, టెన్త్ ఫైనాన్స్ కమిషన్ మొదలైన గ్రాంట్స్ ఏవైతే వున్నాయో వాటి గురించి నిన్న చెప్పడం జరిగింది. పంచాయతీలకు, స్థానిక సంస్థలకు రావలసిన నిధులను ఇందిరమ్మ పథకానికి మళ్లించడం జరిగింది. ఆవిధంగా నిధులు మళ్లింపు జరగకుండా చూస్తారా? నిధులు బయట చాలా వున్నాయని చెబుతున్నారు కాబట్టి వాటిని ఇందిరమ్మ పథకానికి ఉపయోగించుకోండి. పంచాయతీలకు, స్థానిక సంస్థలకు వచ్చే నిధులను డైవర్ట్ చేయకుండా మీరు స్పష్టమైన హామీ ఇస్తారా?

అదే విధంగా పంచాయతీల క్రింద వున్న రోడ్లు వేయాలన్నా, చెరువులు త్రవ్వాలన్నా, అన్నింటికి కూడా పంచాయతీ సర్పంచును పక్కన బెట్టి రూ. 5 లక్షల వరకు నామినేషన్ మీద పనులు ఇవ్వవచ్చంటూ ఆ పనులు నామినేషన్ పద్ధతిలో ఇస్తున్నారు. కాబట్టి ఆ పనులు స్థానిక సంస్థలకు సంబంధం లేకుండా జరుగుతున్నాయి. మండలంలో గానీ, గ్రామ పంచాయతీలో గానీ ఆ రకంగా నామినేషన్ పద్ధతిలో పనులు చేయవచ్చని చెబు తున్న జీఓ ను రద్దు చేసి, స్థానిక సంస్థలకే ఈ అధికారాలు ఇవ్వడానికి మీరు సిద్ధంగా వున్నారా?

అదే విధంగా స్టాంపు డ్యూటీలో స్థానిక సంస్థలకు మూడు శాతం వాటా వుండేది. అందులో రెండు శాతం కట్ చేసి కేవలం ఒక్క శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతోంది. దాని వల్ల స్థానిక సంస్థలకు రాబడులు తగ్గిపోతున్నాయి. కావున దాన్ని యథాతథంగా మూడు శాతం చేయడానికి మీరు ఆమోదం తెలుపుతారా? స్థానిక సంస్థలకు అధికారాలను ఇచ్చే విషయంలో టైమ్ బౌండు పెట్టుకుని, ఈ టైముకల్లా ఇస్తామని డేటు ఏమైనా మీరు చెప్పగలరా? ప్రొటోకాల్ రూల్స్ చాలా వున్నాయి. ఎంఎల్‌సి ప్రొటోకాలు వుంది, స్థానిక ప్రజాప్రతినిధుల ప్రొటోకాల్ వుంది, కాని ఈ ప్రొటోకాల్ ఏమాత్రం అబ్జర్వ్ చేయడం లేదు. రాజకీయపరంగా వెళుతున్నారు, ఎవరి మీద కోపం వుంటే వారి పేర్లు తీసేయడం జరుగుతోంది. మా నియోజకవర్గం వచ్చిన పుడు మీరు ఎక్స్‌పీరియన్స్ చేశారు. ఏ పార్టీకి చెందిన వారైనా, స్థానిక సంస్థలకు చెందిన ప్రజాప్రతినిధులు ఎవరైతే వున్నారో వారి పేర్లు తప్పనిసరిగా ఉండాలని జీఓ లున్నాయి. ఎంఎల్‌సి తాలూకు పేర్లకు టాప్ ప్రయా రిటీ ఇవ్వమని చెప్పడం జరిగింది. దీన్ని అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటారా? ఆవిధంగా అమలు చేయనటువంటి అధికారుల మీద చర్యలు తీసుకోవడానికి మీరు ఏవిధమైన హామీ ఇస్తారని అడుగు తున్నాం .

ఇందిరమ్మ పథకంలో ఎంపికైన లబ్ధిదారుల లిస్టు లభ్యం కావడం లేదు, గ్రామ సభలో వుంచాలని రూల్స్ వున్నాయి. లబ్ధిదారులను గ్రామ సభలోనే ఎంపిక చేయాలని రూల్స్ వున్నాయి. అదీ అమలు జర గడం లేదు. కనీసం సర్పంచు ఆ లిస్టును సంపాదించుకోవడానికి సమాచార చట్టం క్రింద ఆయన ఒక దర ఖాస్తు పెట్టుకుని ఆ లిస్టును అడుగుతున్నటువంటి పరిస్థితి వుంది. అలా కూడా ఇవ్వడం లేదు. కాబట్టి సర్పంచుల తాలూకు హక్కులను కాపాడడానికి మీరేమైనా చర్యలు తీసుకుంటారా? తెలియజేయాలని కోరుతు న్నాను.

మ.1.50

శ్రీ బి. చంగల్‌రాయుడుః అధ్యక్షా, తమ ద్వారా మంత్రిగారికి కొన్ని విషయాలు తెలియచేయదలచాను. ఆ ప్రభుత్వమయినా, ఈ ప్రభుత్వమయినా కావచ్చు. పంచాయితీలు పటిష్టంగా ఉండాలనే ఉద్దేశ్యంతో చెబుతున్నాను. థర్డ్ స్టేట్ ఫైనాన్స్ సమావేశానికి మంత్రిగారు వచ్చారు. పంచాయితీలు బలోపేతం చేయడానికి కొన్ని సూచనలు చేసాను. వాటిని సభ దృష్టికి తీసుకువస్తాను. ఆ రోజు మంత్రిగారున్నారు. గతంలో సర్పంచ్ జీతాలు కట్ చేసి కరెంట్ ఛార్జీలు కట్టారు. ఉదయం కరెంటు మీద చర్చ జరిగినప్పుడు నా ఆవేదన చెప్పాను. గ్రామ పంచాయితీలు కరెంటు ఛార్జీలు కట్టనందువల్ల కనెక్షన్ కట్ చేయవలసిందిగా చెప్పారు. ప్రతీ ఒక ఊర్లో కళ్యాణమండపాలు, ఫంక్షన్ హాల్సు ఉంటున్నాయి. వాటిల్లో పెళ్లిళ్లు చేసుకుంటున్నారు, ఫంక్షన్స్ చేసుకుంటున్నారు. అక్కడే చెత్తా, చెదారాలు వదలుతున్నారు. ఆ పంచాయితీ, మున్సిపాలిటి వారు ఎత్తుతున్నారు. వారి వద్ద కనీసం రు.1,000 పన్ను వసూలు చేస్తె బాగుంటుంది. కార్పొరేట్ కాలేజీలు రంగారెడ్డి జిల్లా చుట్టుప్రక్కల కాలేజీలు ఉన్నాయి. వారంతా హాస్టల్స్, మెస్సులలో ఉంటారు. అక్కడి చెత్తా,చెదారాలు అక్కడి గ్రామ పంచాయితీలే ఎత్తివేయాలి. తిరుపతి చుట్టుప్రక్కల కళ్యాణమండపాలు 150 వరకూ ఉన్నాయి. ప్రతిఒక్క ఫంక్షన్ జరగడం, విస్తరాకులు పారవేయడం, మున్సిపాలిటీలు ఎత్తివేయడం, వారి వద్ద నుండి ఎంతో అంత వసూలు చేసి మున్సిపాలిటి, గ్రామపంచాయితీలను అభివృద్ధి చేయాలని కోరుతున్నాను. ఫ్యాక్టరీలవారు లాభాలు పొందుతున్నారు. వారు త్రైమాసిక ఆదాయం, ఆరు నెలల ఆదాయమని అంటున్నారు. తిరుపతి చుట్టుప్రక్కల ఒక గ్రామ పంచాయితీలో ఒక ఫ్యాక్టరీలో రు.45 కోట్ల ఆదాయం వస్తుంది. అలా వచ్చే ఫ్యాక్టరిలలో అందులో నుండి 25 శాతం చుట్టుప్రక్కల పంచాయితీల అభివృ ద్ధికిగాను ఖర్చు పెట్టాలి. అటువంటి చట్టాన్ని తీసుకురావలసిందిగా కోరుతున్నాను. ఈ మధ్య నిజామాబాద్ జిల్లాలో సభ్యులు, మిత్రులు వెంకట రామిరెడ్డి గారు చూసారు. గ్రామపంచాయితీ సర్పంచ్‌ని ఎన్నుకొన్నప్పుడు అక్కడున్న గ్రామ కమిటీలు మేనేజ్ చేస్తూ, కేవలం సంతకాలకుమాత్రమే సర్పంచ్‌ను పరిమితం చేశారు. నేను ఆర్టికల్ కూడా చదివాను. చిత్తూరు జిల్లాలో ఒక గ్రామపంచాయితీలో 100 చింతచెట్లను సర్పంచ్ నాటించారు. దాని వల్ల రు.1.50 లక్ష వస్తోంది. ఇవి చేయడానికి కదా వీరుండేది. నేను తిరుపతి నుండి కోడూరు వెళుతూ ఉంటాను. దారిలో అక్కడంతా కోతులు రోడ్ల మీద ఉంటాయి. ప్రతి రోజు అడవి నుండి వస్తూ, ఆ దారిలో వచ్చిపోయే భక్తులు అరటికాయలు, నిమ్మకాయలు, శనక్కాయలు వేస్తూ ఉండడంవల్ల అవి పరాన్న జీవులుగా మారాయి. అవి అడవులకు పోవడం లేదు. రోడ్ల మీదకు ఏ కార్ వస్తుందాఅనీ, ఏమి ఇస్తారాఅనీ, తిని పోదామాఅని అవి చూస్తూఉంటాయి. పంచాయితీలను పుష్కలంగా పటిష్టం చేయడానికి ఇంకా కొన్ని సూచనలు తెలియచేస్తాను. గ్రామ పంచాయితీ సర్పంచులకు చెక్‌డ్రా పవర్స్ ఉన్నాయి. గ్రామ పంచాయితీ అధ్యక్షులు చెక్ డ్రా చేస్తారు. తరువాత యం.బి. రికార్డ్ చేసుకుంటారు. వారు ముందు యం.బి. రికార్డ్ చేసిన తరువాత డ్రా చేసేటట్లు చట్టం తేవాలి. ముందే డ్రా చేసుకుంటారు. మా సభ్యులు

రెడ్డపరెడ్డిగారు కూడా చెప్పారు. మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసేటప్పుడు ఏదయినా, అరియర్స్ ఉంటే అప్పుడు డబ్బులు కట్టవలసి ఉంటుంది. లేకపోతే అడిగేనాథుడే లేడు.

శ్రీ గిడుగు రుద్రరాజు: మున్సిపల్ శాఖామాత్యులు చాలా విషయాలు చెప్పారు. ఈ 33 శాతం రిజర్వేషన్ వల్ల రాష్ట్రస్థాయిలో మున్సిపాలిటీలలో మహిళామణులు ఛైర్మన్‌గా ఉన్నారు. కార్పొరేషన్స్ చూసినట్లయితే, విశాఖపట్టణంలో 72 నుండి 30 మునిసిపల్‌వార్డ్స్ ఉంటాయి. పట్టణానికి దూరంగా ఉండే గ్రామపంచాయితీలలో పారిశుధ్యం ఇతర విషయాలు చూడాలంటే ఒక వాహనం అవసరం ఉంటుంది. చాలా మంది మహిళాసోదరీమణులు దీని గురించి మాట్లాడారు. అది వాస్తవమే. ఫోర్ వీలర్‌కి సంబంధించి అలవెన్స్, కనీసం వారానికి రెండు మూడు సార్లు కాంట్రాక్ట్ పద్ధతిలో అయినా మున్సిపల్ ఛైర్మన్లకు వాడుకునేందుకు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. డిపిసిలలో కౌన్సిలర్స్, కార్పొరేటర్స్, జడ్‌పిటిసిలకు సభ్యత్వం ఇచ్చారు. ఆ రేషియో ప్రకారంగా మెంబర్స్ అయ్యారు. దానిని ఎక్స్‌టెన్షన్ చేసి గ్రామస్థాయిలో ఉన్న ఎంపిటిసిలకు, లేకుంటే మండల ప్రజాపరిషత్తు అధ్యక్షులకు ఏమైనా ప్రాతినిధ్యం ఇచ్చే అవకాశం ఉందా? లేకుంటే వారేమైనా కోఆప్ట్ చేసుకునే అవకాశం ఉందా?

శ్రీ వై. వెంకట బాబూ రాజేంద్రప్రసాద్(కృష్ణా): అధ్యక్షా, చాలా సంతోషం. గౌరవ మంత్రిగారు ఏదో సామెత చెప్పినట్లు కర్ర విరగనట్లు, పాము చావనట్లు చక్కగా వారికి ఉండే సహజసిద్ధమైన ధోరణిలో తప్పించుకుని వెళ్లారు.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: మీ అటువంటి అర్భకుడిని చూసి తప్పించుకునే పరిస్థితి లేదు.

( అంతరాయం )

అర్భకుడు అంటే తప్పు పదం కాదు. తప్పు పదం అని వారు భావిస్తే, నేను ఆ పదం విత్‌డ్రా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. అర్భకుడు అంటే సన్ననివాడుఅని నా అభిప్రాయం. వారి లాంటి వీక్ బాడీ ని చూసి పరిగెత్తిపోయే పరిస్థితిలో లేను. వారికి ఆ పదం తప్పు అనిపిస్తే ఆ పదాన్ని విత్‌డ్రా చేసుకుంటాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అర్భకుడు (శ్రీ వెంకటబాబురాజేంద్ర ప్రసాద్‌ని చూపిస్తూ ) ఆయన కాదు, నేను.

మిస్టర్ ఛైర్మన్: మీరు కాదు, మీరు విశారద, ఆయనే ఇన్నోసెంట్.

శ్రీ వై. వెంకట బాబూ రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, మంత్రిగారికి ఫరవాలేదని చెప్పండి. మేము అంతకన్నా ఎక్కువే పడ్డాము. ప్రజల కోసం పడతాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: నేను చాలా గౌరవంగా చెబుతున్నాను. నా అభిప్రాయం థిన్ మ్యాన్‌అని అనుకుంటున్నాను. అది కాదంటే, నేను అన్‌కండీషనల్‌గా వారు అడగకముందే విత్‌డ్రా చేసుకుంటానని చెప్పాను. అది అర్థం చేసుకోకపోతే వారి ఖర్మ, నేను ఏమి చేస్తాను.

శ్రీ వై. వెంకట బాబూ రాజేంద్రప్రసాద్‌: గౌరవ మంత్రిగారికి తమ ద్వారా తెలియచేసేదేమంటే, శాసన మండలి ఓటు హక్కు గురించి మాకు సంబంధం లేదని అప్పుడు అన్నారు. ఎంపిటిసిలకు ఇచ్చారని అన్నారు. యంపిటిసిలకు రాజ్యాంగబద్ధంగా వచ్చింది. మేము తీసి వేసామని స్పష్టంగా ఒక పత్రికలో ఇంటర్వ్యూ వచ్చింది. గౌరవ మంత్రిగారు చెప్పారు. సర్పంచులకు శాసనమండలిలో ఓటు హక్కు కల్పించాము, ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రిగారు, నేనూ, అధికారులు అందరూ కలిసి ఉమ్మడిగా తీసుకున్నాము. సర్పంచులకు ఓటు హక్కుపై పునరాలోచన లేదని 4.10.06న వార్త పత్రికలో ఇంటర్వ్యూ ఇస్తూ మంత్రిగారన్నారు.

MR.CHAIRMAN: The Constitutional Provision is this. This Act was passed by both the Houses of Parliament, Rajya Sabha and Lok Sabha. Before that, Standing Committee of the Parliament considered all these aspects and submitted a Report to the Parliament. On the basis of the Report, both the Houses passed the Act. The Act was done by the Parliament, not by the local Government. ఈ ప్రభుత్వం ప్రిపేర్ చేసిన ఫైల్ ప్రకారంగా, అది అప్రూవ్ అయింది.

శ్రీ వై. వెంకట బాబూ రాజేంద్రప్రసాద్‌: మంత్రిగారు పంచాయితీరాజ్‌గురించి మాట్లాడే హక్కు నాకు లేదని అన్నారు. నాకు ఉందని అనుకుంటున్నాను. గత ప్రభుత్వంలో ఎక్కువ ఉద్యమాలు చేసింది నేనే. ఒక్కసారి చరిత్ర చూసుకుంటే ఆ చేసిన దాని మీద నారా చంద్రబాబునాయుడుగారు అప్పుడు అన్నారు.

( అంతరాయం )

నేను చెప్పింది శూన్యమో, ఫుల్ ప్యాక్‌డో తెలుస్తుంది. 105 జీ.ఓలు రు.1,200 కోట్లకు సంబంధించి ఉంది. వారికి పంపిస్తాను. పరిశీలన చేయమనండి. అక్కడ ఆ ప్రభుత్వం నుండి సాధించుకున్నాము. వారు అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలయింది. అప్పటి నుండి అడుగుతూ ఉంటే, ఉన్నవి తీసివేస్తున్నారు. కొత్తవి ఇవ్వకపోగా వారు ఇలా మాట్లాడుతున్నారు. మేము మ్యాపింగ్ చేస్తున్నామని అన్నారు. నిన్న నవంబర్ 14కి, 16వ వాయిదా వేశారు. 14న ఇవ్వకపోగా ఈ రోజు 17వ వాయిదా ఇచ్చారు. దయచేసి తమద్వారా అడిగేదేమంటే, నేను ఎగ్జాజరైజ్‌గా చెప్పడం లేదు

మ.2-00

దయచేసి మీరు ఇప్పటికైనా సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలను నేరుగా కలిసి మాట్లాడండి. వారు ఎంత బాధపడుతున్నారో, ఏవిధంగా కన్నీళ్లు పెట్టుకుంటున్నారో మీకు తెలుస్తుంది. నేను రాజకీయాలను గురించి మాట్లాడంలేదు.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

MR.CHAIRMAN: Already it is 2.00 p.m. మీరెందుకు మాట్లాడుతారు. మంత్రిగారు సభలో ఉన్నారు కావున వారు సమాధానం చెబుతారు.

శ్రీ వై.వి.బాబూ రాజేంద్ర ప్రసాద్‌: అధ్యక్షా, గౌరవసభ్యులు, మంత్రిగారు కూడా చెప్పారు. దురదృష్టవశాత్తు రాష్ట్రంలో పంచాయితీ సర్పంచులు అవినీతికి పాల్పడుతున్నారని ఒకరకంగా ఫోకస్ చేసి , ఎంపీటీసీలను చేయడం జరిగింది. వారెంత బాధపడుతున్నది నాకు తెలుసు కావున నేను వారి తరపున నిరసన వ్యక్తం చేస్తున్నాను. నేను కూడా సర్పంచుగా పనిచేసాను. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఈరోజు వ్యవస్థలో అంతర్భాగం. మనమంతా చాలా గొప్పగా చెప్పుకుంటాం . ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి

తెల్లారి లేచిన దగ్గర నుంచి పత్రికల్లో ప్రధాన శీర్షికల్లో వస్తుంది. పంచాయితీల సర్పంచులు ఒక వేళ అవినీతికి పాల్పడితే ఐదు, పదివేల రూపాయలు మాత్రమే అవినీతికి పాల్పడగలరు. పంచాయితీలలో ఆదాయం కూడా చాలా తక్కువగా ఉంటుంది. ఎంత దుర్వినియోగం చేశారనుకున్నా కూడా అయిదు వేలు, పది వేలు చేయగలుగుతారు. ఇందాక గౌరవ మంత్రిగారు మాట్లాడుతూ డీ.ఆర్.డీ.ఏ జీవో మేమిచ్చామని చెప్పడం జరిగింది. కానీ డీఆర్‌డీఏ జీవో నంబరు.390 జారీ చేసిన తేదీ 11.12.2003. అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో ఉండగా ఇచ్చింది. మంత్రివర్యులు ఒకసారి సరిచూసుకుంటే బాగుంటుంది. తెలుగుదేశం ప్రభుత్వం మొత్తం చేసిందని నేను చెప్పడంలేదు. కొంతవరకు ప్రయత్నం చేసింది. ఇరవై ఎనిమిది జీవోలు ఇచ్చామని చెబుతున్నారు. అది ఒక ముందుడగు. అది అవసరమే. కొంతవరకు ప్రయత్నం జరిగింది.

రాజీవ్ గాంధీగారు ప్రధానిగా ఉన్నప్పుడు 73,74 రాజ్యాంగ సవరణలు చేయడం జరిగింది. రాజీవ్‌గాంధీ వారసులమని చెప్పుకొనే మీరు వీటిని సంపూర్ణంగా అమలుపరచవలసిన నైతిక బాధ్యత మీ మీద ఉంది కావున ఆ విషయాన్ని దయచేసి అర్థం చేసుకోండి. పంచాయతీరాజ్ మంత్రిగారంటే మాకు గౌరవం కావున ఆయన ఏమన్నా మేం పడతాం, వారంటే మాకు అభిమానం, గౌరవం, వారు చాలా అంటారు. అంత అభిమానం ఉన్న మంత్రిగారిమీద ఒట్టేసి చెబుతున్నా..........

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

బాగా ఇష్టం ఉన్నవారిమీదే ఒట్లు పెడతాం కదా, అందుకు మాకు ఎంతో గౌరవమున్న మంత్రిగారిమీద ఒటేస్తున్నా. వారే విషయంపైన అయినా ధైర్యంగా కుండ బద్దలు కొట్టినట్లు చెబుతారు. ఎంపీటీలను, జడ్పీటీసీలను కూడా ఎందుకయ్యా మీకు అధికారాలు ఇవ్వాలి, జీతం ఇచ్చాం కదా వెళ్లిపోండని చెబుతారు. నేను రాజకీయంగా గానీ, వివాదాస్పదంగా గానీ మాట్లాడడం లేదు. నేను మొన్నటిదాకా సర్పంచుల సంఘ అధ్యక్షునిగా పనిచేసాను. నేను రాజకీయాల గురించి మాట్లాడం లేదు. పంచాయితీల సర్పంచులకు, స్థానిక సంస్థలకు కొంత ఏమైనా చేశారంటే అది స్పష్టంగా తెలుగుదేశం పార్టీ, చంద్రబాబా నాయుడుగారి హయాంలో చేసినట్లు కనిపిస్తోంది.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

రాజకీయాలు మాట్లాడడంలేదు. పంచాయితీల సర్పంచులకు గానీ, స్థానిక సంస్థలకు గానీ ఏమైనా చేశారంటే స్పష్టంగా తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడుగారు చేసినట్లు కనిపిస్తుంది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

నేను స్పష్టంగానే చెబుతున్నాను. జీవోలు కూడా ఉన్నాయి మీకు పంపిస్తాను. మంత్రిగారిమీద ఒట్టేసి చెబుతున్నాను. దయచేసి ఈ విషయాన్ని సరదాగా, రాజకీయంగా తీసుకోవద్దు. అప్పటి ప్రభుత్వం జారీచేసిన జీవోలు ఉన్నాయి. కావాలంటే మీకు పంపిస్తాను. మంత్రిగారిమీద ఒట్టేసి చెబుతున్నాను. ఏదో మంచి మనసుతో స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రాజీవ్ గాంధీగారు రాజ్యాంగానికి 73, 74 సవరణలు చేశారు. దయచేసి ఆయన వారసులుగా చెప్పుకొనే మీరు వారి ఆదర్శాలను నూటికి నూరు శాతం అమలుచేయాలి. ప్రతి సారీ తొమ్మిది సంవత్సరాలు ఏమి చేశారని మీరంటున్నారు. తొమ్మిది సంవత్సరాలు ఏమీ చేయలేదని ప్రజలు మమ్మల్ని ఓడించారు. ఆ విషయాన్ని ధైర్యంగా ఒప్పుకుంటున్నాను.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

ఒప్పుకొనే ధైర్యముండాలి. మీరు కూడా మా బాటలోకే వస్తారు. మీరు ఇక్కడకి మేం అక్కడికి వస్తామని స్పష్టంగా చెబుతున్నాను. గతంలో మేం ఏం చేశామని కాదు. ఇప్పుడు మీరు అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలయింది. మీ టైం కూడా అయిపోయింది. కావున, చేతులెత్తి నమస్కరించి అడుగుతున్నాను.

శ్రీ బి.నారాయణరావు: అధ్యక్షా, ఈ విషయమై రెండు రోజుల నుంచి చర్చ జరుగుతుంది. మున్సిపాలిటీలను వారు స్పృశించని మాట వాస్తవం. పంచాయితీరాజ్‌పై చర్చ పూర్తయిన తరువాత మంత్రిగారు సమాధానం చెబుతారని ఆశించాం. మంత్రిగారికి మున్సిపాలిటీలతో సంబంధం ఉందో, లేదో నాకు తెలియదు కానీ నేను మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశాను. అందుచేత ఏదో జరుగుతుందని................

శ్రీ కోనేరు రంగారావు: నేను సర్పంచుగా పనిచేశాను.

శ్రీ బొమ్మిడి నారాయణరావు: అధ్యక్షా, మంత్రిగారు సర్పంచ్‌గా పనిచేశారు కానీ నేను మున్సిపల్ ఛైర్మన్‌గా పనిచేశాను. సర్పంచ్, ఛైర్మన్‌లు పదవులు, విధులు వేరు వేరు. మీరు సర్పంచుగా పనిచేశారు. అపారమైన అనుభవం మీకు ఉంది. మా జిల్లాకు సంబంధించిన పెద్దవారు మీరు. నేను ఇప్పుడు నేరుగా ప్రశ్నకు వస్తున్నాను. సూటిగానే కాదు, నీటుగా అడుగుతున్నాను. రాష్ట్రంలోని మున్సిపాలిటీలలో ఎన్ని మున్సిపాలిటీలలో ప్రతి నెలా సమయంలో జీతం ఇవ్వగలుగుతున్నాయి. మీరు స్వర్గం చూపించారు. జీతాల విషయం వచ్చేసరికి ఉద్యోగులకు నరకం చూపిస్తున్నారు. నరకమే కాదు బ్రహ్మసుర హస్తం కనిపిస్తుంది.

రాష్ట్రంలో ఉన్న మొత్తం వంద మున్సిపాలిటీలలో కనీసం పది మున్సిపాలిటీల్లోనైనా ప్రతి నెలా ఒకటవ తేదీన జీతం ఇస్తున్నారేమో గుండెల మీద చేతులు వేసుకొని చెప్పండి. ఏవో కొన్ని మున్సిపాలిటీలలో తప్ప మిగతా మున్సిపాలిటీలలో జీతాలు ఇవ్వలేని పరిస్థితి. ప్రొవిన్షలైజేషన్ ఎప్పటినుంచి కొనసాగుతుంది? దానిమీద మీ సమాధానం ఏమిటి? ముఖ్యమంత్రిగారు తప్పకుండా చేపిస్తామని చెప్పి మూడు, నాలుగు నెలలు పూర్తి అయింది. దానిమీద మీ ప్రభుత్వ స్పందన ఏమిటి? ఒకటవ తారీఖున జీతం ఇచ్చే పరిస్థితి కల్పిస్తారా? లేదా? మూడవ విషయం ఇందిరమ్మ గ్రామాలు, వార్డులు ప్రకటించారు. వాటిని ఏ ప్రాతిపదికన నిర్ణయించారు? నిర్ణయం ఎలా జరిగింది? ఆర్థికంగా బాగా బలహీనంగా ఉన్న వార్డులను ఎంపిక చేయకుండా కాంగ్రెస్ కౌన్సిలర్‌లు ప్రాతినిథ్యం వహిస్తున్న వార్డులను ఎంపిక చేశారు తప్ప మురికివాడలను గానీ, ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతులవారున్న వార్డులను విస్మరించాలా? లేదా? ఆ విషయం చెప్పండి.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ డి.రాజేశ్వరరావుచే అంతరాయం)

MR.CHAIRMAN: I am not allowing.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, గౌరవసభ్యులు రాజుగారు మున్సిపల్ ఛైర్మన్లకు కార్లు ఇస్తారా అని అడిగారు. ఆ విషయం మున్సిపాలిటీలే తేల్చుకోవాలి. వారి ఆర్థిక పరిపుష్టిని అనుసరించి వారు కార్లు అద్దెకు రీజనబుల్ పద్ధతిలో తీసుకొని వాడుకోవచ్చు. ఇవాళ ఆర్థిక స్తోమత ఉన్న మున్సిపాలిటీలు కార్లు కావాలంటే వారు అనుమతికోసం కోరితే కార్లు కొనుక్కోవడానికి మేం అనుమతిస్తాం. సభ్యులు నారాయణరావుగారు మాట్లాడుతూ ఎన్ని మున్సిపాలిటీలకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు ఇస్తున్నారని, ఇచ్చే బాధ్యత ప్రభుత్వానికి

లేదా అని అడిగారు. స్థానిక సంస్థలలోని ఉద్యోగులకు స్థానికం సంస్థలే జీతాలు చెల్లించాలి. అయితే గతంలో కొన్ని నెలలుగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఎదురైనపుడు ముఖ్యమంత్రిగారు ఉదారంగా స్పందించి ముప్పై మూడు కోట్ల రూపాయలు విడుదలచేసి ఇప్పటివరకు ఉన్న బకాయిలు తీర్చుకోండి, ఇకనుంచి డబ్బు విడుదలచేసే ప్రసక్తే ఉండదని చెప్పి వారికి బకాయిలు చెల్లించడం జరిగింది.

సభ్యులు మాట్లాడుతూ ఎన్ని మున్సిపాలిటీలు సమయానికి జీతాలు ఇవ్వగలుగుతాయని అడిగారు. We are not responsible for salaries. మీరు అంతా ఆలోచించండి. స్థానిక సంస్థలు వారికున్న వనరులనుంచి సమకూర్చుకోవాలి. మీకొక ఉదాహరణ చెబుతాను. ఒక మున్సిపాలిటీకి సంబంధించి ప్రస్తావన వచ్చినపుడు మీ డిమాండ్ ఎంత అని అడిగితే మూడు కోట్ల రూపాయలని చెప్పారు. ఎంత ప్రాపర్టీ ట్యాక్స్ వసూలుచేశారని అడిగితే నలభై శాతమని సమాధానమిచ్చారు. అంత వసూలు చేసిన మున్సిపాలిటీకి ఎందుకు ప్రభుత్వం నుంచి నిధులివ్వాలి? వారు వసూలు చేసుకోవాలి కదా! వారికి రావలసిన పన్ను వసూలు చేసుకొని, పూర్తి వనరులు వినియోగించుకొనినచో వారికి జీతాలకు డబ్బులు ఇవ్వవలసిన అవసరం ఉండదు. It is the minimum responsibility of the local bodies. ఆరుగాలం మున్సిపల్ కార్మికులు, ఉద్యోగులు శ్రమిస్తారు కావున వారికి జీతాలు రాకుండా ఉంచడానికి వీలులేదని చెప్పి పీడీ అకౌంట్ తెరిపించి ఎటువంటి పరిస్థితులలోనూ ఉద్యోగులకు జీతాలు ఇచ్చిన తరువాతనే మున్సిపాలిటీలు మిగతా పనులు చేసుకోవాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలివ్వడం జరిగిందని మనవి చేస్తున్నాను. అందుచేత నారాయణరావుగారికి మనవి చేసేదేమంటే మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు ఇవ్వవలసిన బాధ్యత మాది కాదు. మున్సిపాలిటీలే జీతాలు ఇచ్చుకోవాలి. అందువలన మున్సిపల్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.
మ.2.10

మిస్టర్ చైర్మన్ : మినిష్టరు గారు.

శ్రీ దాడి వీరభద్రరావు : ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి పంచాయితీలకు 5 లక్షల రూపాయలు ఇస్తారా అనే విషయాన్ని చెప్పండి

SRI J.C.DIWAKAR REDDY: Your supplementary has come through the Chair. రాబోయే బడ్జెట్‌లో పెట్టాలని ముఖ్యమంత్రిగారు ఫైనాన్స్ వారికి చెప్పడం జరిగింది. తప్పకుండా ఏప్రిల్‌లో మంత్రివర్గం బడ్జెట్ అమోదం చేసిన తరువాత అది ఇవ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. అలాగే వీరభద్రరావు గారు ఇందిరమ్మ చెరువుల విషయం చెప్పారు. ఇందిరమ్మ చెరువుల విషయంలో ఐడెంటిఫికేషన్ చేయడంలో ఆ కార్యక్రమం నడిపించడంలో తప్పకుండా సర్పంచ్‌లకు ప్రాధాన్యత వుంది. వారు ఐడెంటిఫై చేసిన తరువాతనే ఆ చెరువులు ఇస్తున్నామే తప్ప మరొకటి కాదు అని మనవి చేస్తున్నాను. రెండవది, నాకు కూడా ఇప్పుడే అనుమానంగా వుండే, స్టాంప్ డ్యూటీ 1 శాతం వస్తుందనే మాట నేను మళ్లా ఇప్పుడే వెరిఫై చే సుకున్నాను అది 3 శాతం వుంది. 3 % we are giving. ఎక్కడ నుంచో నాకు తెలియదు గాని నేను ఇప్పుడే ఆఫీసు నుంచి తెప్పించుకున్నాను, అది 3 శాతమే. ఇప్పుడే నాకు వచ్చింది.

శ్రీ దాడి వీరభద్ర రావు : మినిష్టరు గారు అది 3 శాతం లేదు, అది ఇంతకు ముందు వుండేది.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి ః ఇప్పుడు కూడా అదే. 1 + 1 + 1 = 3. నాకు అథంటిక్‌గా వచ్చిందని చెబుతున్నాను. మళ్లా మీరు మాట్లాడితే ఎట్లా ? ప్రోటోకాల్ విషయంలో ఎవరు అధికారంలో వున్నామని కాదు, అందరి గౌరవం కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. నాకు ఇంతకు ముందు ఒకమారు నోటీసు వచ్చింది. మళ్లా జి.ఓ. కూడా ఇస్యూ చేశాను. 27.07.2007లో కూడా చేశాను. అప్పటికి కూడా ఇంకా ఏదైనా రాలేదు అంటే చెప్పండి, తప్పకుండా యాక్షన్ తీసుకుంటాను. నేను ఏమాత్రం కూడా వెనుకాడడంలేదు అని కూడా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ ప్రోటోకాల్‌కు సంబంధించి, బండ్లమీద పేరు రాయించే దాన్లో ఇంకొక దురాచారం కూడా వుంది. వారు వచ్చినా రాకపోయినా కూడా రాయడం అనేది జరుగుతుంది. మీరు కన్సెంట్ ఇచ్చిన తరువాత మీరు వస్తారు అన్నపుడు మాత్రం తప్పకుండా రాయాలి. అట్లా కాకుంటే మాత్రం యాక్షన్ తీసుకోవడానికి ఏ మాత్రం కూడా వెనుకాడము.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

అట్లా జరగకపోతే please tell me, I will take action.

శ్రీ దాడి వీరభద్రరావు ః మీ ఏరియాలో జరిగితే మీరేం చేయలేకపోతున్నారు.

SRI J.C.DIWAKAR REDDY: No, no. మీరు రాలేదు కదండి...

శ్రీ దాడి వీరభద్రరావు ః నా గురించి కాదండి, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు గురించి అడుగుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి ః జడ్‌పిటిసిలు, ఎంపిటిసిల పేర్లు అన్నీ రాయాలని నేను జి.ఓ. ఇవ్వలేదు. కావాలంటే మీరు అడగండి. అది వేరే సమస్య. ప్రోటోకాల్ విషయంలో జడ్‌పిటిసిలు మరియు ఎంపిటిసిలు అనే మాట లేదని మనవి చేస్తున్నాను. ఇకపోతే ఏదో నామినేషన్ పైన ఇస్తున్నాను అనే మాట నా ఆలోచనతో ఇవ్వడం లేదు అని చెబుతున్నాను. ఈ దురాచారాన్ని ఎవరు మొదలుపెట్టారు, తమరు, మీ ప్రభుత్వం. మీరే తెలుగు క్రాంతి పథం అని చెప్పి ఒక సర్పంచ్ లేకుండా తల నాయకుడిని పెట్టి వారి ద్వారా వచ్చింది అనే విషయాన్ని మరచిపోతే ఎట్లా ? గురిగింజ కింద చూస్తే నలుపు ఉంటుందే అట్లాగని అది అంతా ఎర్రగా వుంటుందనే అలోచన చేస్తుందే తప్ప కింద వుండే నలుపు తెలియదు. ఆ నలుపు తెలుసుకుంటే మీకు మంచిది.

శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ ః మీరు అన్నీ మేమే చేసినట్టు చెబుతారు.

(సభలో నవ్వులు)

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి ః తరువాత ఎవరో మాట్లాడుతూ గ్రామాలకు కరెంటు కట్ చేస్తున్నారు అనే మాట చెప్పారు. అది జరిగినటువంటి మాట వాస్తవమే. దానికి కూడా డబ్బులు రిలీజ్ చేస్తాము. ఇకముందు అలాంటిది జరగదు అని కూడా నేను మనవి చేస్తున్నాను. మన రాజేంద్రప్రసాద్ గారికి పాపం ఏదో ఒక రకంగా తాను నాయకుడు కావాలని, కలర్ పూసుకోవాలనే దుర్ధ ఎక్కువగా వుంది. దుర్ధ is not an unparliamentary పదం. ఒకవేళ తప్పయితే తప్పనేటువంటి మాట కూడా చెప్పవలసిన అవసరం లేదు. సరే, సరే చూశాం కదా, నీ సంగతి మాకు చెబితే ఎట్లా?

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

మిస్టర్ చైర్మన్ : మీ మిత్రుడు చాలా ఎదిగాడు, రాజేంద్ర ప్రసాద్ ఇది ప్రతిరోజూ వుండాలి.....

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : గతంలో కూడా ఈ జడ్‌పిటిసిలు మరియు ఎంపిటిసిలకు ఎలాంటి అధికారాలు వున్నాయో ఇవాళ కూడా అదే అధికారాలు వున్నాయి. ఒక్కరికి తక్కువ చేసింది ఏమి లేదు. ఈ సందర్భంగా నేను ఒక చిన్న మాట చెబుతాను. ఈ మధ్య చంద్రబాబునాయుడు గారు మా జిల్లాకు టూరు వచ్చారు. ఆ రోజు రాత్రి హిందూపూర్‌లో పడుకొని పొద్దునే బయలు దేరి అనంతపూర్‌కు వస్తూ దారిలో ఒక ముసలావిడ పనిచేసుకుంటూ వుంటే కారు నిలబెట్టి ఆమె దగ్గరకు పోయినాడు. నేను అనుకుంటాను ఆయన చంద్రబాబు నాయుడు గారు అనేటువంటిదో లేకపోతే తెలుగుదేశం అనేటువంటితో ఆమెకు తెలియదు అని నా అభిప్రాయం. ఆమె దగ్గరకు పోయి ఏం అవ్వా బాగున్నావా అని అడిగారు. బాగున్నాను అంది. సరే నీకు పెన్షన్ వస్తుందా అని అడిగారు. అ వస్తోంది నాయనా. ఇంతకు ముందు రు.75 వస్తోంది, ఇప్పుడు రు. 200 రూపాయలు వస్తోంది. మరి సరిపోతుందా? లేదు, లేదు రు. 200 వస్తోంది ఇంకా ఏదో పనులు చేసుకుంటున్నాను అట్లా అట్లా సరిపోతుంది అని అంది. ఏం అవ్వా పెన్షన్ రు. 500 వస్తే బాగుంటుందా? ఆ బాగుంటుంది నాయనా అని లేస్తోంది. అట్లా, ఈయన ఈ జడ్‌పిటిసిలను, ఎంపిటిసిలను రెచ్చగొట్టుకుంటూ మీకు అంతిప్పిస్తా, ఇంతిప్పిస్తా అని కార్యక్రమం మొదలుపెట్టిన మిత్రుడు ఇప్పటికైనా మానుకోవాలి అని చెప్పి నేను మనవి చేస్తున్నాను.

(అధ్యక్షా, దీని గురించి రిప్లైలు ఏమి అవసరం లేదా అంటూ తెలుగుదేశం సభ్యులు అడగడంతో అంతరాయం )

MR.CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 AM tomorrow, the 16th November, 2007.

(The House then adjourned at 2.15 p.m. to meet again at 10.00 a.m. on Friday, the 16th November, 2007)